సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com






విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



సంపుటి 18 | సంచిక 135

శుక్రవారం | 7 మార్చి 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం శుద్ధ. అష్టమి మ.1.41, మృగశిర తె.3.29, వర్జ్యం ఉ.9.54 నుంచి 11.26 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.39 నుంచి 9.26 వరకు తిరిగి మ.12.34 నుంచి 1.21 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 609 పాయింట్లతో లాభం
- 207 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 4.70 శాతం పెరిగిన ఏషియన్ పెయింట్స్ షేరు విలువ

## మంత్రి జైశంకర్‌పై దాడి



6 లో

- ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న జైశంకర్
- నిన్న రాత్రి ఓ అధికారిక కార్యక్రమానికి హాజరైన విదేశాంగ మంత్రి
- బయటకు వస్తుండగా ఆయనపై దాడికి యత్నించిన ఖలిస్థానీ మద్దతుదారులు

## హమాస్‌కు ట్రంప్ చివరి వార్నింగ్



- వెంటనే బందీలను విడుదల చేయాలని హెచ్చరిక
- లేదంటే అంతు చూస్తానని వెల్లడి

వివరాలు-6లో

### ఎగుమతి మార్కెట్లపై
# ప్రత్యేక దృష్టి

- సేంద్రీయ ఉత్పత్తులకు ప్రోత్సాహం
- లావాదేవీలను సులభతరం చేయడానికి రూపే కెసిసి కార్డ్
- జాతీయ సహకార విధానం 2025 ముసాయిదా ఇది 'సహకార్ సే సమృద్ధి'కి దృష్టి
- భారతదేశ సహకార రంగాన్ని విస్తరించేందుకు అన్నిరకాల చర్యలు
- సహకార సంస్థల స్థితిగతులపపై ప్రధాన మంత్రి మోడీ సమీక్ష



6 లో

మహిళలు మరియు యువతకు ప్రాధాన్యతనిస్తూనే, గ్రామీణ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడంపై జాతీయ సహకార విధానం దృష్టి సారిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. సహకార రంగం పురోగతిపై సమీక్షేంచేందుకు 7 ఎల్‌కెఎమ్‌ల వద్ద ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ. సహకార్ సే సమృద్ధిని ప్రోత్సహించడం, ఈ రంగంలో సాంకేతిక పురోగమనాల ద్వారా పరివర్తన తీసుకురావడం, యువత మరియు మహిళల భాగస్వామ్యాన్ని సహకార సంఘాలలో పెంచే ప్రణాళికలు మరియు సహకార మంత్రిత్వ శాఖ యొక్క వివిధ కార్యక్రమాలపై చర్చలు జరిగాయి.

## మణిశంకర్ అయ్యర్ బీజేపీ కోవర్టు



6 లో

రాజీవ్‌గాంధీపై వ్యక్తిగత విమర్శలు అంటూ కాంగ్రెస్ ఫైర్

### 12 నుంచి తెలంగాణ
## అసెంబ్లీ



- 27 వరకు కొనసాగే అవకాశం
- బడ్జెట్‌పై చర్చించే చాన్స్
- మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం

### ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం
# ప్రపంచ చరిత్ర

- నా తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు మా కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి
- ప్రపంచం పోకడలపై అధ్యయనం చేసి ఇటువంటి పుస్తకం తెలుగులో రాయడం అద్భుతం
- సమాజానికి మంచి పుస్తకాన్ని అందించినందుకు అభినందనలు
- వెంకయ్యనాయుడులో పవర్, పంచ్‌లు తగ్గలేదు, అప్పుడూ, ఇప్పుడూ అలాగే ఉన్నారు
- ప్రజలు మెచ్చుకునే ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ విధానాలు
- వైజాగ్‌లో మాజీమంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణకు హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### విద్యతోనే మహిళల
# అభివృద్ధి



7 లో

- రాష్ట్ర సచివాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న మంత్రులు
- మహిళల అభివృద్ధే అన్న ఎన్టీఆర్, చంద్రబాబు లక్ష్యం : బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ప్రతి తల్లీ పోలీసే : హోమ్ మంత్రి అనిత
- మహిళలే మహారాణులు : మంత్రి గుమ్మడి సంధ్యారాణి

### రాష్ట్రంలో ప్రత్యామ్నాయం బిజెపినే
# ఈ విజయం చిరస్మరణీయం

- మా బాధ్యతను మరింత పెంచింది
- రాష్ట్రంలో ప్రత్యామ్నాయశక్తిగా ఎదిగాం
- కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి

వివరాలు-3లో



### మహిళా సదస్సు ఏర్పాట్లను
# సమీక్షించిన సిఎస్



3 లో

- పాల్గొన్న వివిధ శాఖల అధికారులు
- కార్యక్రమం నిర్వహణపై దిశా నిర్దేశం చేసిన సిఎస్ శాంతకుమారి
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 8న పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సదస్సు
- పలు కొత్త పథకాలు ప్రారంభించనున్న ప్రభుత్వం

## జర్నలిస్టులకు అండగా ఉంటాం



3 లో

- మహిళా జర్నలిస్టులు యజమానులుగా ఎదగాలి
- మహిళపట్ల గౌరవం పెరగాలి. పార్మాంశాల్లో మహిళల గౌరవం పెంపొందేలా ఉండాలి
- మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి సీతక్క

## అంతా ఇంతే!




వాళ్లు విజయం సాధించిన దానికంటే మీరు తెలుగులో చెప్పినందుకే ఎక్కవ సంతోషిస్తారేమో

### తెలంగాణ బీసీ సంఘం ఆధ్వర్యంలో లక్షల మందితో
# బీసీ గర్జనలు

- ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల్లో గర్జన సభలు
- హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ
- విద్యార్థి, యువజన, మహిళా, ఉద్యోగ సంఘాల కమిటీలు బలోపేతం చేస్తాం
- బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భరత్ కుమార్ నియామకం
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్రంలోని పలు జిల్లాలలో లక్ష మందితో బీసీ గర్జన సభలు నిర్వహిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రకటించారు. గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక నియామకం జరిగింది.



7 లో

### యాదగిరిగుట్ట
## 6వ రోజు
### బ్రహ్మోత్సవాలు



3 లో

సృష్టిలోని సకల ప్రాణులపై తన దయాగుణాన్ని ప్రసరింపజేసి అపూర్వమైన తన లీలామహత్యాలతో పరిపూర్ణ అవతారంలో శ్రీ లక్ష్మీ నృసింహుడు భక్తజనుల పూజలు అందుకుంటున్నాడు. గురువారం స్వామి వారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 6వ రోజు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

## ప్రజల చేతిలో ప్రభుత్వం
### మంత్రి లోకేష్



- మనమిత్ర ద్వారా పౌరసేవలు 200 మైలురాయికి చేరిక
- వాట్సాప్ గవర్నెన్స్ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు
- విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు చర్యలు

వివరాలు-2లో



# యాదగిరిగుట్ట 6వ రోజు బ్రహ్మోత్సవాలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సృష్టిలోని సకల ప్రాణులపై తన దయాగుణాన్ని ప్రసరింపజేసి అపూర్వమైన తన లీలామహత్యాలతో పరిపూర్ణ అవతారంలో శ్రీ లక్ష్మీనృసింహుడు భక్తజనుల పూజలు అందుకుంటున్నాడు. గురువారం స్వామి వారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 6వ రోజు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామి వారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. రాత్రి సింహ వాహనంపై నరసింహుడు ఆలయ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. సృష్టిలోని సకల ప్రాణులపై తన దయాగుణాన్ని ప్రసరింపజేసి అపూర్వమైన తన లీలామహత్యాలతో పరిపూర్ణ అవతారంలో లక్ష్మీనృసింహుడు భక్తజనుల పూజలు అందుకుంటున్నాడు.

కాగా దివ్యాలంకారాలతో చేతిలో పిల్లన గ్రోవితో తన లీలామృత మృదుమధుర గానంతో సమ్మోహన పరుస్తూ ఏకశిఖరవాసుడు మురళీకృష్ణుడిగా భక్తజనులకు దర్శనమిచ్చారు.

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన బుధవారం స్వామివారు శ్రీకృష్ణ అలంకరణలో ప్రత్యేక సేవలు అందుకున్నారు. జగత్తులో మంచిని రక్షించి.. చెడును చెండాడి, చేసేది ఎవరైనా, చేయించేది నేనే అంటూ లోక జనులందరికీ జ్ఞానసంపదలు ప్రసాదించిన శ్రీ కృష్ణుడి అలంకరణలో నారసింహుడిని భక్తులు దర్శించి తరించారు. పల్లకిలో మంగళవాయిద్యాల నడుమ తిరువీధుల్లో ఊరేగించారు. ఉత్సవాలు ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భాస్కర్రావు, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవోలు ప్రతాప నవీనకుమార్శర్మ, జూశెట్టి క్రిష్ణ, గజ్వేల్లి రమేష్బాబు, రఘు, పర్యవేక్షకులు నాగుల మహేష్గౌడ్, ధీరావత రామరావునాయక్, రాజనబాబు, వాసం వెంకటేశ్వర్లు, దాసోజు నరేష్, రాక్షేరెడ్డి, ముద్దసాని నరేష్, వేముల వెంకటేశ, ఉద్యోగ పాల్గొన్నారు. భక్తపారాయణుడు జగద్రక్షకుడు శ్రీ మహావిష్ణువు లోకకల్యాణం కోసం అవతరించిన అవతార రూపాల్లో లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో దివ్య వాహన సేవలు అందుకుంటున్నారు.

## మంత్రి మందలించినా మారని

# గాంధీ ఆస్పత్రి వైద్యులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గాంధీ ఆస్పత్రిలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆలస్యంగా వచ్చే డాక్టర్లు, ప్రొఫెసర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా బుధవారం కూడా ఆస్పత్రిలో అదే పరిస్థితి కనిపించింది. ఓపీలో పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్లు, విభాగాధిపతుల తీరు మారలేదు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఓపీ మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగాలని నిబంధనలు ఉన్నాయి. కానీ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఓపీలో కనిపించకపోవడంతో రోగులు పీజీ వైద్యులకు చూపించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. గైనిక్, కార్డియో, మెడిసిన్, జనరల్ ఓపీ లో బుధవారం ప్రొఫెసర్లు కనిపించలేదు. స్వయానా మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినా, వైద్యులు మారకపోవడం చర్చనీయాంశంగా మారింది. బయోమెట్రిక్ విధానాన్ని కూడా వైద్యులు సరిగా ఉపయోగించడం లేదు. కొందరు వైద్యులు ప్రైవేట్ ఆస్పత్రి పనులు చూసుకుని తమకు ఖాళీ దొరికినప్పుడు గాంధీ ఆస్పత్రికి వస్తున్నారు. ఆయా విభాగాల అధిపతులు చాంబర్లకే పరిమితమవుతున్నారు.

# మహిళా సదస్సు ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష

- పాల్గొన్న వివిధ శాఖల అధికారులు
- కార్యక్రమం నిర్వహణపై సిఎస్ శాంతకుమారి దిశా నిర్దేశం
- ఈనెల 8న పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సదస్సు
- పలు కొత్త పథకాలు ప్రారంభించనున్న ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈ నెల 8న పరేడ్ గ్రౌండ్లో జరుగనున్న మహిళా సదస్సు ఏర్పాట్లపై బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. 8వ తేదీ సాయంత్రం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీ ఎస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా వేదికకు వచ్చి వెళ్లే మార్గాలు, ప్రధాన వేదిక వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మహిళా శక్తి పాలసీని విడుదల చేస్తారని, మహిళా సమాఖ్యలకు అందజేయనున్న బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తారని ఆమె తెలిపారు. అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్కు అంతరాయం కల్గకుండా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాల నుంచి వచ్చే బస్సులకు బైసన్పోలో మైదానంలో పార్కింగ్ ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ఏరియాల్లో లైటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సీ ఎస్ ఆదేశించారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. సభకు హాజరయ్యేవారికి సరిపడా తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలన్నారు. తగినన్ని మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని నిరంతరం పారిశుద్ధ్య ఏర్పట్లను పర్యవేక్షించాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. స్టేజీల నిర్మాణం, బారికేడింగ్, లైటింగ్, పార్కింగ్, సీటింగ్ తదితర పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు ఆర్అండ్బీ అధికారులు తెలిపారు. ప్రభుత్వ సలహాదారు కె.శ్రీనివాసరాజు, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, మహిళా శిశు అభివృద్ధి శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ఎస్.హరీష్, సెర్ప్ సీఈవో దివ్య, ఏ డి జి పి (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, అదనపు సిపి (లా అండ్ ఆర్డర్) విక్రమ్ సింగ్ మాన్, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఇ.వి.నర్సింహారెడ్డి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ శివరేజ్ బోర్డు ఎండి అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, టిజిఎస్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, హార్టికల్చర్ డైరెక్టర్ షేక్ యాస్మీన్ బాషా, అదనపు సీపీ (క్రైం) విశ్వ ప్రసాద్, అదనపు సీపీ (ట్రాఫిక్) జోయల్ డేవిస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీ..



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తానని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో ఈ భేటీ ప్రాధాన్యతతలను సంతరించుకుంది.

## రాష్ట్రంలో ప్రత్యామ్నాయం బిజేపినే

# ఈ విజయం చిరస్మరణీయం

- మా బాధ్యతను మరింత పెంచింది
- రాష్ట్రంలో ప్రత్యామ్నాయశక్తిగా ఎదిగాం
- కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ రెండింటిని కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని, ప్రజాదరణను మరోసారి స్పష్టంగా చాటింది. ఈ విజయాన్ని అందించిన తెలంగాణ మేధావులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులందరికీ, ఈ విజయం కోసం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆదిలాబాద్–నిజామాబాద్–కరీంనగర్–మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గారు విజయం సాధించడం, ఇదే నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య గారు గెలవడం గర్వకారణం. ఈ విజయాన్ని సాధించేందుకు పాటుపడిన మేధావులకు, పట్టభద్రులకు, పార్టీ కార్యకర్తలందరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా మేధావులు మొదలుకుని అన్ని వర్గాలు, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారు. తెలంగాణలో బీజేపీ ఓ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిందనడానికి ఈ విజయం ఒక నిదర్శనం అని అన్నారు. రాష్ట్రంలో అధికారపార్టీ, ప్రతిపక్ష పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేసినా, తెలంగాణ ప్రజలు బీజేపీ వెంటే నిలబడ్డారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు చోట్ల బీజేపీ గెలవడం, మరోచోట ఉపాధ్యాయ సంఘం విజయం సాధించడం.. ప్రభుత్వం పట్ల పెరుగుతున్న అసహనానికి, బీజేపీ పట్ల పెరుగుతున్న ఆదరణకు ఓ ఉదాహరణ అని అన్నారు. ఉపాధ్యాయులు మల్క కొమురయ్య ని గెలిపిస్తే, పట్టభద్రులు చిన్నమైల్ అంజిరెడ్డి ని విజయతీరాలకు చేర్చారు. కాంగ్రెస్ సిట్టింగ్ సీటులో విజయం సాధించడం మా బాధ్యతను మరింత పెంచింది. ఈ బాధ్యతను నెరవేర్చేందుకు రాజీలేని పోరాటం చేస్తాం. ఈ విజయంలో మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం త్వరలో కొత్త పాలసీ

# జర్నలిస్టులకు అండ

- మహిళా జర్నలిస్టులు యజమానులుగా ఎదగాలి
- పాఠ్యాంశాల్లో మహిళల గౌరవం పెంపొందేలా ఉండాలి
- మహిళలని అగౌరపరిస్తే ఏ రకమైన శిక్షలు ఉంటాయనేది అందరికీ తెలియాలి
- మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి సీతక్క




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం కొత్త పాలసీని తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామని మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయితి రాజ్, రూరల్ డెవలప్మెంట్ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క వెల్లడించారు. జర్నలిస్టుల సంక్షేమం, వైద్యం, అభివృద్ధి, వేతనాల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఒక కొత్త పాలసీ తీసుకురావడానికి కృషి చేస్తానని ఆమె చెప్పారు. ది జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జూబ్లీ హిల్స్ లోని సొసైటీ కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరైయ్యారు. సొసైటీలోని సీనియర్ మహిళా జర్నలిస్టులను ఆమె సన్మానించారు. సొసైటీ చరిత్రను, జర్నలిస్టుల కోసం సొసైటీ చేస్తున్నకృషిని అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే ఒక ఉద్యమ ఉత్సాహమని, ఈ రోజుల్లో రకరకాల థీమ్స్ తో మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. జర్నలిజంలో పని చేస్తున్న మహిళా జర్నలిస్టులు యజమానులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వార్తల సేకరణలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. కుంభకోణాలను బయటికి తీయడానికి కూడా వెనుకాడని ధైర్యవంతులు ఉన్న మీడియా రంగంలో పని చేస్తున్న మహిళలకు సైతం లైంగిక వేధింపులు, వేతనాల్లో అసమానతలు, వివక్షత తప్పడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను ప్రపంచానికి తెలియజేయడంలో మీడియా పాత్ర కీలకం అని చెప్పారు.

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు ఎంతో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. వివిధ రంగాల్లో సక్సెస్ సాధించిన మహిళల కథనాలను విస్తతంగా ప్రచురించి ప్రచారం చేస్తే ఇంకా మంచిది అనీ, మీ కలం ద్వారా మహిళలను మరింత ప్రోత్సహించాలని అంటూ ఆమె కోరారు. సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే కథనాలు రావాలని ఆమె ఆకాంక్షించారు. ఇప్పటి వరకు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఆడవారి పట్ల గౌరవం అనేది ఇంటినుంచి ప్రారంభం కావాలనీ, ఇంట్లో పిల్లలకు నేర్పాలి, పాఠశాల్లలో గురువులు నేర్పాలి, పాఠ్యాంశాల్లో చేర్పించాలి అనేది తన అభిమతమన్నారు. అలాగే మహిళ అగౌరవపరిస్తే ఏ రకమైన శిక్షలు ఉంటాయనేది కూడా అందరికీ తెలియాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా జర్నలిస్టులను సీతక్క సన్మానించారు. అనంతరం సొసైటీ సభ్యులు, మహిళా జర్నలిస్టులు కలసి సీతక్క ను ఘనంగా సత్కరించారు. గతంలో మూడు కాలనీలకు కలిపి 36 మంది మహిళా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను సొసైటీ కేటాయించిందనీ, ఇంకా వందకు పైగా మహిళా జర్నలిస్టులు వెయింటింగ్ లిస్ట్ ఉన్నారని సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు మంత్రి సీతక్క కు గుర్తు చేశారు. వారికి కూడా పట్టాలు ఇప్పించే బాధ్యత సీతక్క తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ దేవులపల్లి అమర్, ది జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు, కార్యదర్శి రవీంద్ర బాబు, ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ మసాదె, సంయుక్త కార్యదర్శి డా. చల్లా భాగ్యలక్ష్మి, కోశాధికారి భీమగాని మహేశ్వర్ గౌడ్, ఎంసి మెంబర్ కమలాకరా చార్య తోపాటు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బీజేపీలో కొత్త ఉత్తేజం.. రానున్న ఎన్నికల్లోనూ పాగాకు ప్లాన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించడంతో ఆ పార్టీ నేతల్లో సంబరాలు అంబరాన్ని తాకాయి. ఒక టీచర్స్ ఎమ్మెల్సీ, ఒక పట్టభద్రుల స్థానాల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్తేజం నెలకొంది. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయఢంకా మోగించడంతో కమలం పార్టీలో నయా జోష్ వచ్చి చేరింది. ఈ జోష్తోనే రాబోయే ఎన్నికల్లోనూ విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది బీజేపీ. ఇందు కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలను కూడా రూపొందిస్తోంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్కు ప్రత్యామ్నాయం తామే అని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఛర్మ్మా తెలంగాణలో వర్క్అవుట్ అయిందని కమలనాథులు అంటున్న మాట. ఇక అదే ఫార్ములాతో వచ్చే స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్లాన్ వేయాలని చేస్తోంది బీజేపీ. త్వరలోనే ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ప్రధాని మోదీతో సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్లు సమన్వయం చేస్తున్నారు. కాగా.. ఈరోజు బీజేపీ కార్యాలయంలో రెండు ఎమ్మెల్సీ (టీచర్ ఎమ్మెల్సీ , గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ) లపై గ్రాండ్ గా సంబురాలు చేసుకోనున్నారు.కాగా కరీంనగర్–నిజామాబాద్– ఆదిలాబాద్–మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా బీజేపీ కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ నేతల్లో సంబరాలు అంబరాన్నంటాయి. కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో బీజేపీ అభ్యర్థి గెలుపొందారు. ఆ పార్టీ బలపరిచిన మల్క కొమరయ్య తొలి ప్రాధాన్యత ఓట్లతో టీచర్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించారు. మరోవైపు ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన నరేంద్ర్ రెడ్డిపై 5,106 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోల్ కాగా, 28,686 ఓట్లు చెల్లకుండా పోయాయి. చెల్లుబాటైన 2,23,343 ఓట్లలో గెలువు కోసం 1,11,672 ఓట్లను కోటా ఓట్లుగా నిర్ధారించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు పూర్తయ్యాక బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 75,675 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి 70,565 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థికి 60,419 ఓట్లు వచ్చాయి. ఏ అభ్యర్థికీ గెలువు టార్గెట్ కోటా అయిన 1,11,672 ఓట్లు రాలేదు. మిగిలిన 53 మంది కలిపి 16,684 ఓట్లు పోలయ్యాయి. దీంతో మొదటి ప్రాధాన్య ఓట్లలో ఎవరికీ కోటా ఓటు రాకపోవడంతో రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించారు. రెండో ప్రాధాన్యత ద్వారా బీజేపీ అభ్యర్థికి 98,637 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి 93,531 ఓట్లు పోలయ్యాయి. ఈ క్రమంలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 5,106 ఓట్ల తేడాతో విజయం సాధించారు. తెలంగాణలో కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, అంజిరెడ్డిలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా మోదీ స్పందిస్తూ.. బీజేపీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదలు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీ అభ్యర్థులకు అభినందనలు. ప్రజల మధ్య ఉంటూ వారి కోసం ఎంతో శ్రద్ధతో పనిచేస్తున్న బీజేపీ కార్యకర్తలను చూసి నేను చాలా గర్వపడుతున్నాను.

# అధునాతనంగా మల్కాజ్ గిరి రైల్వే స్టేషన్

- అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ. 27.61 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి, వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధిచేయబడుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 2023 ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులను ఈ జాబితాలో చేర్చారు. వాటితో పాటుగా జంట నగరాల ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఇతర రైలు టెర్మినళ్లలో రద్దీని తగ్గించడానికి చర్లపల్లి స్టేషన్ సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది మరియు నగర ప్రజల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ టెర్మినల్గా అవతరించింది. రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.

ఇందులో భాగంగా, జంట నగరాల సమీపంలో ఉన్న మల్కాజ్గిరి రైల్వే స్టేషన్ను పునరాభివృద్ధికి చేపడుతున్నారు. మొత్తం మీద, ప్రతిపాదిత పనులలో ఇప్పటివరకు 60 శాతం పూర్తయ్యాయి. అదే సమయంలో అన్ని పనులు వేగంగా జరుగుతున్నాయి మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడమైనది. మల్కాజ్గిరి స్టేషన్ పునరాభివృద్ధిని సుమారు రూ.27.61 కోట్ల వ్యయంతో చేపట్టారు.

మల్కాజ్గిరి రైల్వే స్టేషన్ గురించి సంక్షిప్త సమాచారం

భారతదేశం వ్యాప్తంగా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి. ఎస్.ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లలో మల్కాజ్గిరి రైల్వే స్టేషన్ ఒకటి. మల్కాజ్గిరి రైల్వే స్టేషన్ గొప్ప చరిత్ర, సాంస్కృతిక ప్రాముఖ్యత మరియు ఆధునిక సౌకర్యాలతో, ఈ ప్రాంత రవాణా నెట్వర్క్లో కీలక పాత్ర పోషిస్తూనే ఉంది. మల్కాజ్గిరి రైల్వే స్టేషన్ జంట నగరాలలో కమ్యూటర్ రైలు రవాణాకు కేంద్రంగా ఉంది.

# జర్నలిస్టులకు అవార్డులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 9వ వార్షికోత్సవం సందర్భంగా పినాకిని మీడియా ఉత్తమ జర్నలిస్టు అవార్డు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సారధ్యంలో ప్రదానం మామిడాల హరికృష్ణ దైవాజ్ఞ శర్మ కప్పర ప్రసాదరావు చేతుల మీదుగా ప్రధానం చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సారధ్యంలో9వ వార్షికోత్సవ వేడుకల్లో ఉత్తమ జర్నలిస్టుగా పెద్దాపురం నరసింహ కు తెలంగాణ భాష సంచాలకులు మామిడి హరికృష్ణ పలువురు చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేశారు.ఇతర రంగాల వారికి సైతం అవార్డులు అత్యంత ప్రతిష్టాత్మకమైన పినాకినిమీడియా ఉత్తమ జర్నలిస్టు అవార్డు ను తనను వరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన మామిడాల హరికృష్ణ దేశంలో అందరూ మంచి మనసులో ఉంటారని కొంచెం ఎక్కువ కొంచెం తక్కువ మంచితనం ఉంటుంది తప్ప ఎవరు చెడ్డవారు ఉండరు అన్నారు పినాకిని నది పేరు పెట్టడం పలువురికి ఇది ఆదర్శంగా నిలుస్తుందన్నారు. నది అంటేనే ప్రాణధరమని నది ఉన్నచోటే అన్ని నగరాలు వ్యవసాయని నది ప్రాణాధారం అన్నారు నదిలో నీరుల మనం కూడా అందరికీ ఉపయోగపడాలని అన్నారు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు మాట్లాడుతూ ప్రేమ ప్రేమించే గుణం ఉన్నవారు మాత్రమే మనిషినైనా దేశం అయినా ప్రేమిస్తారని ప్రేమించే గుణం లేని వారు దేనిని ప్రేమించలేరు అన్న జాతీయ వాద జర్నలిస్టులు అని చెప్పుకునేందుకు ఇబ్బంది పడ్డ రోజు నుంచి జాతీయవాద జర్నలిస్టులమని చెప్పుకునేందుకు గర్వపడే రోజులు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు రాబోయే రోజుల్లో జాతీయ వాద ప్రభుత్వాలతో పాటు జాతీయ వాదులదే పై చేయి ఉంటుందన్నారు. ప్రముఖ యూట్యూబర్ అమోఘ మాట్లాడుతూ జర్నలిస్టులుగా చేసిన సేవలకు అవార్డులు రావడంతో మరింత ఉత్సాహంతో ముందుకు పోయేందుకు అవకాశం ఉంటుందని పినాకిని మీడియా మరింత మందికి చేరవుతుందన్నారు. షరతులు వర్తిస్తాయి డైరెక్టర్ మాట్లాడుతూ సృజనాత్మకత ఉన్నచోటనే కలలు భాష సంస్కృతి విరబూస్తాయని వాటిని ఎప్పుడు పెంచేందుకు సాయం చేయాలన్నారు భానూరు గ్రామాని చెందిన పెద్దాపురం నరసింహ జర్నలిస్టుగా జీవితాన్ని ప్రారంభించి అనేక పత్రికల్లో తన కథనాల ద్వారా పలువురి మెప్పు పొందిన ఆయన భారత్ జయహో డైలీ పేపర్ కు ఎడిటర్ గా మారి అనేక కథనాల ద్వారా తక్కువ సమయంలోనే గొప్ప పేరుగాంచారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలాగా అనేక కథనాలు రాసి పలువురికి న్యాయం జర్నలిస్టుగానే కాకుండా సంఘ సేవకునిగా తన గ్రామంలో అనేక సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజల కష్టాలను తీర్చేందుకు పలు సేవా కార్యక్రమాలు నిత్యం చేస్తున్నారు జర్నలిస్టుల హక్కుల కోసం ఇండియన్ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులుగా ఉంటూ దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై గళం విప్పారు. దేశంలో పలుచోట్ల జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు చేపట్టారు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కు చేదోడు వాదోడుగా ఉంటూ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు సారధ్యంలో అనేక అక్రమాలపై పోరాటం చేస్తూ జర్నలిస్టుగా అక్రమాలను బయటకు తీస్తు జర్నలిస్టు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న పెద్దాపురం నరసింహ కు పినాకిని 9వ వార్షికోత్సవ ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో రాజకీయ సినీ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు . గత ఎనిమిది సంవత్సరాలుగా వివిధ రంగాలకు చెందిన అనేక మందికి ఉత్తమ జర్నలిస్టులతో పాటు ఉత్తమ రంగాలకు పనిచేసిన వారికి ఈ అవార్డులు ప్రధాన చేస్తున్నట్లు పినాకిని మీడియా సీఈవో వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి భువనగిరి జిల్లా అధ్యక్షులు శనూర్ బాబా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి పసిరుద్దీన్, రుద్రవీణ ఎడిటర్ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

DBS

**వేలం ప్రకటన**

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్లు మా రిమైండర్లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.
పూర్తి రుణ మొత్తాన్ని **17.03.2025**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **17.03.2025**న **ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించ బడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫారమ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 96238915 | అబ్దుల్ ఖలీం మొహమ్మద్ | MAHABUBNAGAR | 169.50 | 159.50 |
| 96239260 | జోగు మల్లేష్ | MAHABUBNAGAR | 100.10 | 96.60 |
| 96230864 | కె. సుజాత | MAHABUBNAGAR | 39.00 | 38.50 |
| 96238793 | కొరవత్ కల్పేష్ | MAHABUBNAGAR | 29.60 | 29.00 |
| 96239154 | M S K రాజు | MAHABUBNAGAR | 65.20 | 63.00 |
| 96239303 | మొహమ్మద్ సలీం జాఫర్ | MAHABUBNAGAR | 223.70 | 223.70 |
| 96230934 | రహీమున్నీసా బేగం | MAHABUBNAGAR | 19.40 | 19.40 |
| 96238386 | V రవిందర్ | MAHABUBNAGAR | 8.30 | 6.80 |
| 14936552 | ఎనుగల సోమ సుందర్ రెడ్డి | BODUPPAL | 90.70 | 80.90 |
| 29937467 | విల్లంగల గోపీ కృష్ణ | HABSIGUDA, HYDERABAD | 34.00 | 33.00 |
| 46630140 | నూతక్కి వన్య | MADHAPUR, HYDERABAD | 6.00 | 6.00 |
| 46634121 | యెనిగండ్ల శ్రీ కనక దుర్గా మల్లేశ్వరి దేవి | MADHAPUR, HYDERABAD | 475.00 | 467.00 |
| 46634138 | యెనిగండ్ల శ్రీ కనక దుర్గా మల్లేశ్వరి దేవి | MADHAPUR, HYDERABAD | 874.60 | 770.00 |
| 61233226 | చెనుమల్ల కిరణ్ | RAMACHANDRAPURAM, HYDERABAD | 74.80 | 69.40 |
| 61232251 | కర్దాస్ సాహితి | RAMACHANDRAPURAM, HYDERABAD | 123.10 | 106.40 |
| 61231979 | మోహన్ రెడ్డి యన్ | RAMACHANDRAPURAM, HYDERABAD | 48.90 | 48.40 |
| 61232002 | సరపు ఆనంద్ కుమార్ | RAMACHANDRAPURAM, HYDERABAD | 11.90 | 10.40 |
| 61231872 | సునీల్ పవార్ | RAMACHANDRAPURAM, HYDERABAD | 117.60 | 35.80 |
| 61233420 | వాసవి పట్నం | RAMACHANDRAPURAM, HYDERABAD | 33.90 | 31.80 |
| 61233554 | వాసవి పట్నం | RAMACHANDRAPURAM, HYDERABAD | 82.38 | 76.38 |
| 61232437 | మెరుకల్లి యలమయ్య | RAMACHANDRAPURAM, HYDERABAD | 95.50 | 74.50 |
| 56338198 | మద్ది వెంకటేషం | PONNAL | 111.40 | 95.00 |
| 68037313 | లక్ష్మణ్ రావు పలవరపు | SURYAPET | 193.50 | 177.00 |
| 49837170 | చండీ బాయి | NAVANDGI | 28.55 | 28.25 |
| 49837189 | పవార్ వల్యా నాయక్ | NAVANDGI | 24.40 | 22.40 |

తేది : 05.03.2025
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

## పనామా పై అమెరికా ఆధిపత్యం చెలాయించగలదా?

"నా పాలనలో తప్పకుండా పనామా కాలువ అమెరికాకు సొంతమవుతుంది. దాని కోసం చర్యలను మొదలుపెట్టాము. ఈ రోజు ఒక ప్రసిద్ధి చెందిన పెద్ద సంస్థ పనామా కాలువ చుట్టూ ఉన్న పోర్టులను,ఇంకా పనామా ద్వారా వ్యాపారం అయ్యే అనేక అంశాల పట్ల ఆసక్తి చూపించి కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చారు",అని ట్రంప్ మంగళవారం రాత్రి ప్రకటించారు. ఒక హాంగ్ కాంగ్ వ్యాపార సంస్థతో చేసిన ఒక వ్యాపార లావాదేవిలో భాగంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసారు.ఎప్పటినుండో ట్రంప్-చైనా-పనామా వివాదం నడుస్తూనే ఉంది. పనామా కాలువ మీద చైనా ఆధిపత్యం గురించి ప్రశ్నించిన ట్రంప్ తానూ అధికారంలోకి వచ్చాక పనామాపై అమెరికా పట్టు కోసం అనేక వ్యూహాలు రచిస్తూనే ఉన్నారు. అసలు ఈ పనామా కాలువ చరిత్ర ఏంటి? దీని మీద చైనాకు ,అమెరికాకు ఎందుకు యుద్ధం జరుగుతుంది? ఇప్పుడు ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికా దీనిపై పట్టు సాధించగలదా?జోస్ రౌల్ ని ట్రంప్ తన మాట వినేలా చేయగలడా ?

పనామా కాలువ వందేళ్ళ క్రితం మనిషి నిర్మించిన ఒక అద్భుత నిర్మాణం. పసిఫిక్,అట్లాంటిక్ మహా సముద్రాలను కలిపే 82 కిలోమీటర్ల కృత్రిమ జలమార్గం. అయితే ఒక చిన్నపాటి భూభాగం వల్ల కలవకుండా ఉండిపోయిన పసిఫిక్,అట్లాంటిక్ మహాసముద్రాలను వందల కోట్లు ఖర్చు పెట్టి పనామా కాలువ నిర్మాణంతో ఆ రెండు మహా సముద్రాల మధ్య సముద్ర మార్గ దూరాన్ని చాలా దగ్గర చేసింది అమెరికా. ఇది నిర్మించబడటానికి ముందు సముద్రం ద్వారా ఓడలు పయనించాలంటే దక్షిణ అమెరికా చుట్టూ చాలా దూరం ప్రయాణించాల్సి వచ్చేది. ఈ కాలువ నిర్మాణంతో ఆ పరిస్థితి ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. పనామా కాలువ గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. పనామా కాలువ అమెరికాకు చెందినదని,ఇది ఇప్పుడు వేరొకరి నియంత్రణలో ఉందని, ఈ కాలువను కచ్చితంగా స్వాధీనం చేసుకుంటామని ఎప్పటినుండో ట్రంప్ కయ్యానికి కాలు దువ్వుతూనే ఉన్నాడు. వాస్తవానికి పనామా కాలువ ఎవరి అధీనంలో ఉండాలి? అసలు డోనాల్డ్ ట్రంప్ దానిని ఎందుకు నియంత్రించాలని అనుకుంటున్నారు? అమెరికా ఆరోపించినట్టు చైనా నిజంగానే పనామా కాలువపై ఆధిపత్యం సాధించిందా?

ఒకప్పుడు అమెరికా నౌకలు ఆసియా ఖండానికి వెళ్ళాలంటే గతంలో దక్షిణ అమెరికా చుట్టూ కొన్ని వేల మైళ్ళు సముద్ర ప్రయాణం చేయాల్సి వచ్చేది. దీనితో ప్రయాణ ఖర్చులు కూడా భారంగానే ఉండేవి. ఇలాంటి సందర్భంలో అలాంటి ఖర్చులు తగ్గించుకోవడానికి 1914 లో అమెరికా పనామా కాలువను నిర్మించింది. అప్పట్లో ఈ ప్రాజెక్ట్ దాదాపు పాతిక వేల మంది కార్మికుల ప్రాణాలను బలి తీసుకుంది. 1977 వరకు ఈ కాలువపై అమెరికా నియంత్రణ ఉండేది. ఆ తర్వాత వలసవాద వ్యతిరేక ఉద్యమాల నుండి వచ్చిన వత్తిడి కారణంగా కాలువపై పూర్తీ అధికారాన్ని పనామా దేశానికి చెందుతుందని అమెరికా హామీ ఇస్తూ ఒప్పందాలపై సంతకం చేసింది. చేసుకున్న ఒప్పందం ప్రకారం 1999 లో అమెరికా ఈ కాలువపై తన అధికారాన్ని వదిలేసి సర్వాధికారాలను పనామా చేతుల్లో పెట్టింది.కాలువ నిర్మించిన కొత్తలో ఈ మార్గంలో కేవలం మూడు,నాలుగు నౌకలే ప్రయాణం చేసేవి. ఆ తర్వాత ఇది అత్యంత దగ్గరి దారి కావడంతో రానురాను ఈ మార్గం గుండా అంతర్జాతీయ రవాణా నౌకల రాకపోకలు పెరిగాయి. ఇప్పుడు ఏటా లక్షలాది నౌకలు వెళ్తూ ఉన్నాయి.

వాస్తవానికి ఒకప్పటి పనామా కాలువకి, ఇప్పటి పనామా కాలువకి చాలా తేడా ఉంది. పనామా కాలువ బాధ్యతలు తమ చేతుల్లోకి వచ్చిన తర్వాత పనామా దేశం ఐదు బిలయన్ డాలర్లు ఖర్చు పెట్టి దాన్ని విస్తరింపజేసింది. దీనితో 2016 నుండి భారి నౌకలు సైతం ఈ కాలువ గుండా సులభంగా ప్రయణం చేసే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఇప్పుడు పనామా దేశానికి ఐదింట ఒక వంతు ఆదాయం ఈ కాలువ నుండే వస్తుందనడం అతిశయోక్తి కాదు. ఈ పనామా కాలువ మీద ఏటా 23 లక్షల కోట్ల వాణిజ్య వ్యాపారం జరుగుతుందని ఒక అంచనా. ఇక 2017 లో పనామా తైవాన్ తో దౌత్య సంబంధాలను తెంచేసుకుంది. ఈ క్రమంలో చైనాతో సంబంధాలను బలపరుచుకుంది. భారీ పెట్టుబడులతో క్రమక్రమంగా చైనా పనామాకు మిత్ర దేశంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో ట్రంప్ మాట్లాడుతూ, "ఈ కాలువ అక్రమార్కుల చేతుల్లోకి వెళ్ళిపోయిందని,కష్టపడి తవ్విన తమకే అధిక చార్జీల వాతలు పెడుతూ శత్రుదేశం చైనాకు నిర్వహణ హక్కులు కట్టబెట్టారని", అన్నారు.అందుకే ప్రమాణ స్వీకారం రోజే ఎలాగైనా పనామా కాలువపై యాజమాన్య హక్కులను తిరిగి సంపాదిస్తామని ప్రకటించారు.

వాస్తవానికి ఈ కాలువను వాణిజ్యపరంగా అత్యధికంగా వాడుతున్న దేశాల్లో అమెరికా అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత చైనా,చిలి,జపాన్ ,దక్షిణ కొరియా దేశాలు ఉన్నాయి. అమెరికా సరుకు రవాణా నౌకలతో పాటు, చాలా ప్రపంచ దేశాల పై నిఘా కోసం,తమ మిత్ర దేశాల్లో తమ స్థావరాలను తరలించేందుకు యుద్ధ నౌకలను కూడా ఇదే మార్గంలో పంపుతూ ఉంది. వాడకం ఎక్కువ ఉండటంతో అమెరికాకు రాకపోకల చార్జీలు కూడా భారంగానే మారాయి. ఈ క్రమంలోనే తమపై అధిక చార్జీలు మోపుతున్నారని ట్రంప్ వాదిస్తున్నారు. పైగా చైనా రహస్యంగా ఈ కాలువ యాజమాన్య హక్కులను పొందిందనేది కూడా ట్రంప్ ప్రధాన ఆరోపణ. ఇది ఇలా ఉండగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినో తో భేటి అయ్యారు. పనామా విషయంలో చైనా జోక్యాన్ని,నియంత్రణను అడ్డుకోవాలి లేదంటే వాషింగ్టన్ తగిన చర్యలు తీసుకుంటుందని అమెరికా విదేశాంగ మంత్రి కాస్త గట్టిగానే చెప్పారు. ఈ భేటి అనంతరం పనామా అధ్యక్షుడు కూడా అదే స్థాయిలో ప్రతిస్పందించారు. "అమెరికా బెదిరింపులకు మేం భయపడేది లేదు. కాలువ మా దేశంలో అంతర్భాగం. దీనిపై యాజమాన్య హక్కులు మావే"అని తేల్చి చెప్పేశారు. ఒక పక్క ట్రంప్,ఇంకో పక్క పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ఎవరు తగ్గేలా కనిపించడం లేదు. ఈ సందర్భంలో ఈ మంగళవారం రాత్రి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు చర్చనియాంసం గా మారాయి. సైనిక శక్తితో బెదిరించో ,బలవంతపు చర్యలతోనో మాట నేగ్గించుకోవడం కోసం ట్రంప్ పనామా పై ఎలాంటి దూకుడు నిర్ణయాలు తీసుకుంటారోనని ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పనామా వివాదం అంతర్జాతీయ నౌకా వాణిజ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ట్రంప్ జోక్యాన్ని పనామా పూర్తీ స్థాయిలో అడ్డుకోగలదా లేక ఇప్పటికే టారిఫ్ ల విషయంలో చైనాకు అమెరికాకు యుద్ధం నడుస్తున్న తరుణంలో ఈ పనామా చైనా,అమెరికాల మధ్య ప్రత్యక్ష యుద్ధానికే కారణం అవుతుందో చూడాల్సిందే!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# కాంగ్రెస్ ను మళ్ళి అతలాకుతలం చేస్తున్న బోఫోర్స్ కుంభకోణం!

- హెర్షన్ నుంచి సాక్ష్యాలను సేకరించేందుకు భారత హోంశాఖ అభ్యర్థన
- న్యాయపరమైన అభ్యర్థన లేఖ పంపేందుకు సీబీఐకి అనుమతి
- బోఫోర్స్ గేట్ పుస్తకం లోని అంశాలు ప్రస్తుత దర్యాప్తుకి అవకాశం
- 1986లో భారత్ స్వీడిష్ బోఫోర్స్ కంపెనీతో 1,437 కోట్ల రూపాయల ఒప్పందం
- అవినీతి కేసులను విచారించే తీరు, న్యాయ వ్యవస్థలో జాప్యం ఇబ్బంది కరం



**తేజస్వి**
**హైదరాబాద్**

బోఫోర్స్ కుంభకోణం ఇప్పుడు మళ్ళి వార్తల్లోకి వచ్చింది. సీబీఐ మరోసారి బోఫోర్స్ కుంభకోణ దర్యాప్తును పునఃప్రారంభించేందుకు చర్యలు ప్రారంభించింది. గతంలో అమెరికన్ ప్రైవేట్ ఇన్వెస్టిగేటర్ మైఖేల్ హెర్ష్మన్కు కీలక సమాచారం కోసం అభ్యర్థన పెట్టగా, అతడు సానుకూలంగా స్పందించాడు. అయితే, అమెరికా అధికారుల నుంచి సరైన స్పందన రాకపోవడంతో ఈ దర్యాప్తు ముందుకు సాగలేదు. తాజా పరిణామాల్లో, హెర్ష్మన్ నుంచి సాక్ష్యాలను సేకరించేందుకు భారత హోంశాఖ, అమెరికాకు న్యాయపరమైన అభ్యర్థన లేఖ పంపేందుకు సీబీఐకి అనుమతి ఇచ్చింది.బి.బోఫోర్స్ అనేది స్వీడన్కు చెందిన ఒక ఆయుధ తయారీ సంస్థ. ఈ సంస్థ 155 ఎం.ఎం. హోవిట్జర్ తుపాకులను తయారు చేస్తుం ది. భారత ప్రభుత్వం 1986 మార్చి 24న బోఫోర్స్ కంపెనీతో రూ. 1,437 కోట్ల విలువైన 400 హోవిట్జర్ గన్ల కొనుగోలు ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అయితే, ఈ ఒప్పందంలో అవినీతిపై ఆరోపణలు వెల్లు వెత్తాయి. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ రక్షణ మంత్రిగా ఉన్న సమయంలో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. స్వీడిష్ రేడియోలో రాయిటర్స్ వార్తల వెల్లడి ద్వారా పరిశోధనాత్మక జర్నలిజం ద్వారా వెల్లడైంది. ది హిందూ వార్తాపత్రికకు చెందిన ఎన్. రామ్ నేతృ త్వంలోని బృందం దాన్ని ముందుకు తీసుకెళ్ళింది. ది హిందూ కోసం రాసే చిత్రా సుబ్రమణ్యం, చెల్లింపులను వివరించే 350 కి పైగా పత్రాలను పొందారు. తర్వాత ది ఇండియన్ ఎక్స్ప్రెస్, ది స్టేట్స్మన్లో కథ నాలు వచ్చాయి. ప్రభుత్వం నుండి వచ్చిన ఒత్తిడితో ది హిందూ, బోఫోర్స్ కుంభకోణం గురించి కథనాలను ప్రచురించడం ఆపివేయడంతో, చిత్రా సుబ్రమణ్యం పై రెండు వార్తాపత్రికలకు తన కథనాలను ఇచ్చింది.ఈ కుంభకోణపు 25వ వార్షికోత్సవం సందర్భం గా 2012 ఏప్రిల్లో ది హూట్లో ప్రచురించబడిన ఒక ఇంటర్వ్యూలో ఆమె, స్వీడిష్ పోలీసు మాజీ చీఫ్ స్టెన్ లింద్స్ట్రోమ్, తనకు ఆ పత్రాలను ఎందుకు లీక్ చేసాడో, ప్రజాస్వామ్యంలో విజిల్-బ్లోయర్ల పాత్ర ఏమిటో ఆమె చర్చించింది.ఇప్పుడు కూడా ఆమె రాసిన బోఫోర్స్ గేట్ పుస్తకంలని విషయాలు కూడా ప్రస్తుత దర్యాప్తుకి అవకాశం ఉండేలా చేసింది. బోఫోర్స్ ఒప్పందంలో రూ.64 కోట్లు లంచంగా చెల్లించబడ్డాయన్న ఆరోపణలు దేశ రాజకీయ వర్గాలను కుదిపేశాయి. దీనితో ప్రతి పక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉత్కంఠలో పడేశాయి. 1990 జనవరి 22న సీబీఐ బోఫోర్స్ వ్యవహారంపై కేసు నమోదు చేసింది.

ఈ కేసులో అనేక ప్రముఖుల పేర్లు వెలుగులోకి వచ్చాయిబీబోఫోర్స్ కంపెనీ అధ్యక్షుడు మార్టిన్ ఆర్బో,ఒప్పందంలో మధ్యవర్తులుగా వ్యవ హరించిన విన్ చద్దా మరియు హిందూజా సోదరులు, ఇటలీకి చెం దిన వ్యాపారవేత్త ఒట్టావియో ఖత్రోచి, అప్పటి రక్షణశాఖ కార్యదర్శి ఎస్.కె. భట్నాగర్. ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారి ఒట్టావియో ఖత్రోచి. ఖత్రోచీ ఒక ఇటలీకి చెందిన వ్యాపారవేత్త. అతను 1980లలో సొసైటీ జనరల్ డే సెర్వేలాన్స్ అనే సంస్థ ద్వారా భారత్లో వ్యాపారాలు నిర్వ హించాడు. ఈ నేపథ్యంలో అతను గాంధీ కుటుంబంతో, ముఖ్యంగా సోనియా గాంధీ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాడు. 1986లో భారత్ స్వీడిష్ బోఫోర్స్ కంపెనీతో 1,437 కోట్ల రూపాయల ఒప్పందం కుదుర్చుకుంది. అయితే, ఈ ఒప్పందం కుదుర్చుకునే ప్రక్రియలో ఖత్రోచీ కీలకంగా వ్యవహరించాడు. ఈ ఒప్పందాన్ని విజయవంతంగా అమలు చేయడానికి బోఫోర్స్ కంపెనీ 64 కోట్ల రూపాయల లంచం ఇచ్చిందని ఆరోపణలు వచ్చాయి. బోఫోర్స్ లంచం వ్యవహారంలో ఏఈ సర్వీసెస్ అనే సంస్థ ద్వారా ఖత్రోచీ అక్రమంగా డబ్బులు బదిలీ చేయించాడని సీబీఐ అభి యో గాలు మోపింది. 1997లో స్విస్ బ్యాంకులో ఉన్న ఖత్రోచీ ఖాతాలను భారత ప్రభుత్వం స్తంభింపజేసింది. అయితే, అతని ఖాతాల్లో ఉన్న సుమారు 3 మిలియన్ (దాదాపు ₹21 కోట్లు) నిధులను ఆయన 2006లో సులభంగా ఉపసంహరించుకోగలిగాడు. 1993లో ఖత్రోచీ భారత్ నుంచి మలేషియాకు పారిపోయాడు. భారత ప్రభు త్వం అతన్ని అరెస్ట్ చేయించేందుకు ఇంటర్పోల్ రెడ్ కార్నర్ నోటీ సులు జారీ చేయించినా, అతన్ని భారత్కు తీసుకురావడం సాధ్య పడలేదు. 2007లో ఖత్రోచీ అర్జెంటీనాలో అరెస్టయ్యాడు. కానీ, భారత ప్రభుత్వం సరైన ఆధారాలు సమర్పించలేకపోవడంతో అతను అక్కడి కోర్టు ద్వారా విడుదలయ్యాడు. ఒట్టావియో ఖత్రోచీ 2013 జూలై 13న ఇటలీలో రోమ్ నగరంలో మ-రణించాడు. ఖత్రోచీ మర ణంతో బోఫోర్స్ కేసులో ఒక కీలక నిందితుడిపై విచారణ ముగిసి నట్లయింది. అతని మరణంతో ఈ కేసును మరలా తెరపైకి తెచ్చే ప్రయత్నాలు జరిగాయి. సీబీఐ ఈ బోఫోర్స్ కోసం రెండు విడతల్లో ఛార్జ్షీట్లు దాఖలు చేసింది. అయితే, కేసు విచారణకు ఇప్పటివరకు సుమారు రూ.250 కోట్లు ఖర్చు చేసినప్పటికీ, అవినీతి నిరూపణ పూర్తిగా సాధ్యపడలేదు.2005లో ఢిల్లీ హైకోర్టు ఈ కేసును కొట్టివేస్తూ, లంచాలు ఇచ్చినట్లు నిరూపించలేకపోయిందని సీబీఐపై విమర్శలు చేసింది. 2018లో సీబీఐ ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, 13 ఏళ్ల తర్వాత అప్పీలు చేయడం సమంజసం కాదని అత్యున్నత న్యాయ స్థానం తిరస్కరించింది.2005లో న్యాయవాది అజయ్ అగర్వాల్: అప్పీలును దాఖలు చేయగా, ఆ పిటిషన్పై ఇంకా విచారణ కొనసాగుతోంది. ఈ కేసు భారత రాజకీయాల్లో భారీ మార్పులకు దారి తీసింది. 1989 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమి: బోఫోర్స్ వివాదం రాజీవ్ గాంధీ ప్రభుత్వాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలై, విపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. దీని వల్లే భారత ప్రజాస్వామ్యంలో అవినీతి అంశంపై అవగాహన పెరిగింది. ఈ కేసు దేశ ప్రజలకు ప్రభుత్వ ఒప్పందాల్లో అవినీతి ఎలా జరుగుతుందో అవగాహన కల్పించింది.రాజకీయ పార్టీలు అవినీతిపై సరికొత్త రణనీతులు అవలంబించింది కూడా ఈ బోఫోర్స్ తోనే. బోఫోర్స్ కేసు తర్వాత, రాజకీయ నాయకులు తమ అవినీతిని కప్పిపుచ్చేందుకు మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించడం మొదలుపెట్టారు.ప్రజాస్పందన విషయానికి వస్తే భారతదేశంలో ఈ కేసుపై ప్రజా స్పందన మిశ్రమంగా ఉంది. కొందరు దీనిని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినియోగించుకోగా, మరికొందరు దీన్ని రాజకీయ కుట్రగా భావించారు. మీడియా, సాంఘిక వర్గాల్లోనూ దీని ప్రభావం బాగా కనిపించింది. అవినీతి కేసులను విచారించే తీరు, న్యాయ వ్యవస్థలో జాప్యం వంటి అంశాలపై బోఫోర్స్ కేసు పలు ప్రశ్నలను లేవనెత్తింది.బోఫోర్స్ కుంభకోణం భారతదేశ రాజకీయాల్లో చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. ఇది ప్రభుత్వ ఒప్పందాల్లో అవినీతిని కచ్చితంగా నిరోధించాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది. అయితే, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఈ కేసు పూర్తిగా మూసివేయబడింది.కాంగ్రెస్ ఇప్పుడు జాతీయ పార్టీగా నిలదొక్కుకోవడానికి అనేక ప్రయ త్నాలు చేస్తూ ఉంది.అలాగే బిజెపికి ప్రత్యామ్నాయంగా మారడానికి కసరత్తులు చేస్తూనే ఉంది.ఇప్పటికే కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో చెరగని మచ్చగా మిగిలిపోయిన ఈ బోఫోర్స్ కుంభకోణం కాంగ్రెస్ ను ఇంకెంత అతలాకుతలం చేస్తుందో చూడాల్సిందే!

# దక్షిణాది పై కేంద్రం కక్ష కట్టింది

- జనాభా ఆధారిత డీలిమిటేషన్ తో రాష్ట్రాల హక్కులకు హరతి
- తమ ఉనికిని కోల్పోతాయని, ఆర్థికంగా నష్టపోతాయని భయపడుతున్న రాష్ట్రాలు
- 1971 జనాభా ల్కెల ఆధారంగా 2026 తర్వాత డీలిమి టేషన్ ప్రక్రియ జరగాలన్న డిమాండ్
- తన వాదనలకు మద్దతు కూడగడుతున్న తమిళ సిఎం స్టాలిన్
- డీలిమిటేషన్ పై తెలంగాణలోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యంతరం



**.కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496**

డీలిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి దక్షిణాది రాష్ట్రాల మధ్య మరోసారి తీవ్ర రచ్చ మొదలైంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపడితే తాము ఆర్థికంగా, రాజకీయంగా, భాషా, సంస్కృతి పరంగా తీవ్రంగా నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా తమ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయి తే డీలిమిటేషన్ వల్ల ఎవరికీ ఏ ఇబ్బంది ఉండదని బీజేపీ వరో పక్క వాదిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఇవాళ తమిళనాడులో నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ చాలా ఆసక్తికరంగా మారింది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు ఘోరంగా తమ ఉనికిని కోల్పోతాయని, ఆర్థికంగా నష్టపోతాయని భయపడుతున్నాయి. బీజేపీ మాటల్లో విశ్వసనీయత లేదు. బీజేపీ నైజం పై కొకటి, లోన మరో హిడెన్ పథకం ఉంటుంది. అందువల్ల మేము బీజేపీని నమ్మలేము అంటున్నాయి. అందుకోసం ఈ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ లో లిఖిత పూర్వకంగా దక్షిణాది రాష్ట్రాలకు హామీ ఇవ్వాలని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశం తీర్మానాన్ని ఆమోదించింది. డీ లిమిటేషన్స్ పై తమిళనాడు సచివాలయంలో డీఎంకే నేతృత్వంలో ఈ సమావేశం నిర్వ హించారు. డీలిమిటేషన్ ప్రక్రియకు తామేమీ వ్యతిరేకం కాదని, కానీ దేశ సంక్షేమం కోసం గత 50 ఏళ్లలో కుటుంబ నియంత్రణ పక్కాగా అమలు చేసిన తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలకు ఇది శిక్షగా మారకూడదని స్టాలిన్ అన్నారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా 2026 తర్వాత డీలిమి టేషన్ ప్రక్రియ జరగాలని, అది రాబోయే 30 ఏళ్ల వరకు ఉండాలని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ తీర్మానాన్ని ప్రధాని మోడీకి పంపుతామని అలాగే ఈ అంశంపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తామని దక్షిణాది చెందిన ఎంపీలతో ఓ సంయుక్త కమిటీని ఏర్పాటు చేసి పోరాటం చేస్తామని తెలిపారు. అధికార డీఎంకే నేతృత్వంలో జరిగిన ఈ ఆల్ పార్టీ మీటింగ్ కు మొత్తం 64 పార్టీలకు ఆహ్వానం పంపించారు. అందులో 56 పార్టీలు (సంస్థలు సహా) పాల్గొన్నాయి. బీజేపీ, తమిళ మానిల కాంగ్రెస్, పుదియ తమిళగం, పుదియ నీది కట్చి, నామ్ తమిళర్ కచ్చే అఖిలపక్ష సమావేశంలో పాల్గొనలేదు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముఖం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ముత్తరసన్, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే సెల్వపెరుంతగై, అన్నాడీఎంకే ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. జయకుమార్, ఎంఎన్ ఎం అధ్యక్షుడు కమల్ హాసన్, వీసీకే అధ్యక్షుడు తిరుమవల్సన్ తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.

డీలిమిటేషన్కు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రయత్నాలను సమన్వయం చేయడానికి ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యక్తిగతంగా ఇతరరాష్ట్రాలను సందర్శించాలని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ కోరారు. దక్షిణాది రాష్ట్రాలకు కమిటీ ఏర్పాటు నిర్ణయాన్ని వీసీకే అధినేత తిరుమావళవన్ స్వాగతించారు. మనితానేయ మక్కల్ కట్చి చీఫ్ ఎంహెచ్ జవహిరుల్లా మాట్లాడుతూ.. మన రాష్ట్రం నుంచి ఎంపీల సంఖ్య తగ్గడం లేదని కాదు, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎంపీల సంఖ్య పెరిగితే ఇబ్బందిగా మారుతుందని అన్నారు.. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని టీవీకే అధినేత విజయ్ అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు స్పష్టమైన హామీతో కూడిన వివరణ ఇవ్వాలని, ఒకరి గెలుపు కోసం ఇంకొకరిని శిక్షించడం,బలిపెట్టడం అన్యాయమని పేర్కొన్నారు. సౌత్ స్టేట్స్ లో ఎంపీల స్థానాల సంఖ్య తగ్గినా, యూపీ, బిహార్ వంటి రాష్ట్రాల్లో సంఖ్య పెరిగినా సహించేది లేదన్నారు. ఈ విషయంలో అన్నిపార్టీలతో కలిసి పోరాడతామన్నారు. ఈ మేరకు విజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. డీలిమిటేషన్ పై తెలంగాణలోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. కేంద్రం జనాభా ప్రాతిపదికన్న లోక్సభ సీట్లు పెంచే కుట్ర చేస్తోందని, దీంతో ఉత్తరాది రాష్ట్రాలు భారీగా ప్రయోజనం పొందనున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఘాటు వ్యాఖ్యలు చేశారు. జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు ఇది శిక్ష అని మండిపడ్డారు. ఈ అంశంపై ఇటీవల స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదముందని ఆయన కూడా తన ఆందోళన వ్యక్తం చేశారు. చూద్దాం... దక్షిణాది రాష్ట్రాల నేతలు తమ రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం చేస్తాయా ? లేదా బీజేపీ వేసే అధికార పదవుల ఆశలు వలలో చిక్కుకుని విలవిలా తన్ను కుంటాయా? రాష్ట్రాలను విడగొట్టి,పడగొట్టి పాలించటం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య.

# కమ్యునిష్టులకు జగన్ పాలన కమ్మగా ఉందా ?

**నీరుకొండ ప్రసాద్**
**9849625610**

గత ఐదేళ్ల జెండాలు మడిచి అటక పై పెట్టిన కమ్యూనిష్టులు నేడు చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే అటక పై వున్న జెండాలకు దుమ్ము దులిపి జనంలోకి బయలు దేరారు కమ్యూనిష్టులు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయనతో పరోక్షంగా అంటకాగిన సీపీఎం నాయకులు ఇప్పుడు జెండాలను బయటకు తీసి ఉద్యమాలు మొదలు పెట్టి వైసీపీ తో పరోక్షంగా స్నేహం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు రహస్యంగా అండదండలు అందించిన సీపీఎం నాయకులు నేడు జగన్తో గొంతు కలుపుతున్నారు.జగన్ కళ్ళ అద్దాలు పెట్టుకొని చూడటం తో కమ్యునిస్థులకు జగన్ పాలన కమ్మ గా కనిపించి ఉంటుంది. ఒకప్పుడు కమ్యూనిస్టులు విలక్షణ పాత్ర పోషించే వారు.నేడు వారి స్వార్ధ పూరిత రాజకీయాలు ఆంధ్రప్రదేశ్ కి శాపంగా మారాయి. మంచి చేస్తున్న వారిని కూడా విమర్శించడం కమ్యూనిష్టులు నైజంగా మారింది. వారి స్వార్ధ పూరిత ఉద్యమాలు,కపట నాటకాలు ప్రజలు గమనించే వారిని ఎక్కడ వుంచాలో అక్కడే ఉంచుతున్నారు. కూటమి ప్రభుత్వం వారు చెప్పినట్లు ఆడాలని కోరుకొంటున్నారు. కమ్యూనిష్టులు సైద్దాంతిక భావ దారిద్ర్యంతో బాధపడుతున్నారు. తాము మాత్రమే ప్రజాపక్షమని,ఇతరులు ప్రజా వ్యతిరేకులని వారి భావన. నిజంగా వారు అంత పవిత్రులు అయితే ప్రజల పక్షాన నిష్టగా పోరాటం చేస్తున్నవారు అయితే దేశ వ్యాప్తంగా వారి అడ్రస్ ఎందుకు గల్లంతు కావాల్సి వచ్చిందో ప్రజలకు చెప్పాలి. ప్రజాసమస్యల పై జనచైతన్య యాత్రలు చేస్తారట. వారు ఉనికి కాపాడుకోవడం కోసమే ఉనికి యాత్రలు మొదలు పెడుతున్నారు. మాకు మించిన జనోద్ధారకులు లేరు అన్నవిదంగా కమ్యూనిస్టులు కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఇష్టాను సారం విషం కక్కారు. ప్రభుత్వం పై విషపు రాతలు రాయడం లో సాక్షిపత్రిక తో పోటీ పడుతోంది కమ్యూనిష్టులు పత్రిక ప్రజాశక్తి కూడా.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో మాటల కోతలు, నిధుల కోతలు తప్ప ప్రజలకు ప్రాధాన్యత లేదని,కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనాల్లో ప్రజలను పట్టించుకోలేదని, నిజాయితీ లేదని, చెప్పిన లెక్కలన్నీ మోసపూరితమని,ఇది ప్రజలను మోసం చేయడం తప్ప మరొకటికాదని. రూ.15 వేల కోట్ల సొంత పన్నులు పెరుగుతాయంటే ప్రజలపై భారం వేయడమేనని, పన్నేతర ఆదాయం రూ.7 వేల కోట్ల నుండి రూ.19 వేల కోట్లకు పెంచారని, వాటికోసం సారా తాగిస్తారా అని, సూపర్సిక్స్ పథకాల్లో బడ్జెట్ ప్రారంభంలోనే మూడు ఎగిరిపోయాయని, మిగిలిన మూడు పథకాలు సగం నిధులకే పరిమితం అయ్యాయని, రూ.48 వేల కోట్లు వ్యవసాయ బడ్జెట్ చూపించి 22 శాతం గ్రోత్రేట్ ఉంటుందని చెప్పడం కంటి తుడుపు మాటలేనని. ఐదేళ్లు వాళ్లు దోచుకున్నారు, ఇప్పుడు మేము దోచుకుంటాం అనే విధంగా ప్రభుత్వ తీరు ఉందని,మూలధన వ్యయాన్ని తగ్గించుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నారని, పి 4 పేరుతో పేదవాళ్లను ధనవంతులు దత్తత తీసుకునే కార్యక్రమం పెట్టారని, మొత్తంగా పి4 పేరుతో ప్రభుత్వం ప్రజల బాధ్యత నుండి తప్పుకునే కార్యక్రమం చేస్తున్నారని సిపిఎం నాయకుడు బివి రాఘవులు బడ్జెట్ పై ఇష్టాను సారం విషం కక్కారు. కూటమి బడ్జెట్కు దిశానిర్దేశం లేదని. సూపర్సిక్స్ పేరుతో చేసిన ఎన్నికల వాగ్ధానాలకు పూర్తిగా గాలికొదిలేశారా అన్న అనుమానం కలుగుతుందని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలేవీ 2025-26 బడ్జెట్లో కానరాలేదని, ఆ వాగ్దానాలను పూర్తిగా విస్మరించి, ఒట్టుని తీసి గట్టుమీద పెట్టి బడ్జెట్ లో లెక్కలు ఘనంగా చెపితే, జనం నమ్ముతారా అని, అరచేతిలో అద్భుత రాజధాని పెరుమాళ్లకెరుక, కళ్లముందు కన్పించే అప్పులకుప్ప ఆందోళనకరం. వ్యవసాయ రంగానికి, నీటిపారుదల రంగానికి ప్రాధాన్యతే ఇవ్వలేదు. సాగునీటి రంగానికి కనీసం 10% కేటాయింపులు ఉండాలని, లెక్క ప్రకారం బడ్జెట్లో రూ.32 వేల కోట్లు కేటాయించాలి. కానీ ఈరోజున సాగునీటికి కేటాయించింది కేవలం రూ.11,314 కోట్లు, 3.5% కూడా లేదని కడుపునింపని కొటేషన్లు మాత్రం బడ్జెట్ పుస్తకంలో బోలెడన్ని ఉన్నాయి. గారిడీ లెక్కలతో ఈ రాష్ట్రాన్ని ఎటు మోసుకుపోవడానికో అర్థం కావడం లేదని ఈ విధంగా బడ్జెట్ పై విషం చిమ్ముతూ మరో సిపిఐ నాయకుడు వ్యాసం రాశారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మహిళా సంక్షేమాన్ని, ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామని, ఉచిత గ్యాస్, పది లక్షల వరకూ జీరో వడ్డీ రుణాలు ఇస్తామని ప్రకటించినా అవేమీ బడ్జెట్లో కనిపించలేదని, మహిళా శిశు సంక్షేమశాఖకు కేటాయించిన రూ.4,332 కోట్ల బడ్జెట్ సరిపోదని. తల్లికి వందనం కింద రూ.12 వేల కోట్లు కావాల్సి ఉంటే, రూ.9403 కోట్లు మాత్రమే కేటాయించారని, అంటే పిల్లలను తగ్గిస్తారా లేక బకాయిలు పెడతారా మరో మహిళా నాయకురాలు బడ్జెట్ పై నోరు పారేసుకొన్నారు.

గత ఐదేళ్లు జగన్ రెడ్డి అరాచక,అసమర్ధ పాలన పై చేసిన పోరాటాలు ఏమిటో ప్రజలకు కమ్యూనిస్టులు సమాధానం చెప్పగలరా? జగన్ రెడ్డి రాష్ట్రాన్నిఎంత విధ్వంసం చేసినా నోరెత్తని కమ్యూనిస్టులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులు నుంచే విషం కక్కడం మొదలు పెట్టారు.జగన్ పాలనలో అన్ని రంగాలు కుప్పకూలాయి, అన్ని వ్యవస్థలను ధ్వంసం అయ్యాయి. అన్నివర్గాల ప్రజలు అవస్థలు పడాల్సిన దుస్థితి. భూ మాపియా, గనుల మాపియా, ఇసుక మాపియా ,మద్యం మాపియా రాష్ట్రాన్ని,మట్టి మాఫియా,కొత్తగా డ్రగ్స్ మాఫియా దోపిడీ చేసి రాష్ట్రాన్ని కరిమింగిన వెలగపండుగా మిగిల్చారు. ప్రజారోగ్యం, విద్య గాలిలో దీపం అయ్యాయి. పారిశ్రామిక రంగం పతనమ్కొంది. పరిశ్రమలు పారిపోయాయి. పల్లె, పల్లెలో వలన వేదనే మిగిలింది. నిరుద్యోగులు వంచనకు గురి అయ్యారు , ఫీజు రీయంబర్స్ మెంట్, విద్యార్థుల సంక్షేమం, దైవాదీనం. విద్యుత్తు చార్జీలు 9 సార్లు పెంచి ప్రజల పై రూ 60 వేలకోట్ల భారం వేశారు. ధరలు పెరిగి బ్రతుకు భారమ్కె మధ్య తరగతి వారు పేదలు గాను, పేదలు నిరుపేదలుగాను మారారు. నవ్యాంధ్రను నాశనం చేశారు వైసీపీ నాయకులు. తన విద్యుక్త ధర్మాన్ని విడనాడి దోపిడీకి ప్రణాళికలు వేశారు తప్ప అభివృద్ధి కి ప్రణాళికలు వేయలేదు. వ్యవసాయం, నీటి పారుదల రంగం,రోడ్లు, విద్యుత్ అన్ని రంగాలు నేలమట్టం అయినాయి. విభజన అనంతరం 2014- 19 మధ్య అభివృద్ధి పథాన దూసుకు పోతున్న రాష్ట్రాన్ని స్వార్ధ ప్రయోజనాలకోసం రాష్ట్రాన్ని సర్వం చేసిన జగన్ పరిపాలన పై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు ఏమిటి?ఐదేళ్లు మౌనంగా వున్న వారు కూటమి పాలనలో ఎదో జరిగిపోయినట్లు వారి పత్రికలలో వ్యాసాలు రాయడం.పరిపాలన పై విమర్శలకు దిగడం వారి కుచ్చిత రాజకీయాలకు నిదర్శనం.

కమ్యూనిష్టులు నచ్చిన,మెచ్చిన వారు పరిపాలన ఎంత అద్వాన్నంగా చేసినా మాట్లాడరు.వారికీ నచ్చని చంద్రబాబు ఏమి చేసినా నచ్చదు.గత ఐదేళ్లు పోలవరాన్ని,ఇతర సాగునీటి ప్రాజెక్టులను పాడుపెట్టినా మాట్లాడని కమ్యూనిష్టులు కూటమిఈ బడ్జెట్ లో సాగునీటి రంగానికి రూ 18,019 కోట్లు కేటాయించినా విమర్శిస్తున్నారు.దశాబ్దాల క్రితం ప్రభుత్వ పథకాల కింద కట్టుకున్న ఇళ్లకు ఓటిఎస్ పేరుతో డబ్బులు వసూలు చేసారు . వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్ల బిగింపు, పాఠశాలల విలీనం వంటి వినాశకర విధానాలను అమలు చేసారు. నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెంచి ప్రజల నడ్డి విరిచారు.ఎన్నికల ముందు ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదు. వేతన సవరణ, సిపిఎస్ రద్దు హామీ గాలికి వొదిలేశారు. చట్టబద్ధంగా ఉద్యోగులకు అందాల్సిన ఏ ఒక్క సహాయం సకాలంలో చెల్లించలేదు. నిరుద్యోగ యువత ఎంతో ఆశించిన డిఎస్సి, ఇతర ఉద్యోగాల కోసం ప్రకటిస్తానన్న జాబ్ క్యాలెండర్ అడ్రస్సు లేదు. రాజధానిని నాశనం చేశారు. ఇసుక పాలసీ పేరుతో పేద, లక్షలాది భవన నిర్మాణ కార్మికులను ఇక్కట్లకు గురిచేసారు. మద్యం పాలసీ వల్ల మద్యం నియంత్రణ జరగకపోగా మద్యం ధరలు పెంచారు.వైసిపి ప్రజా ప్రతినిధుల్లో కీచక పర్వం తారా స్థాయికి చేరి జుగుప్సా కరంగా వ్యవహరించారు. జగన్ రెడ్డి దుర్మార్గ,ప్రజా వ్యతిరేఖ పాలనపై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు ఏమిటి? వాస్తవాలతో సంబంధం లేకుండా నాలుగు మభ్యపెట్టే మాటలు చెబుతూ చంద్రబాబుని విమర్శించినంత మాత్రనా ప్రజలు కమ్యూనిస్టులను నమ్మే పరిస్థితి ఉందా? విలువలు,సిద్దాంతల కంటే స్వార్ధ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు.తమ ఉనికిని కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తూ చంద్రబాబుపై విషం కక్కుతున్నారు. కాలం గడిచే కొద్ది వారు కాలగర్భంలో కలిసిపోతున్నా కాలం చెల్లిన సిద్ధాంతాలు విడనాడటంలేదు. ఆదర్శాలే తప్ప ఆచరణ ఎరుగరు కమ్యూనిష్టులు. వారి మాటలకు,చేతలకు పొంతన ఉండదు. గతంలో కమ్యూనిస్టులు దృడమైన వైఖరితో ఉండి దేశహితం,ప్రజాహితం కోసం పనిచేసే వారు. ఇప్పుడు తామె మాత్రమే ప్రజాపక్షం అయినట్లు.చంద్రబాబు పాలనలో ప్రజలకు నష్టం జరుగుతున్నట్లు ఇష్టానుసారం విమర్శలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం పై కమ్యూనిస్టులు పసలేని ఆరోపణలు చేస్తు ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. కానీ ప్రజలు విజ్ఞులు.బూటకపు ఆరోపణలతో ఫలితం వుండదు.చంద్రబాబు పై వున్నద్వేషంతోనే కూటమి ప్రభుత్వాన్నివిమర్శిస్తున.కమ్యూనిస్థులు వికృత రాజకీయాలకు పాల్పడటం వల్లనే ప్రజల్లో ఆదరణతో పాటు గౌరవం కుడా కోల్పోతున్నారు .వారి విమర్శలకు,సిద్ధాంతాలకు ఆకర్షితులయే తరం తరిగి పోయింది.ఇప్పటికైనా కమ్యూనిస్టులు జగన్ పాలనలో ఏమి జరిగిందో,ఇప్పుడు ఏమి జరుగుతుందో గమనించి కూటమి ప్రభుత్వం విమర్శలు చెయ్యాలి. గత ఐదేళ్లు జగన్ ప్రభుత్వం పై ఎందుకు పోరాటాలు చెయ్యలేదో ?అధికారంలో ఉన్నప్పుడు రహస్యంగా అండదండలు అందించాల్సిన అవసరం ఏమిటో కమ్యూనిష్టులు ప్రజలకు సమాధానం చెప్పాలి.

## ఆకాశ్ ఇన్‌విక్టస్‌ను ప్రారంభించిన ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్



హైదరాబాద్ : పరీక్షా సిద్ధత సేవలలో దేశీయ నాయకుడైన ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (AESL), ప్రతిభావంతులైన ఇంజనీరింగ్ అభ్యర్థుల కోసం రూపొందించిన ఆకాశ్ ఇన్ విక్టస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ఈ విప్లవాత్మకమైన, అధునాతన,AI ఆధారిత, వ్యక్తిగతీకరించిన, ఫలితాలపై కేంద్రీకృత కార్యక్రమం ఐఐటిలు లేదా ప్రఖ్యాత అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో చేరాలనుకునే విద్యార్థులకు అనుకూలంగా రూపొందించబడింది. ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ ఎండి సిఈఓదీపక్ మెహ్రోత్రా ఈ ప్రోగ్రామ్ ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ : "ఆకాశ్ ఇన్విక్టస్ కేవలం కోచింగ్ ప్రోగ్రామ్ కాదుబీ ఇది IITల్లో టాప్ ర్యాంకులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థుల కోసం ఒక మార్గదర్శక ప్రయాణం. ఈ ప్రోగ్రామ్ దశాబ్దాల అనుభవం కలిగిన అత్యుత్తమ ఫ్యాకల్టీని, ఆధునిక బోధనా విధానాలను, వ్యక్తిగతీకరించి ఏఐ అనుసంధానంతో ఉంటుందన్నారు.,
సాంకేతిక ఆధారిత అభ్యాసంను ఒకచోట చేర్చింది. మా విద్యావేత్తలు లక్షలాది మంది విద్యార్థులను IITల్లో ప్రవేశం పొందేందుకు విజయవంతంగా మెంటర్ చేశారు. మా స్టడీ మెటీరియల్స్ను పూర్తిగా నూతనీకరించాం, ఇది మొత్తం సిలబస్ను కవర్ చేస్తూ, పరిశ్రమలోని అత్యుత్తమ నిపుణులచే అభివృద్ధి చేయబడింది. మీరు దీన్ని మించిన మెటీరియల్ రూపొందించగలిగితే, మేము మిమ్మల్ని సన్మానించి మా బృందంలో ఆహ్వానిస్తాం" అని అన్నారు.

## ధోని దంపతులతో జతకట్టిన గార్నియర్ బ్లాక్ నేచురల్స్



గ్రీన్ బ్యూటీలో ప్రపంచ అగ్రగామి అయిన గార్నియర్ రూపొందించిన హెయిర్ కలర్స్‌లో భారత దేశంలోనే మొట్టమొదటి ఆవిష్కరణ అయిన గార్నియర్ బ్లాక్ నేచురల్స్, భారతదేశంలో అత్యంత విశ్వసనీయ బ్రాండ్లలో ఒకటైన గార్నియర్‌తో హెయిర్ కలర్స్‌పై నమ్మకాన్ని నెలకొల్పడంలో కొత్త పుంతలు తొక్కే ప్రచారం కోసం భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోని మరియు అతని భార్య సాక్షి సింగ్ ధోనితో తన అనుబంధాన్ని ప్రకటించింది. "గార్నియర్, అనేక సంవత్సరాలుగా హెయిర్ కలర్ కు విశ్వసనీయ బ్రాండ్‌గా ఉంది. సాక్షి మరియు నేను గార్నియర్ బ్లాక్‌నేచురల్స్‌లో కనిపించడానికి ఉత్సాహంగా ఉన్నాము మరియు సహజంగా కనిపించే హెయిర్ కలర్ కోసం మా రహస్యాన్ని అందరితో పంచుకోవడానికి సంతోషంగా ఉన్నాము. ఈ ప్రచారం చాలా కాలం తర్వాత కలిసి తెరపై కనిపించే అవకాశాన్ని మాకు అందిస్తుంది మరియు మేము దీనిని చిత్రీకరించినంతగా మా అభిమానులు దీనిని ఆనందిస్తారని మేము ఆశిస్తున్నాము" అని మహేంద్ర సింగ్ ధోని అన్నారు.

# రెండో రోజూ లాభాల్లో సూచీలు

### సెన్సెక్స్ 609 పాయింట్లు, నిఫ్టీ 207 పాయింట్లు చొప్పున లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన మార్కెట్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఉదయం కాసేపు ఒడుదొడుకులు ఎదుర్కొన్న ప్పటికీ.. మధ్యాహ్నం తర్వాత స్థిరంగా లాభాలు కొనసాగాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు ఇంధన, మెటల్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. వరుస నష్టాల నేపథ్యంలో చాలా వరకు స్టాక్స్ ధరలు దిగొచ్చిన వేళ మదుపర్లు కొనుగోళ్లకు దిగడం ప్రధాన కారణం. సెన్సెక్స్ 600 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ సైతం 22,500 మార్కు దాటింది. స్మాల్, మిడ్ క్యాప్ సూచీలు సైతం రాణించాయి.
సెన్సెక్స్ ఉదయం 74,308.30 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,730.23) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. 73,415.68 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. మళ్లీ అంతే వేగంగా పుంజుకొంది. ఇంట్రాడేలో 74,390.80 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 609.86 పాయింట్ల లాభంతో 74,340.09 వద్ద ముగిసింది. నిఫ్టీ 207.40 పాయింట్ల లాభంతో 22,544.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 6 పైసలు మేర బలహీనపడి 87.12 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్




పెయింట్స్, ఎన్టీపీసీ, రిలయన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్, జొమాటో, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69.51 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2901 డాలర్ల వద్ద ట్రేడవుతోంది

## మెట్ లైఫ్ హ్యాక్4 జాబ్ 2025

MetLife

హైదరాబాద్ – రిజిస్ట్రేషన్‌కి ఒక వారం సమయం ఉండగా మెట్లైఫ్ హ్యాక్4 జాబ్ 2025 యొక్క కౌంట్ డౌన్ మొదలయ్యింది. ఈ హ్యాకథాన్ టెక్నికల్ నిపుణులకు వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి, నిజ జీవితంలో వచ్చే సవాళ్లను పరిష్కరించడానికి మరియు మెట్ లైఫ్‌తో వారి భవిష్యత్తు ను మెరుగుపరుచుకోవడానికి ఒక విభిన్నమైన అవకాశాన్ని ఇస్తుంది. ఆ వ్యక్తిగత హ్యాకతాన్ 2025 సంవత్సరం మార్చ్ 22-23 వరకు హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో జరగనుంది. ఇప్పటివరకు అయ్యిన 2,800 రిజిస్ట్రేషన్స్‌తో ఈ కార్యక్రమం ఫుల్ స్టాక్ ఇంజినీరింగ్, ఏఐ, డేటా ఇంజినీరింగ్, దెవ సెక్‌అప్స్, ఎస్‌డిఈటి, ఎగైల్ కోచింగ్ మరియు ఇతర ప్రత్యేక టెక్ విభాగాలలో నిపుణులు అయిన వారిని ఆహ్వానిస్తుంది . హ్యాక్ 4 జాబ్ లో ప్రపంచంలో ఉన్న వారు అందరూ పాల్గొనవచ్చు. అది ఇండియాలో హైదరాబాద్‌లో ఉన్న ఉద్యోగ అవకాశాలను అందిస్తుంది. పరిశ్రమలకు సంబంధించిన సవాళ్లకు తగ్గ పరిష్కారాలను అందించడానికి, అద్భుతమైన బహుమతులు అనగా టాప్ టెక్ గ్యాడ్జెట్లతో సహ చాలా వాటి కోసం పోటీ పడడానికి పాల్గొనేవారు బృందాలుగా పని చేస్తారు. కొంతమంది నేరుగా మెట్ లైఫ్ యొక్క గ్లోబల్ టెక్నాలజీ బృందం నుంచి నేరుగా 23 మార్చ్ న ఇంటర్వ్యూ అవకాశాలను పొందుతారు.

## హైదరాబాద్ సిద్ధంగా ఉండు అంటున్న క్యాంప్ జీప్



హైదరాబాద్: క్యాంప్ జీప్ హైదరాబాద్‌తో మీ నగరానికి జీప్ ఇండియా ఒక చక్కని ఆఫ్ రోడ్ సాహసోపేతమైన అనుభవాన్ని అందిస్తుంది. అది ఇంకేదీ ఇవ్వని అద్భుతమైన టెస్ట్ డ్రైవ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమం మార్చ్ 8th - 9th 2025 వరకు జిఎంఆర్ ఏరేనా, శంషాబాద్‌లో జరగనుంది. జీప్ ఔత్సాహికులకు, ప్రస్తుత జీప్ యజమానులకు మరియు నిర్దిష్ట వినియోగదారులకు ఇది ఒక బహుమతి. క్యాంప్ జీప్ వారి కొనుగోలు దారులకు ఎలాంటి ఇబ్బంది లేని ఒక సహసోపేతమైన అనుభవాన్ని అందించ డానికి డిజైన్ చేయబడింది. లెజెండరీ రాంగ్లర్, మెరిడియన్, గ్రాండ్ చెరోకీ మరియు కంపాస్ల చక్రాల వెనుకకు వెళ్లండి మరియు ధృవీకరించబడిన జీప్ జంబోరీ బోధకుల మార్గదర్శకత్వంలో నైపుణ్యంగా రూపొందించబడిన ఆఫ్-రోడ్ కోర్సును పూర్తి చెయ్యండి. ఈ ప్రపంచ స్థాయిలో గుర్తించబడ్డ కార్యక్రమం జీప్ తేడాని యాక్షన్ రూపంలో నిజంగా ఒక దెగ్గర పొందేలా చేస్తుంది మరియు అది లీనమయ్యే సెట్టింగ్‌లను అక్కడే అందిస్తుంది. హృదయాన్ని కదిలించే ఆఫ్-రోడ్ చర్యకు మించి, క్యాంప్ జీప్ పాల్గొనేవారికి మరియు వారి కుటుంబాలకు లీనమయ్యే బ్రాండ్ అనుభవాన్ని అందిస్తుంది. మీరు క్రింద సూచించిన వాటిని ఊహించవచ్చు.

# ఎయిర్ టెల్ పేమెంట్స్ బ్యాంక్ మహిళా దినోత్సవ వేడుక



హైదరాబాద్: సమగ్ర బ్యాంకింగ్‌తో అందుబాటులో ఉంటూ, భారతీయులకు సాధికారతను కల్పించేందుకు ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ కట్టుబడి ఉంది. అంతరాన్ని తగ్గించే మహిళా వ్యాపార కరస్పాండెంట్ల (బిజినెస్ కరస్పాండెంట్లు) అద్భుతమైన పనితో ఆర్థిక అందుబాటును విస్తరించడంలో మహిళలు పోషించే కీలక పాత్రను ఈ లక్ష్యంలో మహిళలే కేంద్రంగా ఉండగా, దేశవ్యాప్తంగా ఫైనాన్షియల్ ఇంక్లూషన్ ను ముందుకు తీసుకొని వెళడంలో వారి పాత్ర కీలకమని బ్యాంక్ నిర్ధారిస్తోంది.
ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, ముఖ్యంగా బ్యాంకింగ్, వెనుకబడిన వర్గాల మధ్య ఎయిర్ టెల్ పేమెంట్స్ బ్యాంక్ వేడుకగా ఆచరించుకుంటోంది.
రానున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కుని హైదరాబాద్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణకు చెందిన మహిళా బిజినెస్ కరస్పాండెంట్లను బ్యాంక్ సత్కరించింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు తొగర్ల హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో, తమ ప్రాంతంలోని వినియోగ దారులకు మెరుగైన సేవల పనితీరు కనబరిచిన, ఎక్కువ దూరం బ్యాంకింగ్ సేవలను తీసుకువెళ్లిన ఐదుగురు మహిళా బిజినెస్ కరస్పాండెంట్లు – దన్నిన వీణా కుమారి, ఆరెల్లి నవ్య, బొమ్మిడి కవిత, వేములపల్లి సౌజన్య మరియు దొంతుల దివ్య శ్రీ.లను బ్యాంక్ సత్కరించింది

## యాక్సిస్ ఏఎంపి ఈక్విటీ & హైబ్రిడ్ హెడ్‌గా నందిక్ మల్లిక్



ముంబై: యాక్సిస్ అసెట్ మేనేజ్ మెంట్ కంపెనీ తన ప్రతిపాదిత SIFల కోసం ఈక్విటీ & హైబ్రిడ్ హెడ్గా నందిక్ మల్లిక్‌ను ప్రతిపాదిత నియామ కాన్ని ప్రకటించినందుకు సంతోషి స్తోంది. నందిక్ రెండు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన అనుభవజ్ఞు డైన ఆర్థిక సేవల నిపుణుడు, యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా నోటిఫై చేయబడిన ప్రొడక్ట్ కేటగిరీ అంటే స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్ మెంట్ ఫండ్స్ స్పేస్లో గణనీయమైన సామర్థ్యాన్ని గుర్తిస్తుంది మరియు ఈ ఉద్భవిస్తున్న కేటగిరీలో యాక్సిస్ ఏఎంసి ప్రయత్నాలకు నందిక్ నాయకత్వం వహిస్తుంది. యాక్సిస్ ఏఎంసి ఎండి- సిఈఓ బి. గోప్ కుమార్ తన నియామకంపై వ్యాఖ్యానిస్తూ, "నందిక్ యొక్క వ్యూహాత్మక దృష్టి, ఆచరణాత్మక అనుభవం మరియు మార్కెట్ పరిజ్ఞానం యొక్క సమ్మేళనం SIFల స్థలంలో మా ఈక్విటీ మరియు హైబ్రిడ్ ఆఫర్ లను పెంచడంలో కీలకం కాగలదు. అతను డెరివేటివ్స్‌లో నిపుణుడు, మరియు మేము అతనిని బోర్డులోకి తీసుకున్నందుకు సంతోషిస్తున్నాము. ఈ నియామకం మా పెట్టుబడిదారులకు వినూత్న పరిష్కారాలను అందించడానికి మరియు గరిష్ట విలువను అందించడానికి మా అంకితభావాన్ని హైలైట్ చేస్తుంది. అన్నారు.


## డిస్‌ప్లే సెంటర్‌ను ప్రారంభించిన ఏషియన్ గ్రానిటో ఇండియా



హైదరాబాద్: టైల్స్, మార్బుల్స్ ,క్వార్ట్జ మరియు బాత్వేర్ సొల్యూషన్‌లతో సహా లగ్జరీ ఉపరితల ఉత్పత్తులలో ప్రముఖ బ్రాండ్ ఏషియన్ గ్రానిటో ఇండియా లిమిటెడ్ (AGL), హైదరాబాద్‌లో తన మెగా డిస్ప్లే షోరూమ్‌ను ప్రారంభిం చింది. టైల్స్, మార్బుల్స్, క్వార్ట్జ మరియు బాత్ వేర్ సొల్యూషన్స్‌లో AGL యొక్క అత్యుత్తమ వారసత్వాన్ని ప్రదర్శిస్తూ, ఈ మైలురాయి క్షణం చక్కదనం మరియు ఆవిష్కరణల ప్రపంచాన్ని ఒకే పైకప్పు క్రిందకు తెస్తుంది. ఈ సందర్భంగా ఏషియన్ గ్రానిటో ఇండియా లిమిటెడ్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కమలేష్ పటేల్ మాట్లాడుతూ, "నవీనత, నాణ్యత మరియు అనుకూలతకు ప్రసిద్ధి చెందిన సంస్థ బలమైన ప్రపంచ గుర్తింపును నిర్మించుకుంది. ఈ షోరూమ్ లీనమయ్యే విజువల్స్, ట్రెండ్ సెట్టింగ్ డిజైన్‌లు మరియు ఆధునిక షాపింగ్ అనుభవంతో టైల్ షాపింగ్ను పునర్నిర్వచిస్తుంది. ప్రీమియం టైల్స్, జివిటి సేకరణలు, స్లాబ్‌లు, ఇంజనీరింగ్ మార్బుల్, క్వార్ట్జ్, శానిటరీవేర్ మరియు కుళాయిలు-అన్నీ ఒకే పైకప్పు క్రింద ప్రదర్శించబడతాయి.

# ఇన్వెస్టర్లను ఆకర్షిస్తున్న ముమెంటం ఇండెక్స్ ఫండ్స్

ఫ్యాక్టర్ ఆధారిత ఇండెక్స్ ఫండ్స్‌పై ఆసక్తి పెరుగుతున్న కొద్దీ ముమెంటం ఇన్వెస్టింగ్ విధానం మరింతగా ప్రాచుర్యంలోకి వస్తోంది. మ్యుచువల్ ఫండ్స్ నుంచి పెరుగుతున్న డిమాండ్కి తగ్గట్లుగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ ఇప్పుడు 31 ఫ్యాక్టర్ ఆధారిత సూచీలను అందిస్తోంది.
ఫ్యాక్టర్ ఇన్వెస్టింగ్ అనేది ముమెంటం, తక్కువ ఒడిదుడుకులు, వేల్యూలాంటి నిలకడగా రాబడులను అందించే అంశాలపై ఆధారితమైనదిగా, చారిత్రకంగా రాబడులపై ప్రభావాలు చూపే నిర్దిష్ట ధోరణులున్న స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు వీలు కల్పిస్తుంది.
ఉదాహరణకు నిఫ్టీ మిడ్ క్యాప్ 150 ముమెంటం 50 ఇండెక్స్ అనేది నార్మలైజ్డ్ ముమెంటం స్కోరు Score) ఆధారంగా ఎంపిక చేయబడిన నిఫ్టీ మిడ్ క్యాప్ 150 సూచీలోని టాప్ 50 స్టాక్స్‌ను ట్రాక్ చేస్తుంది.
ముమెంటం ఇన్వెస్టింగ్‌కి పెరుగుతున్న ప్రాచుర్యానికి అనుగుణంగా ఉన్న ఫండ్స్‌లో టాటా నిఫ్టీ మిడ్ క్యాప్ 150 ముమెంటం 50 ఇండెక్స్ ఫండ్ కూడా ఒకటి. 2024లో డిజిటల్, డైరెక్ట్ మాధ్యమాల ద్వారా ఈ ఫండ్లోకి వచ్చే పెట్టుబడులు, 199 నగరాల నుంచి వార్షిక ప్రాతిపదికన మూడింతలై సుమారు రూ.500 కోట్లకు చేరుకున్నాయి.
2024లో ఢిల్లీలో పెట్టుబడులు సుమారు రూ.27 కోట్లకు పెరిగాయి . 2023లో నమోదైన దాదాపు రూ.1.25 కోట్లతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల. కొత్త PAN రిజిస్ట్రేషన్లు కేవలం 15గా




ఉండగా 169కి పెరిగాయి. కోల్‌కతా, బెంగళూరు, చెన్నైలో కూడా ఇదే తరహాలో పెట్టుబడులు రావడం, కొత్త ఇన్వెస్టర్లు చేరడం నమోదైంది.

## ఆక్సిలో ఫిన్‌సర్వ్ 'ఇంపాక్ట్ ఎక్స్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్'

AUXILO
The next level beckons

విద్యపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించిన ఎన్‌బిఎఫ్‌సి ఆక్సిలో ఫిన్‌సర్వ్, సమాజంలోని ఆర్థికంగా బలహీనమైన విభాగం (EWS)కి చెందిన విద్యార్థుల కోసం అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు నైపుణ్యాలను పెంచే కోర్సులకు వార్షిక విద్యా ఖర్చుకు నిధులు సమకూర్చే లక్ష్యంతో తమ విద్య-ఆధారిత స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ 'ఇంపాక్ట్ ఎక్స్'ను ప్రకటించింది. ఇంపాక్ట్ ఎక్స్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ప్రతి విద్యార్థికి రూ. 1,00,000 వరకు నిధులు సమకూరుస్తుంది. ఆక్సిలో ఫిన్‌సర్వ్ సీఈఓ మరియు ఎండి నీరజ్ సక్సేనా మాట్లాడుతూ, "ఏ దేశ అభివృద్ధికి అయినా విద్య ఒక నిర్మాణాత్మక అంశం. ఇంపాక్ట్ ఎక్స్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌తో, అర్హులైన విద్యార్థులు కోరుకున్న విద్యను సాధించడానికి మరియు వారి జీవితాలను మార్చడానికి తగిన అవకాశాలను నిర్మించడానికి మరియు వారికి సాధికారత కల్పించడానికి మేము ప్రయత్నిస్తున్నాము" అని అన్నారు.

## బి2బి కస్టమర్లకు అమేజాన్ బిజినెస్ భారీ ఆదాలు

amazon business

బెంగళూరు: మార్చి 3-11, 2025 వరకు అమలయ్యే 'ఆర్థిక సంవత్సరం సేల్ ముగింపు ను అమేజాన్ బిజినెస్ ప్రకటించింది. ఈ పరిమిత సమయం కార్యక్రమం గొప్ప డిస్కౌం ట్లతో పెండింగ్ కొనుగోళ్లను పూర్తి చేయడానికి బిజినెస్ కస్టమర్లకు సరైన అవకాశం అందిస్తోంది. బిజినెస్ ఈ సమయంలో డెల్ హెచ్పి, బోట్, జెబిఎల్, పిజియన్ మరియు ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్స్ నుండి ల్యాప్ టాప్స్, టాబ్లెట్స్, హెడ్ ఫోన్స్, ఆఫీస్ ఫర్నీచర్ మరియు కిచెన్ ఉపకరణాలు సహా విస్తృత శ్రేణి ఉత్పత్తులలో డీల్స్‌ను పొందవచ్చు. అమేజాన్ బిజినెస్ ఇండియా, డైరెక్టర్, మిత్రంజన్ భదూరీ, మాట్లాడుతూ "కీలకమైన బడ్జెటింగ్ సమయంలో తెలివైన సేకరణను అభ్యసించడానికి ఆర్థిక సంవత్సరం ముగింపు సేల్ వ్యాపారాలకు సామర్థ్యం కలిగిస్తుంది", అని అన్నారు. "శ్రేణి-నిర్దిష్టమైన డిస్కౌంట్లతో GST- ప్రారంభించబడిన ఆదాలను కలపడం ద్వారా, వ్యాపార అవసరాలలో పెట్టుబడి పెట్టే సమయంలో తమ ఖర్చును అనుకూలీకరించడానికి మేము సంస్థలకు వీలు కల్పిస్తున్నాం. ఈ విధానం అన్ని పరిమాణాల వ్యాపారాల కోసం వ్యూహాత్మకమైన సేకరణ భాగస్వామిగా మా నిబద్ధతను చూపిస్తోంది, ప్రతి కొనుగోలు పై ROIని ఎక్కువ చేయడంలో వాటికి సహాయపడుతోంది." అన్నారు.

# బిఎన్‌హెచ్‌ఎస్ మరియు జెఎస్ డబ్ల్యూ ఇప్పందం




ముంబై : బొంబాయి నేచురల్ హిస్టరీ సొసైటీ జెఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ సహకారంతో పట్టణ ప్రాంతాల్లో పావురాల ఆవిర్భావం ఆధారంగా రూపొందించిన 'మెర్సీ ఫీడింగ్- పావురాల ముప్పు' అనే డాక్యుమెంటరీని ప్రారంభించింది.
పట్టణ ప్రాంతాల్లో నీలి-బూడిద రంగు పావురాల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో వాటికి ఆహారం ఇవ్వడంతో పాటు వాటితో వచ్చే అనారోగ్య సమస్యలు పెరిగి కొందరు వాటిని టార్గెట్ చేసుకున్నారు. కబుటంరానకు పెద్ద ఎత్తున తినిపించి 'కరుణ దాణా' ఇస్తారు.
దీంతో పట్టణ ప్రాంతాల్లో పావురాల సంఖ్య గణనీయంగా పెరిగింది. పక్షులకు ఆహారం ఇవ్వడం దయగా అనిపించవచ్చు, కానీ అది తీవ్ర మైన పరిణామాలను కలిగి ఉంటుంది. పావురాలు స్థానిక జీవవైవిధ్యానికి ముప్పు కలిగిస్తున్నాయి మరియు బహిరంగ ప్రదేశాల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నాయి. పావురాలు ప్రపంచమంతటా వ్యాధులను వ్యాప్తి చేస్తాయి.
JSW ఫౌండేషన్ అధ్యక్షురాలు శ్రీమతి. ఈ సాయంత్రం బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీలో సంగీతా జిందాల్ ఈ చిత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమయంలో శ్రీ. ప్రవీణ్ సింగ్ పరదేశి, ఐఏఎస్(రిటైర్డ్), చైర్మన్, బిఎన్‌హెచ్‌ఎస్, శ్రీ. బిఎన్‌హెచ్‌ఎస్ డైరెక్టర్ కిషోర్ రిథే, గౌరవ కార్యదర్శి డాక్టర్ భరత్ భూషణ్ పాల్గొన్నారు.


## నెల్లూరు విద్యా సంస్థలకు థింక్ గ్యాస్ సిఎంజి ప్రోత్సాహకం



ప్రథమ్‌సంస్థ మరియు థింక్‌గ్యాస్ ఏకీకృత నగర గ్యాస్ పంపిణీ సంస్థ థింక్ గ్యాస్, 'ఆర్థిక మరియు పర్యావరణ అనుకూల రవాణా' అనే నేపథ్యంతో నెల్లూ రులో విద్యా సంస్థల సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించింది. పాఠశాల మరియు కళాశాల రవాణా కోసం కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (CNG)ని స్వీకరిం చడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన పెంచడం, డీజిల్-శక్తితో నడిచే వాహనాల నుండి స్వచ్ఛ ఇంధన ప్రత్యామా యాలకు మారడానికి సంస్థలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి డాక్టర్ ఆర్. బాలాజీ రావుబీ జిల్లా సైన్స్ అధికారి కరుణాకర్ రెడ్డిబీ డిప్యూటీ జిల్లా విద్యా అధికారి ఎస్. వి. నాయక్ మరియు మండల విద్యా అధికారి మురళీధర్ రావు వంటి ప్రముఖులతో పాటుగా ఎస్‌ఎంఎల్ ఇసుజు లిమిటెడ్, అశోక్ లేలాండ్ మరియు టాటా మోటర్స్ నుండి ప్రాంతీయ డిఈఎం భాగస్వాములు కూడా పాల్గొన్నారు

# ఫ్రంట్ లైన్ కార్మికులను సత్కరించిన కేంద్ర విద్యుత్ అథారిటీ

టాటా పవర్ ఢిల్లీ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్ సహకారంతో విద్యుత్ మంత్రిత్వ శాఖ పరిధిలోని చట్టబద్ధమైన సంస్థ అయిన సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (CEA) ఈరోజు న్యూఢిల్లీలో ఐదవ ఎడిషన్ 'లైన్ మ్యాన్ దివస్'ను విజయవంతంగా నిర్వహించింది. భారతదేశ విద్యుత్ రంగానికి వెన్నుముక వంటి లైన్మ్యాన్ మరియు గ్రౌండ్ మెయింటెనెన్స్ సిబ్బంది యొక్క అమూల్యమైన సహకారాన్ని గుర్తించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.
భారతదేశం అంతటా 45 కి పైగా రాష్ట్ర మరియు ప్రైవేట్ విద్యుత్ పంపిణీ, ఉత్పత్తి మరియు ప్రసార సంస్థల నుండి 180 మందికి పైగా లైన్ మెన్ లు నిరంతరాయ విద్యుత్ సరఫరాను నిర్వహించడంలో అనుభవాలు, సవాళ్లు మరియు కీలక క్షణాలను పంచుకోవడానికి కలిసి వచ్చారు. అదనంగా, ఈ కార్యక్రమం ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, ఉత్తమ భద్రతా పద్ధతులను చర్చించడానికి మరియు పాల్గొనేవారిలో సమిష్టి అభ్యాసాన్ని పెంపొందించడానికి కీలకమైన వేదికగా పనిచేసింది
ఈ సందర్భంగా, విద్యుత్ & గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ తన వీడియో సందేశంలో, "అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలు, అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలు మరియు శక్తివంతమైన సమాజాలకు జీవనాడి, నమ్మకమైన విద్యుత్ లభ్యత. కనిపించని హీరోలు, లైన్మెన్లు.
వాతావరణం, విపత్తులు లేదా ప్రతికూలత ఎలాంటి సవాలును అయినా అధిగమించి నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను నిర్ధారించడానికి అవిశ్రాంతంగా వీరు కృషి చేస్తారు. మార్చి 4న లైన్‌మన్ దివస్ వారి అచంచలమైన అంకితభావాన్ని వేడుక




జరుపుకుంటుంది. ఇంధన రంగంలో భద్రత, సహకారం మరియు ఆవిష్కరణలను పెంపొందిస్తుంది. ముఖ్యంగా జాతీయ భద్రతా వారంలో భాగంగా వారి కీలక పాత్రను గుర్తించి, గౌరవించడానికి అంకితమైన రోజుగా దీనిని నిర్వహించటం , వారి భద్రత మరియు శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది" అని నొక్కి చెప్పారు.

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌బీ ప్రాజెక్ట్

## హవాయి అనుభవి కళ్యాణ్ కేంద్రం ప్రారంభం




భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, నేడు అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్- అకౌంట్స్ అండ్ ఎయిర్ వెటరన్స్ మరియు, సీఎస్సీ అకాడమీ ద్వారా భారత వైమానిక దళంతో ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. ప్రాజెక్ట్ హవాయి అనుభవి కళ్యాణ్ కేంద్రం – ద్వారా సేవలందించిన వారికి సేవ చేసేందుకు ఈ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రక్షణ శాఖ నుంచి పింఛను అందుకుంటున్న వారు, నిపుణులు, వారి కుటుంబాలకు మద్దతును, సేవలు అందించేలా ప్రాజెక్ట్ హెచ్ఏకెకె ను రూపొందించారు. ప్రారంభంలో, వైమానిక దళ యూనిట్లలో 25 కేంద్రాలను ప్రతిపాదించారు. వీటిలో న్యూఢిల్లీ, బెంగళూరు, గుర్గావ్, పుణె, సికింద్రాబాద్, గౌహతి, జోధ్పూర్ మరియు చండీగఢ్ ఉన్నాయి. ఈ ఒప్పందంపై సంతకం చేసిన సమయంలో హాజరైన ప్రముఖులలో ఎయిర్ మార్షల్ పీకే ఘోష్ ఏవీఎస్ ఎం- ఎయిర్ ఆఫీసర్ ఇన్ ఛార్జ్ అడ్మినిస్ట్రేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గ్రూప్ హెడ్ స్మితా భగత్, సీఎస్సీ అకాడమీ చైర్మన్ సంజయ్ రాకేష్తో పాటు భారత వైమానిక దళం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సీఎస్సీ ఇ-గవర్నెన్స్కు చెందిన సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ ఒప్పందంపై హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మరియు ఆల్టర్నేట్ బ్యాంకింగ్ ఛానల్స్ అండ్ పార్టనర్ షిప్స్ బిజినెస్ హెడ్ సత్యేన్ మోదీ, ఎయిర్ వైస్ మార్షల్ ఉపదేశ్ శర్మ వీఎస్ ఎం- అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ (అకౌంట్స్ అండ్ ఎయిర్ వెటరన్స్) మరియు సీఎస్సీ అకాడమీ సీఈఓ ప్రవీణ్ చందేకర్ సంతకం చేశారు.




# మహిళా పెట్టుబడిదారుల కోసం

### ఫోన్ పే వెల్త్ మ్యూచువల్ ఫండ్

ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ఫోన్ పే వెల్త్ దాని ప్లాట్ ఫామ్లో వారి పెరుగుతున్న నిబద్ధత మరియు సహకారం మొత్తాలతో పాటు మ్యూచువల్ ఫండ్లలో మహిళల భాగస్వామ్యంలో స్థిరమైన పెరుగుదలను హైలైట్ చేస్తుంది. PhonePe వెల్త్ జనవరి 1, 2024 నుండి డిసెంబర్ 31, 2024 వరకు 1 లక్ష మంది మహిళా పెట్టుబడిదారుల పెట్టుబడి విధానాలను విశ్లేషించింది మరియు మహిళలు తమ ఆర్థిక భవిష్యత్తును భద్రపరిచే దిశగా అడుగులు వేస్తూ వ్యూహాత్మకంగా మరియు గణనీయమైన పెట్టుబడులు పెడుతున్నారని డేటా హైలైట్ చేస్తుంది. "మహిళా పెట్టుబడిదారుల భాగస్వామ్యాన్ని మరియు ఆర్థిక రంగంలో వారి అభివృద్ధి చెందుతున్న పాత్రను మేము గుర్తించాము" అని షేర్.మార్కెట్ (ఫోన్‌పే వెల్త్) ఇన్వెస్ట్మెంట్ ప్రొడక్ట్ హెడ్ నీలేష్ డి నాయక్ అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు, "మహిళా ఇన్వెస్టర్లు పాల్గొంటు న్నారు మరియు చురుగ్గా పెట్టుబడి పెడుతున్నారు అని మా డేటా చూపిస్తుంది. ఈ రోజు, మహిళా పెట్టుబడిదారులు ఆర్థికంగా అవగాహన కలిగి ఉన్నారని మరియు స్వతంత్రంగా ఉన్నారని, వారి పోర్ట్‌ఫోలియోలను వైవిధ్యభరి తంగా మారుస్తారని మరియు దీర్ఘకాలిక దృష్టితో పెట్టుబడి పెట్టడం మరియు మహిళలు ఆర్థికంగా సంప్రదాయ వాదులు అనే భావన గతానికి సంబంధించినదని మేము నమ్ముతున్నామన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

మల్కాజిగిరి సర్కిల్-28, కొటేషన్ నోటీసు

నిట్ నెం.18/EE-28/SBZ/GHMC/2024-25, తేది: 05-03-2025

**పని పేరు:** చెత్త సేకరించేవాడు, ఆపరేటర్, ఒక సరస్సు నుండి మరొక సరస్సుకు మార్చడం **క్వాంటిటీ: గంట/నెల/ఒక్కొక్కటి. బిడ్స్ సమర్పించుటకు ప్రారంభ తేది మరియు సమయం** : 06-03-2025 ఉ॥ 11.30 గం॥లకు. **బిడ్స్‌సమర్పించుటకు చివరి తేది మరియు సమయం:** 10-03-2025 ఉ॥ 11.30 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్: 9154796465, 7331189186. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ - 28
GHMC


DIPR.RO.No.11025-PP/CL/Advt/1/2024-25 , Dt: 06-03-2025

**తెలంగాణ ప్రభుత్వం**
జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు దివ్యాంగుల & వయోవృద్ధుల శాఖ,
హైదరాబాద్ కలెక్టరేట్, లక్డికాపూల్, హైదరాబాద్

**ప్రకటన**

లేఖ నెం. 2768/ICPS/2022 తేది: 05-03-2025

1. పిల్లలను హైదరాబాద్-38లోని యూసుఫ్‌గూడలోని సారధి స్టూడియోస్‌తో పాటు, H.No.8-3-222లో ఉన్న ప్రత్యేక దత్తత ఏజెన్సీ కస్టడీలో ఉంచుతారు. 2. పిల్లల



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Name:Zareena Begum | Name:Tayyaba Begum | Name:Tripura | Name:Shurya | Name:Pravalika | Name:Yogi | Name:Samuel |
| Dob:05-03-2024 | Dob:05-05-2019 | Dob: 24-02-2025 | Dob:17-11-24 | Dob:15-01-2023 | Dob:26-08-2019 | Dob:3 years (01-02-2022) |
| | | | Room No. 3 | Room No. 2 | Room No. 09 | Room No. 05 |

ఫోటోగ్రాఫ్ (07). 3. జీవసంబంధమైన తల్లిదండ్రులు ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోపు పైన పేర్కొన్న పిల్లలను క్లెయిమ్ చేయడానికి రుజువుతో క్రింద సంతకం చేసిన వ్యక్తిని సంప్రదించవచ్చు, లేకుంటే ఆ బిడ్డను విడిచిపెట్టబడిన వ్యక్తిగా ప్రకటిస్తారు మరియు ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం దత్తత కోసం ఇస్తారు.

సం/- జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, వికలాంగుల & వయోవృద్ధుల సంక్షేమ శాఖ, హైదరాబాద్

DIPR.RO.No.11044-DP/CL/Advt/1/2022-23, Dt : 06-03-2025

# తడిసి మోపెడవుతోంది

### అక్రమ వలసదారుల బహిష్కరణకు యుద్ధ విమానాలు నిలిపివేత

వాషింగ్టన్: అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్.. వారిని ప్రత్యేక విమానాల్లో స్వదేశాలకు పంపుతున్నారు. సైనిక విమానాల్లో వారిని తరలిస్తుండటంతో అగ్ర రాజ్యానికి ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి. ఈ భారీ ఖర్చులను గమనించిన అధికారులు.. రాబోయే రోజుల్లో యుద్ధ విమానాలను పంపించడానికి నిరాసక్తత వ్యక్తం చేస్తున్నారని అమెరికా మీడియా సంస్థల్లో కథనాలు వెలువడ్డాయి. ఈ బహిష్కరణ ఆపరేషన్‌లో యుద్ధ విమానాలు ఉపయోగించడం అత్యంత ఖరీదుతో కూడుకున్నదని ట్రంప్ యంత్రాంగం భావిస్తున్నట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. డిపోర్టేషన్ కోసం ప్రస్తుతం ఎలాంటి విమానాలు షెడ్యూల్ చేయలేదని రక్షణశాఖ అధికారులు తెలిపారు. మార్చి ఒకటికే ఒక విమానం షెడ్యూల్ అయిందని వెల్లడించారు. ప్రస్తుతం ఈ తరలింపునకు ఇచ్చిన విరామం పొడిగించవచ్చని లేక శాశ్వతంగా చేయొచ్చని చెప్పారు. బహిష్కరణ ఆపరేషన్లో భాగంగా ఇటీవల గ్వాటెమాలా, పెరూ, హొండూరస్ తదితర దేశాలకు అమెరికా వందల మంది అక్రమ వలసదారులను తరలించింది. గ్వాటెమాలాకు పంపించేందుకు ఒక్కో వ్యక్తికి 4,675 డాలర్లు ఖర్చయినట్లు అంచనా. సాధారణ టికెట్ 853 డాలర్లతో పోలిస్తే ఐదు రెట్లు ఎక్కువ. ఇక ఐసీఈ ఛార్టర్డ్ విమానాల కన్నా సైనిక విమానాలే ఖరీదైనవి. ఈ ఛార్టర్డ్ విమానాలపై గంటకు 17,000 డాలర్లు చొప్పున ఒక్కొక్కరిపై 630 డాలర్ల వ్యయం అవుతుంది. అదే సీ-17 అయితే గంటకు 28,500 డాలర్ల వ్యయం పడుతుంది. ఈ లెక్కలు మొత్తం అమెరికా నుంచి గ్వాటెమాలకు మాత్రమే. అదే భారత్ వరకు అయితే వ్యయం భారీగా పెరిగిపోతోంది. కమర్షియల్ విమానాల మాదిరిగా కాకుండా సైనిక విమానాలు భిన్నమైన మార్గాల్లో వెళ్తుంటాయి. ఇతర దేశాల్లో గగనతల నిబంధనలు, మిలిటరీ బేస్లో ఇంధనం నింపుకోవడం ఇతరత్రా కారణాలతో వీటి ప్రయాణ మార్గాలు వేర్వేరుగా ఉంటాయి. అందుకే, భారత వలసదారుల విమానం అమెరికా నుంచి బయల్దేరిన తొలి విమానం దాదాపు 43 గంటల తర్వాత అమృత్ సర్‌లో దిగింది. ఈ గణాంకాలను బట్టి విమానం తిరుగు ప్రయాణాన్ని కూడా కలుపుకుంటే.. వలస దారుల తరలింపునకు మొత్తంగా 1 మిలియన్ డాలర్ల పైనే ఖర్చు అయినట్లు సదరు కథనాలు వివరించాయి. అంటే, ఒక్కో వలసదారుడిపై 10వేల డాలర్లకు (రూ.8.74 లక్షలు) పైనే అమెరికా వెచ్చించినట్లయ్యింది. భారత వలసదారులను అమెరికా ఇప్పటికి పలు విమానాల్లో తరలించింది.



# ఎగుమతి మార్కెట్లపై ప్రత్యేక దృష్టి

- సేంద్రీయ ఉత్పత్తులను ప్రోత్సాహం
- లావాదేవీలను సులభతరం చేయడానికి రూపే కెసిసి కార్డ్
- సహకార రంగ కార్యకలాపాలను విస్తరించేందుకు అగ్రిస్టాక్ వాడండని సూచన
- ప్రపంచ సహకార సంస్థలతో భాగస్వామ్యం అవసరమని వ్యాఖ్యలు
- జాతీయ సహకార విధానం 2025 ముసాయిదా ఇది 'సహకార్ సే సమృద్ధి' కి దృష్టి
- భారతదేశ సహకార రంగాన్ని విస్తరించేందుకు అన్నిరకాల చర్యలు
- పాఠశాలలు మరియు విద్యాసంస్థల్లో సహకార కోర్సులను ప్రవేశపెట్టాలని ప్రతిపాదన
- సహకార సంస్థల స్థితిగతులప పై ప్రధాన మంత్రి మోడీ సమీక్ష



న్యూఢిల్లీ: మహిళలు మరియు యువతకు ప్రాధాన్యతనిస్తూనే, గ్రామీణ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడంపై జాతీయ సహకార విధానం దృష్టి సారిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. సహకార రంగం పురోగతిపై సమీక్షించేందుకు 7 ఎల్‌కెఎమ్‌ల వద్ద ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ, "సహకార్ సే సమృద్ధి"ని ప్రోత్సహించడం, ఈ రంగంలో సాంకేతిక పురోగమనాల ద్వారా పరివర్తన తీసుకురావడం, యువత మరియు మహిళల భాగస్వామ్యాన్ని సహకార సంఘాలలో పెంచే ప్రణాళికలు మరియు సహకార మంత్రిత్వ శాఖ యొక్క వివిధ కార్యక్రమాలపై చర్చలు జరిగాయి.

భారతదేశ సహకార రంగాన్ని విస్తరించేందుకు ప్రపంచ సహకార సంస్థలతో భాగస్వామ్యాల అవసరాన్ని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు మరియు సహకార సంస్థల ద్వారా సేంద్రీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని నొక్కి చెప్పారు. ఎగుమతి మార్కెట్లపై దృష్టి సారించాలని, వ్యవసాయ పద్ధతులను మెరుగుపరిచేందుకు సహకార సంఘాల ద్వారా భూసార పరీక్ష నమూనాను అభివృద్ధి చేయాలని సూచించారు. ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడానికి రూపే KCC కార్డ్‌తో UPIని అనుసంధానం చేయడం యొక్క ప్రాముఖ్యతను ప్రధాన మంత్రి హైలైట్ చేశారు మరియు సహకార సంస్థల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

పారదర్శకతను నిర్ధారించడానికి సహకార సంస్థల ఆస్తులను డాక్యుమెంట్ చేయడం యొక్క ప్రాముఖ్యతను కూడా ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. సహకార వ్యవసాయాన్ని మరింత స్థిరమైన వ్యవసాయ నమూనాగా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. సహకార రంగంలో వ్యవసాయం మరియు సంబంధిత కార్యకలాపాలను విస్తరించేందుకు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (అగ్రిస్టాక్)ను ఉపయోగించాలని, రైతులకు మెరుగైన సేవలను అందించాలని ఆయన సిఫార్సు చేశారు.

విద్య విషయంలో, పాఠశాలలు, కళాశాలలు మరియు IIMలలో సహకార కోర్సులను ప్రవేశపెట్టాలని, అలాగే భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా విజయవంతమైన సహకార సంస్థలను ప్రోత్సహించాలని ప్రధాన మంత్రి ప్రతిపాదించారు. యువ గ్రాడ్యుయేట్లు సహకారం అందించడానికి ప్రోత్సహించాలని, సహకార సంస్థలు వారి పనితీరు ఆధారంగా ర్యాంక్‌లను అందించాలని, తద్వారా పోటీ మరియు వృద్ధిని ఏకకాలంలో ప్రోత్సహించాలని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో ప్రధానమంత్రికి జాతీయ సహకార విధానం మరియు గత మూడున్నరేళ్లలో సహకార మంత్రిత్వ శాఖ సాధించిన కీలక విజయాల గురించి వివరిస్తూ 'సహకార్ సే సమృద్ధి' దార్శనికతను గ్రహించి, మంత్రిత్వ శాఖ విస్తృతమైన సంప్రదింపుల ప్రక్రియ ద్వారా జాతీయ సహకార విధానం 2025 యొక్క ముసాయిదాను రూపొందించింది. మహిళలు మరియు యువతకు ప్రాధాన్యతనిస్తూ గ్రామీణ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడంపై దృష్టి సారించి, సహకార రంగం యొక్క క్రమబద్ధమైన మరియు సమగ్రమైన అభివృద్ధిని సులభతరం చేయడం జాతీయ సహకార విధానం 2025 విధానం యొక్క లక్ష్యం.

ఇది సహకార ఆధారిత ఆర్థిక నమూనాను ప్రోత్సహించడం మరియు బలమైన చట్టపరమైన మరియు సంస్థాగత ఫ్రేమ్ వర్క్ ను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇంకా, ఈ విధానం సహకార సంఘాల అట్టడుగు ప్రభావాన్ని మరింతగా పెంచడానికి ప్రయత్నిస్తుంది మరియు దేశం సమగ్ర అభివృద్ధికి సహకార రంగం యొక్క సహకారాన్ని గణనీయంగా పెంచుతుందన్నారు.

మంత్రిత్వ శాఖ ప్రారంభమైనప్పటి నుండి, సహకార ఉద్యమాన్ని ప్రోత్సహించడానికి మరియు బలోపేతం చేయడానికి ఏడు కీలక రంగాలలో 60 కార్యక్రమాలను చేపట్టింది. ఈ కార్యక్రమాలలో నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్ మరియు కంప్యూటరైజేషన్ ప్రాజెక్ట్ ద్వారా సహకార సంస్థల డిజిటలైజేషన్, అలాగే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల బలోపేతం కూడా ఉన్నాయి. అదనంగా, సహకార చక్కెర కర్మాగారాల సామర్థ్యం మరియు స్థిరత్వాన్ని పెంపొందించడంపై మంత్రిత్వ శాఖ దృష్టి సారించిందన్నారు. .

భారత ప్రభుత్వం PACS స్థాయిలో 10 కంటే ఎక్కువ మంత్రిత్వ శాఖల నుండి 15కి పైగా పథకాలను ఏకీకృతం చేస్తూ "మొత్తం ప్రభుత్వ విధానం" ద్వారా సహకార సంఘాల కోసం వివిధ పథకాలను అమలు చేసింది. ఫలితంగా, సహకార వ్యాపారాలలో వైవిధ్యం, అదనపు ఆదాయం, సహకార సంఘాలకు అవకాశాలు పెరిగాయి మరియు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ సహకార సంఘాల ఏర్పాటుకు వార్షిక లక్ష్యాలను కూడా నిర్దేశించుకున్నారు.

సహకార విద్య, శిక్షణ మరియు పరిశోధనలను ప్రోత్సహించడానికి మరియు నైపుణ్యం కలిగిన నిపుణులను అందించడానికి, ఐఆరెంఏ ఆనందు "త్రిభువన్ కోఆపరేటివ్ యూనివర్శిటీ"గా మార్చడానికి మరియు దానిని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా మార్చడానికి ఒక బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టబడిందని ప్రధాని వివరించారు.

## అధికారంలో కొనసాగడానికే ట్రూడో సుంకాల సాకు

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఫోన్‌లో మాటామంతి



వాషింగ్టన్ : అమెరికా, కెనడాల మధ్య సుంకాల వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో లు ఫోన్ లో మాట్లాడుకున్నారు. దాదాపు 50 నిమిషాలు జరిగిన ఈ సంభాషణలో ఫెంటనిల్ డ్రగ్ అక్రమ రవాణా, సుంకాలు వంటి పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా వెల్లడించారు. అమెరికాతో సుంకాల విధానాన్ని ట్రూడో అధికారంలో కొనసాగడానికి వినియోగించుకుంటున్నారని ఆయన ఈ సందర్భంగా ఆరోపించారు. 'కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోతో టారిఫ్‌ల విషయంపై మాట్లాడాను. మెక్సికో సరిహద్దుల గుండా అక్రమంగా వస్తున్న ఫెంటనిల్ డ్రగ్ కారణంగా అనేకమంది మరణించారు. ఈ విషయాన్ని నేను ట్రూడోకు వివరించాను. దాన్ని అడ్డుకుంటున్నామనే ఆయన వాదనలను కొట్టిపారేశాను. ఇక, కెనడా ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలుసుకోవాలని ఆసక్తి కనబరిచినా.. ట్రూడో ఆ విషయం చెప్పలేదు. అధికారంలో కొనసాగేందుకు సుంకాల వివాదాన్ని వినియోగించుకుంటున్నారని అర్థమైంది' అని ట్రంప్ రాసుకొచ్చారు.

**ఇదే మీకు చివరి అవకాశం.. హమాస్ కు ట్రంప్ వార్నింగ్**

అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించే ఆర్డర్లపై డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. అంతేకాకుండా వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయడంలో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా చేరాలని ట్రూడోకు చురకలు అంటించారు. ఈ సుంకాల విధింపును నెల రోజుల పాటు నిలిపివేయగా.. తాజాగా మార్చి 4 నుంచి ఇవి అమల్లోకి వచ్చాయి. దీనికి ప్రతిగా ట్రూడో సైతం ప్రతీకార సుంకాలు ప్రకటించారు. అమెరికా నుంచి దిగుమతయ్యే 107 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధించారు. ఈ క్రమంలో ఇరువురి నేతలు ఫోన్‌లో మాట్లాడుకోవడం గమనార్హం. మరోవైపు.. లిబరల్ పార్టీ నాయకత్వానికి, ప్రధాని పదవికి రాజీనామా చేస్తానని ట్రూడో ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్న తర్వాత బాధ్యతల నుంచి వైదొలుగుతానని ఆయన చెప్పారు.

**ఉక్రెయిన్‌కు ఇంటెలిజెన్స్ సాయం నిలిపివేత..**

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో వివాదం అనంతరం ఆ దేశానికి అమెరికా నుంచి అందే సాయాన్నిట్రంప్ తగ్గిస్తూ వస్తున్నారు. తాజాగా రష్యా భూభాగంలో ఎలా డ్రోన్ దాడులు నిర్వహించవచ్చో తెలిపే కీలక డేటాను నిలిపివేసేందుకు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని అగ్ర రాజ్యానికి చెందిన అధికారులు ఓ వార్తా సంస్థతో వెల్లడించారు. ఇటీవల ఉక్రెయిన్కు అందించే మిలిటరీ సాయాన్ని నిలిపివేసిన సంగతి తెలిసిందే.

## ట్రంప్ ఫైనల్ వార్నింగ్‌ను పట్టించుకోని హమాస్

గాజా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్చే సిన ఫైనల్ వార్నింగ్ను హమాస్ పెడచెవిన పెట్టింది. గాజాలో శాశ్వత కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పుడే మిగిలిన బందీలను విడుదల చేస్తామని వెల్లడించింది. ఈ సందర్భంగా ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చర్యలపై విమర్శలు చేసింది. జనవరిలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నుంచి వారిద్దరు వెనక్కి తగ్గేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. రెండవ దశపై చర్చలు జరపాలంది. తాము విడుదల చేస్తోన్న బందీలకు బదులుగా ఎక్కువ సంఖ్యలో పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాలని, గాజా నుంచి ఇజ్రాయెల్ వెనక్కి వెళ్లిపోవాలని డిమాండ్ చేసింది. చర్చలే బందీలను విడిపించుకోవడానికి ఉత్తమమైన మార్గమని వ్యాఖ్యానించింది. హమాస్కు ట్రంప్ తాజాగా హెచ్చరిక చేసిన సంగతి తెలిసిందే. ఆ సంస్థ చెరలో ఉన్న మిగిలిన బందీలను విడుదల చేయకుంటే గాజాను మరింత నాశనం చేస్తానని బెదిరించారు. "మీ వద్ద బందీలుగా ఉన్న వారందరినీ వెంటనే విడుదల చేయాలి. మరణించిన వారి మృతదేహాలను తిరిగివ్వాలి. లేకుంటే తగిన ఫలితాన్ని అనుభవిస్తారు. అందుకు ఇజ్రాయెల్కు కావాల్సిన ప్రతిదాన్ని పంపుతాను. నేను చెప్పినట్లు చేయకపోతే హమాస్కు చెందిన ఒక్క వ్యక్తి కూడా సురక్షితంగా ఉండడు. మీ చెరలో బందీలుగా ఉండి ఇటీవల విడుదలైన వారిని నేను కలిశాను. ఇదే మీకు చివరి హెచ్చరిక. గాజా ప్రజల కోసం అందమైన భవిష్యత్తు వేచి చూస్తోంది. మీరు ఆ ప్రాంతాన్ని విడిచిపెట్టండి" అని ట్రంప్ రాసుకొచ్చారు.

# హమాస్‌కు ట్రంప్ చివరి వార్నింగ్

- వెంటనే బందీలను విడుదల చేయాలని హెచ్చరిక
- లేదంటే అంతు చూస్తానని వెల్లడి



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. హమాస్‌కు మరోసారి తీవ్ర వార్నింగ్ ఇచ్చారు. బందీలను వెంటనే విడుదల చేయాలని.. లేదంటే అంతు చూస్తానంటూ చివరి హెచ్చరిక జారీ చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా వార్నింగ్ ఇచ్చారు.

బందీలుగా ఉన్న వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా మరణించిన వారి మృతదేహాలను కూడా తిరిగివ్వాలని కోరారు. లేకుంటే తగిన ఫలితం అనుభవిస్తారని తెలిపారు. తాను చెప్పినట్లు వినకపోతే హమాస్‌లో ఏ ఒక్కరూ సురక్షితంగా ఉండరని పేర్కొన్నారు.

ఇటీవల విడుదలైన బందీలతో మాట్లాడినట్లు చెప్పారు. గాజా ప్రజల కోసం మంచి భవిష్యత్ ఉంది.. త్వరగా ఆ ప్రాంతాన్ని విడిచిపెట్టాలని ట్రంప్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.

ఇప్పటికే ట్రంప్ పలుమార్లు హమాస్‌ను ట్రంప్ హెచ్చరించారు. ఫలానా టైమ్‌కి విడుదల చేయకపోతే.. ఆ తర్వాత ఏం జరుగుతుందో తనకే తెలియదని ఇటీవల ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. కానీ హమాస్ ఏ మాత్రం పట్టించుకోలేదు. ఒప్పందం ప్రకారమే బందీలను విడుదల చేసింది. అయితే తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు.. అమెరికాలో పర్యటిస్తున్నారు. తాజా పరిణామాలపై చర్చించారు. అనంతరం గాజాను స్వాధీనం చేసుకుని పునర్ నిర్మిస్తామని మరోసారి ట్రంప్ ప్రకటించారు. పాలస్తీనియన్లు.. ఈజిప్ట్, జోర్డాన్ వెళ్లి ఉండొచ్చని ట్రంప్ సూచించారు. కానీ ఈ ప్రకటనను అరబ్ దేశాలు ఖండించాయి.

ఇదిలా ఉంటే మరోవైపు హమాస్తో వైట్‌హౌస్ రహస్యంగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అమెరికన్ బందీలను విడుదల చేయాలని హమాస్‌ను అమెరికా అధికారులు కోరినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

1997లో హమాస్‌ను ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. అప్పటి నుంచి హమాస్‌తో ఎలాంటి సంబంధాలు పెట్టుకోలేదు. అయితే 2023, అక్టోబర్ 7న హమాస్.. ఇజ్రాయెల్‌పై దాడి చేసి దాదాపు 250 మందిని బందీలుగా తీసుకెళ్లిపోయింది.

అప్పటి నుంచి హమాస్ చెరలోనే మగ్గుతున్నారు. ఇటీవల ఈజిప్ట్, ఖతార్ మధ్యవర్తిత్వంతో కొందరు బందీలను హమాస్ విడుదల చేసింది. అలాగే ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. అయితే ఇంకా ఇజ్రాయెల్, విదేశీ బందీలు హమాస్ చెరలోనే ఉన్నారు. అయితే వారిని విడిపించేందుకు నేరుగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతినిధి ఆడమ్ బోహ్లర్.. నేరుగా హమాస్‌తో చర్చలు జరిపి.. బందీలను విడుదల చేయాలని కోరారు.

ప్రస్తుతం హమాస్ చెరలో 59 మంది బందీలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ బందీల్లో 5 మంది అమెరికన్లు ఉన్నట్లుగా తెలుస్తోంది. మరికొంత మంది బందీలు చనిపోయారు. అయితే వారి విడుదల కోసం వైట్ హౌస్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్.. ఖతార్ ప్రధాన మంత్రిని కలవాలని అనుకున్నారు. కాల్పుల విరమణ గురించి చర్చించాలని భావించారు. కానీ అందుకు హమాస్ ఆసక్తి చూపించలేదని తెలుస్తోంది. దీంతో స్టీవ్ విట్కాఫ్ తన పర్యటనను రద్దు చేసుకున్నారు.


హమాస్-ఇజ్రాయెల్ మధ్య తొలి విడత కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం ఖైదీ-బందీల మార్పిడి జరిగింది. ఈ ఒప్పందం గత శనివారంతో ముగిసింది. మరో దఫా ఒప్పందం జరగాల్సి ఉంది.

కానీ దీనిపై అనిశ్చితి నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే మరోసారి అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. హమాస్‌ను తీవ్రంగా హెచ్చరించారు. బందీలను విడుదల చేయకపోతే అంతు చూస్తానని వార్నింగ్ ఇచ్చారు. అంతేకాకుండా గాజాను స్వాధీనం చేసుకుంటామని.. పాలస్తీనియన్లు.. గాజాను విడిచి పెట్టాలని కూడా ట్రంప్ హెచ్చరించారు.

ఇంకోవైపు ఇజ్రాయెల్ కూడా మరోసారి యుద్ధానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# మణిశంకర్ అయ్యర్ బీజేపీ కోవర్టు

### రాజీవ్‌గాంధీపై వ్యక్తిగత విమర్శలు అంటూ కాంగ్రెస్ ఫైర్



న్యూఢిల్లీ: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీపై సొంత పార్టీ నేత, మాజీ కేంద్రమంత్రి మణిశంకర్ అయ్యర్ వ్యక్తిగత విమర్శలకు దిగారు. రాజీవ్ గాంధీ రెండు సార్లు చదువులో ఫెయిల్యూర్ అయ్యారని.. అయినా కూడా ఆయన ప్రధానమంత్రి కావడం ఆశ్చర్యం కలిగించిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంటర్వ్యూలో తాజాగా చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. బీజేపీ అస్త్రంగా మార్చుకుంది.

**మణిశంకర్ ఏమన్నారంటే..**

రాజీవ్గాంధీ కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యషించేటప్పుడు రెండు సార్లు విఫలం చెందారని తెలిపారు. యూనివర్సిటీ ఇమేజ్ ను నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఉత్తీర్ణులవుతారని.. కానీ కేంబ్రిడ్జ్లోనూ... లండన్‌లోని ఇంపీరియల్ కాలేజీలోనూ రెండు చోట్ల రాజీవ్ గాంధీ ఫెయిల్యూర్ అయ్యారన్నారు. అలాంటి వ్యక్తి.. దేశానికి ప్రధానమంత్రి అయినప్పుడు తాను చాలా ఆశ్చర్యపోయానని మణిశంకర్ అయ్యర్ పేర్కొన్నారు.

ప్రస్తుతం మణిశంకర్ అయ్యర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. బీజేపీ కోవర్టుగా మారి వ్యక్తిగత విమర్శలకు దిగారని కాంగ్రెస్ ధ్వజమెత్తింది. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ అయ్యర్ మండిపడ్డారు. అయినా చదువులో వైఫల్యం చెందడం పెద్ద విషయం కాదని... ఉత్తమ వ్యక్తులు కూడా కొన్నిసార్లు విఫలమయ్యారని చెప్పుకొచ్చారు. రాజీవ్.. చదువులో విఫలం అయి ఉండొచ్చు... కానీ రాజకీయాల్లో విఫలం కాలేదు కదా? అని ప్రశ్నించారు.

రాజకీయాల్లో రాజీవ్‌గాంధీ విజయవంతమయ్యారని తారిఖ్ అన్వర్ అయ్యర్ చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన విధానాలను గుర్తుచేశారు. రాజీవ్ హయాంలోనే పంచాయతీ రాజ్ను ప్రవేశపెట్టారని తెలిపారు. అలాగే ఆయన వల్లే ఐటీ విప్లవం వచ్చిందన్నారు. అంతేకాకుండా కమ్యూనికేషన్ వ్యవస్థను మెరుగుపరిచారని చెప్పారు. అలాగే శాస్త్రీయ పురోగతిని ప్రోత్సహించారని.. కేవలం ఐదు సంవత్సరాల్లోనే ఇంత గొప్ప విజయాలను రాజీవ్ సాధించారని గుర్తుచేశారు.

మణి శంకర్ అయ్యర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి చరణ్ సింగ్ సప్రా కూడా ఖండించారు. కాంగ్రెస్లో ఉంటూ... పార్టీ ప్రతిష్టను పదే పదే దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. యూపీఏ హయాంలో కేంద్రమంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం భావ్యం కాదని ఆరోపించారు. బీజేపీకి తొత్తుగా మారి.. లేనిపోని కథనాలు సృష్టిస్తున్నారని.. పార్టీ పట్ల ఆయనకున్న విధేయత ఇదేనా? అని ప్రశ్నించారు.

బహుశా వార్తల్లో ఉండేందుకు ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటప్పుడు.. కాంగ్రెస్‌లో ఎంపీగా ఎందుకయ్యారని.. కేంద్రమంత్రిగా ఎందుకు పని చేశారని నిలదీశారు. మణిశంకర్ అయ్యర్ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోతే.. సోనియాగాంధీ రాజ్యసభకు పంపించిన విషయాన్ని మరిచిపోయారా? అని అడిగారు. ఇవన్నీ మరిచిపోతే ఎలా? అంటూ ప్రశ్నించారు.

బీజేపీకి స్లీపర్ సెల్‌గా పని చేస్తూ.. కాంగ్రెస్ పై అసత్య ప్రచారాలు

## భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌పై దాడి

### యత్నించిన ఖలిస్తానీ మద్దతుదారులు



న్యూఢిల్లీః భారత విదేశాంగ శాఖ మంత్రి లండన్ పర్యటనలో భారీ భద్రతా వైఫల్యం చోటు చేసుకుంది. ఆయన పర్యటనకు అంతరాయం కలిగించే విధంగా ఖలిస్థానీ అతివాదులు దాడికి... భారత విదేశాంగ శాఖ మంత్రి లండన్ పర్యటనలో భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. ఆయన పర్యటనకు అంతరాయం కలిగించే విధంగా ఖలిస్థానీ అతివాదులు దాడికి పాల్పడ్డారు. ఓ దుండగుడు ఏకంగా జైశంకర్ కారు దగ్గరకు అత్యంత సమీపంగా దూసుకువచ్చాడు.

లండన్ లోని ఛాథమ్ హౌస్‌లో పలు అధికారిక సమావేశాలు ముగించుకుని జైశంకర్ బయటకు వచ్చారు. ఈ సమయంలో కొంతమంది ఖలిస్థానీ అనుకూల వ్యక్తులు అక్కడ కలకలం రేపారు. తమ జెండాలతో నిరసనకు దిగారు.

ఆ సయమంలో ఓ దుండగుడు విదేశాంగ మంత్రి కారు దగ్గరకు దూసుకువచ్చాడు. అతని చేతిలో భారతీయ జెండా ఉండగా దాన్ని అవమానించే విధంగా ప్రవర్తిస్తూ నినాదాలు చేశాడు. వెంటనే అప్రమత్తమైన లండన్ పోలీసులు వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతనితోపాటు మిగతా ఆందోళనకారులను అక్కడినుంచి తరిమి కొట్టారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో అంతుపట్టని వ్యాధి..?

- ఒకే నెలలో 13 మరణాలు
- జాతీయ మీడియాలో కథనాలు



రాయ్‌పూర్: గుర్తుతెలియని వ్యాధితో ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని ఓ గ్రామంలో 13 మంది ప్రాణాలు కోల్పోయారంటూ వస్తోన్న వార్తలు కలకలం సృష్టిస్తున్నాయి. ఒక నెలలోనే ఆ మరణాలు సంభవించి నట్లు వాటి సారాంశం. ఈ వార్త తెలియగానే వైద్యవిభాగం అప్రమత్తమైంది. ప్రభావిత గ్రామం ధనికోర్తాలో వైద్యసేవలు అందిస్తోంది. బాధితుల్లో ఛాతినొప్పి, విడవకుండా దగ్గు వంటి లక్షణాలు కనిపించాయి.

ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఒడిశా సరిహద్దుకు సమీపంలో ఉన్న ఆ గ్రామంలో దాదాపు ప్రతి ఇంటిలోని వ్యక్తులకు ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నట్లు వెల్లడించాయి. ఈ మిస్టరీ వ్యాధి వార్తలపై సుక్మా ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కపిల్ దేవ్ కశ్యప్ మీడియాతో మాట్లాడారు. కొద్దిరోజులుగా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.

"వారిలో ముగ్గురు వృద్ధాప్య సమస్యలతో చనిపోయారు. మిగతా ఇద్దరి మృతికి గల కారణాలను పరిశీలి స్తున్నాం" అని చెప్పారు. ఇప్పటివరకు గుర్తించిన దాని ప్రకారం.. వాతావరణంలో మార్పులు, మహువా పంట సేకరణ కారణాలు కావొచ్చని చెప్పారు. ఈ పంట సేకరణ నిమిత్తం గ్రామస్తులు రోజంతా అటవీ ప్రాంతంలోనే ఉంటారు. దాంతో వారు డీహైడ్రేషన్కు గురై, అనారోగ్యానికి పాలవుతున్నారని తెలిపారు.

## యూఏఈలో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష అమలు



న్యూఢిలీ: యూఏఈలో హత్యలకు పాల్పడ్డారంటూ ఇద్దరు భారతీయులకు ఉరిశిక్షను అమలు చేశారు. ఈ విషయాన్ని మన విదేశాంగశాఖ గురువారం వెల్లడించింది. ఈ సమాచారాన్ని వారి కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసింది. మరణశిక్షకు గురైనవారిని మహమ్మద్ రినాష్ అరింగిలొట్టు, మురళీధరన్ పెరుమ్తట్టు వలప్పిల్గా గుర్తించారు. వీరిద్దరూ కేరళ వాసులే. ఓ యూఏఈ వాసి హత్య కేసులో మహమ్మద్ రినాష్ దోషిగా తేలాడు. ఓ భారతీయుడిని హత్య చేసిన కేసులో మురళీధరన్‌కు శిక్షపడింది. వీరిద్దరికి అవసరమైన దౌత్య,న్యాయ సాయం అందజేసినట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. యూఏఈ జైల్లో భారతీయ మహిళ షెహజాది ఖాన్‌కు ఉరిశిక్షను అమలు చేసిన విషయం రెండ్రోజుల క్రితమే వెల్లడైంది. ఓ హత్య కేసులో ఆమెకు ఈ శిక్ష విధించారు. దాదాపు ఏడాది పాటు ఆమె న్యాయపోరాటం చేసినా ఫలితం లభించలేదు. ఫిబ్రవరి 15వ తేదీనే ఆమెను ఉరి తీసినా.. ఆ సమాచారం ఆలస్యంగా వారి కుటుంబ సభ్యులకు చేరింది.

## సొంత ప్రజలపైనే బాంబులు విడిచిన సౌత్ కొరియా

- సైన్యం యుద్ధ విన్యాసాల్లో అపశ్రుతి
- జనావాసాలపై బాంబులు వేసిన ఫైటర్ జెట్స్



వాషింగ్టన్ : అమెరికా సైన్యంతో కలిసి దక్షిణ కొరియా వాయుసేన చేపట్టిన యుద్ధ విన్యాసాల్లో అపశ్రుతి జరిగింది. లైవ్ ఫైరింగ్ డ్రిల్స్లో దక్షిణకొరియాకు చెందిన రెండు యుద్ధ విమానాలు పొరబాటున సొంత ప్రజలపైనే బాంబులు జారవిడిచాయి. ఈ ఘటనలో 8మందికి గాయాల య్యాయి. ఉత్తర కొరియా సరిహద్దులకు దాదాపు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన జరిగినట్లు అధికారులు తెలిపారు.

కేఎఫ్-16 యుద్ధ విమానాలు పోచెయోన్ స్థావరం నుంచి ఎంకే-82 శ్రేణి బాంబులతో బయల్దేరాయి. ఉత్తరకొరియా సరిహద్దులకు 25 కిలోమీటర్ల దూరంలో వీటిని జారవిడవాలి. కానీ, ఇవి ఫైరింగ్ రేంజ్లో నిర్దేశించిన టార్గెట్లపై కాకుండా పొరబాటున సమీప గ్రామంలోని జనావాసాలపై పడ్డాయి. ఈ ఘటనలో 8 మందికి గాయాలయ్యాయి. పలు భవనాలు దెబ్బతిన్నాయి. గాయపడ్డవారిలో ఆరుగురు పౌరులు, ఇద్దరు సైనికులు ఉన్నారు. వీరిలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మూడు ఇళ్లు, ఒక చర్చి, ఒక గ్రీన్ హౌస్ దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు.

అసలు కే-16 ఫైటర్ జెట్ పైలట్ బాంబింగ్ సైట్ కోసం తప్పుడు కోఆర్డినేట్ ఎంచుకున్నాడని ఓ వైమానిక దళ అధికారి తెలిపారు. ఇక రెండో కే-16 పైలట్ కూడా జనావాస ప్రాంతాలపై ఎందుకు బాంబులు జారవిడచవలసి వచ్చిందో దర్యాప్తు చేయాలని రక్షణ శాఖ అధికారి ఒకరు చెప్పారు.

ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన దక్షిణకొరియా వైమానిక దళం క్షమాపణలు చెప్పింది. దర్యాప్తు కోసం కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. బాంబుపేలుళ్ల వల్ల కొందరు గాయపడ్డారని వారిని సురక్షిత ప్రదేశానికి తరలించామని పేర్కొంది. దెబ్బతిన్న ఆస్తులకు పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చింది. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది.

దక్షిణ కొరియా వాయుసేన, అమెరికా సైన్యం సంయుక్తగా ఈ యుద్ధ విన్యాసాలను నిర్వహిస్తున్నాయి. బాంబుపేలుళ్లతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. కొన్ని ఇళ్లు కంపించిపోయాయి. 2022లో ఉత్తర కొరియా క్షిపణి పరీక్షలకు దీటుగా స్పందించేందుకు దక్షిణ కొరియా కూడా హ్యూన్మూ-2 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. అవి పొరబాటున మార్గం తప్పి సమీపంలోని గోల్ఫ్ కోర్టును ధ్వంసం చేశాయి.



# గంజాయి రహిత రాష్ట్రంగా ఏపి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2021 దేశ వ్యాప్తంగా 7 లక్షల 40 వేల గంజాయి దొరికితే అందులో 2 లక్షల గంజాయి ఏపీలో పట్టుపడిందని వెల్లడించారు ఎపి హోం మంత్రి వంగ్నూడి అనిత. ఇటీవ్లే 70 వేల కిలోల గంజాయిని ఒడిస్సా నుంచి వస్తున్న నేపథ్యంలో పట్టుకోవడం జరిగిందని.. దానిని కాల్చివేయ్యం జ్రిగిందన్నారు. ఏపీ శాసమండలిలో మాదక ద్రవ్యాల వినియోగంపై చర్చ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. గంజాయిపై ఉక్కు పాదం మోపాల్ని టార్గెట్‌గా పెట్టుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంజాయి నియంత్రణ కోసం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో సీఎం ఇంటి దగ్గరే గంజాయి తాగి అత్యాచారం చేస్తే కనీసం నిందితులను గుర్తించే పరిస్థితి లేకుండా ఉన్నాయని మండిపడ్డారు. 2021లో వైజాగ్‌లో మూడు గ్రాములకు సంబంధించి కొకైన్ కేసు నమోదు జ్రిగింద్నారు. 2025లో గుంటూరులో కొకైన్ కేసు నమోదు చేశామన్నారు. డ్రగ్ కంట్రోల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లతో కోఆర్డినేషన్ చేస్తున్నామన్నారు. గంజాయికి అలవాటు పడిన వారిని మత్తు పదార్థాలకు బానిసలైన వారిని డీ అడిషన్ సెంటర్లకు పంపిస్తున్నామన్నారు. ఏపీలో సాగు తగ్గిన తర్వాత ఒడిస్సా నుంచి ఏపీకి ఎక్కువగా ట్రాన్స్‌పోర్టు అవుతుందన్నారు. ఒడిస్సా ప్రభుత్వంతో కూడా ఒక కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలతో కూడా కోఆర్డినేషన్ మీటింగ్లు ఏర్పాటు చేస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. డ్రోన్ కార్పొరేషన్‌తో డ్రోన్‌లు వాడకం తీసుకొచ్చామని తెలిపారు. డ్రోన్ వస్తే పోలీసులు వస్తారని అనేక ప్రాంతాల్లో స్వయంగా గంజాయి పండిస్తున్న వాళ్లే ధ్వంసం చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. గంజాయి సాగు అనేది 90% వరకు తగ్గిపోయిందని తెలిపారు. నార్కోటిక్ చట్టం ప్రకారం సాగు చేసిన, అమ్మిన, దానిని ప్రేరేపించిన, దానిని ఉపయోగించిన గంజాయి విషయంలో కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. అనేక మంది వెనుకబడిన వర్గాల పిల్లలు ఈ కేసుల్లో ఇరుక్కున్న మాట వాస్తవమన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్లలో గంజాయి నియంత్రణపై కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి నియంత్రణలో భాగంగా ఆస్తులు జప్తు కూడా చేస్తున్నామని తెలిపారు.

# విశ్వవిద్యాలయాలను బలోపేతం

● ఈ ఏడాదిలోనేల్లో ఖాళీల భర్తీ ● ఇండస్ట్రీ లైక్ కరిక్యులమ్ అమలు ● రీసెర్చ్, ఇన్నోవేషన్ పై దృష్టి
● న్యాయవివాదాలకు తావులేకుండా పకడ్బందీగా డీఎస్సీ నోటిఫికేషన్ ● మండలిలో మంత్రి నారా లోకేష్



అమరావతి: విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సాంకేతిక విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య, ఉద్యోగుల వివరాలు, ఖాళీల భర్తీ, యూనివర్సిటీల అభివృాఎద్ధిపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ.. ఏపీలో జీఆర్(గ్రాస్ ఎన్ రోల్ మెంట్) రేషియో 36.5 శాతం, ఢిల్లీ 49 శాతం, తమిళనాడులో 47శాతంగా ఉంది. రాష్ట్రంలో చిత్తూరు, గుంటూరులో 45శాతం కంటే ఎక్కువగా ఉంది. అనంతపుర్, కర్నూలు, శ్రీకాకుళంలో 30 నుంచి 35 శాతం మధ్య ఉంది. మహిళల విషయానికి స్టెమ్ కోర్సుల్లో తక్కువగా ఉన్నారు. పేటెంట్ ఫైలింగ్స్ విషయానికి వస్తే రాష్ట్రంలో కేవలం 1,400 మాత్రమే పేటెంట్ ఫైలింగ్స్ జరిగాయి. కానీ తమిళనాడులో 7,600 పేటెంట్ ఫైలింగ్స్ జరిగాయి. విశ్వవిద్యాలయాలకు వస్తే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో మనం 9వ స్థానంలో ఉన్నాం. పీహెచ్ డీ విద్యార్థు విషయానికి వస్తే ఏపీలో 5,600 మంది ఉంటే.. తమిళనాడులో 29వేల మంది ఉన్నారు. ప్రస్తుతానికి మనవద్ద ఎలాంటి ట్రాకింగ్ మెకానిజం కూడా లేదు. విద్యార్థుల ప్లేస్ మెంట్స్, జీతాలేంటే వివరాలు లేవు. అలాంటి పరిస్థితుల్లో 2014లో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని అమరావతిని ప్రకటించారు. అభివృాఎద్ధి వికేంద్రీకరణ నినాదంతో పనులు మొదలుపెట్టాం. అందులో భాగంగా అనంతపూర్ కు కియా వచ్చింది. చిత్తూరు, కడపకు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు వచ్చాయి. కర్నూలుకు రెన్యువబుల్ ఎనర్జీ వచ్చింది. ఇప్పుడు డ్రోన్ సిటీ కూడా రాబోతోంది. అభివృాఎద్ధి వికేంద్రీకరణ జరగాలంటే.. అక్కడున్న ఐటీఐలు గాని, పాలిటెక్నిక్ లు గాని చాలా ఫోకస్డ్ గా కరిక్యులమ్ తీసుకురావాల్సిన అవసరం ఉంది.

ఇండస్ట్రీ లైక్ కరిక్యులమ్ తీసుకువస్తాం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లీప్(లెర్నింగ్ ఎక్స్ లెన్స్ ఇన్ ఏపీ) పేరుతో సెక్టర్స్ స్పెసిఫిక్ ఇన్ స్టిట్యూషన్స్ పై దృాఎష్టి పెట్టి కాలేజీలు, పాలిటెక్నిక్ లు, ఐటీఐ, యూనివర్సిటీలతో క్లస్టరింగ్ చేయాలనేది ఒక నిర్ణయం. ఇండస్ట్రీ లైక్ కరిక్యులమ్ తీసుకురానున్నాం. పరిశ్రమలతో అనుసంధానం కావాలని అందరికీ చెబుతున్నాం. పద్మావతి మహిళా యూనివర్సిటీ వీసీతో మాట్లాడినప్పుడు కంప్యూటర్ సైన్స్ సీట్లు అన్నీ భర్తీ అవుతున్నాయి. లాంగ్వేజెస్, ఆర్ట్స్ సీట్లు భర్తీ కావడం లేదు. విద్యార్థులు వీటిపై శ్రద్ధ చూపించడం లేదు. మేం మొన్న మా పదో తరగతి మిత్రులతో కలిసినప్పుడు 42 మందిలో ఇద్దరు ఇతర దేశాల్లో లాంగ్వేజెస్ పై రీసెర్చ్ చేస్తున్నారు. లాంగ్వేజెస్ కు సంబంధించిన వర్క్స్ చేస్తున్నారు. అన్నింటిని పరిశ్రమలతో అనుసంధానిస్తాం. ఇంటర్న్‌షిప్ వర్క్ బేస్డ్ లెర్నింగ్ తీసుకువస్తాం.

ఈ ఏడాదిలోనే విశ్వవిద్యాలయాల్లో ఖాళీల భర్తీ

యూనివర్సిటీల్లో ఖాళీలు ఉన్నమాట వాస్తవం. ఈ ఏడాది ఖాళీలన్నీ భర్తీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. వన్ మ్యాన్ కమిషన్ రిపోర్ట్ వచ్చిన వెంటనే ఆ ప్రక్రియ కూడా ప్రారంభిస్తాం. ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ విషయానికి వస్తే పరిశ్రమ నిపుణులతో ప్రాక్టీషనర్స్ పాఠాలు చెబితే బాగుంటుందని భావిస్తున్నాం. అక్రిడేషన్, క్వాలిటీ అస్యూరెన్స్ కూడా చాలా అవసరం. అది కూడా తీసుకువస్తున్నాం. ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్.. కెపాసిటీ బిల్డింగ్, వారికి కావాల్సిన ఇంటర్నేషనల్ ఎక్స్ పోజర్ విజిట్ వంటివన్నీ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. డిజిటల్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ చేస్తాం.

రీసెర్చ్, ఇన్నోవేషన్ పై దృాఎష్టిపెడతాం


రీసెర్చ్, గ్లోబల్ అవుట్ రీచ్ విషయానికి వస్తే.. రీసెర్చ్ విషయంలో మనం చాలా వెనుకబడి ఉన్నాం. దీనిపై ఎక్కువ ఫోకస్ చేయాల్సిన అవసరం ఉంది. ఏయూలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుచేయాలని ఎన్వీడియాను కోరాం. రీసెర్చ్, ఇన్నోవేషన్ పై దృాఎష్టిపెడతాం. స్టార్టప్ ఇంక్యుబేషన్ బలోపేతం చేస్తాం. గ్లోబల్ టాలెంట్ కూడా రావాలి. టీచింగ్ టాలెంట్ రావాలి, విద్యార్థులు కూడా రావాలి. అంతర్జాతీయ విద్యార్థులు మన విశ్వవిద్యాలయాల్లో చదవాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. స్టడీ ఇన్ ఏపీ బ్రాండింగ్ చేయాలని నిర్ణయించాం.

యూనివర్సిటీల బలోపేతానికి బడ్జెట్ లో రూ.2వేల కోట్ల కేటాయింపు

బడ్జెట్ లో కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసేందుకు రూ.2వేల కోట్లు కేటాయించడం జరిగింది. మౌలికవసతులు, పరిశోధనల కోసం ఆ నిధులను ఖర్చుపెడతాం. కేంద్ర కూడా అనేక కార్యక్రమాల కింద విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయిస్తోంది. వాటిని జతపరచి కార్యక్రమాలు చేపడతాం. డీఎస్సీ విషయంలో గతంలో జరిగిన తప్పులను స్టడీ చేసి న్యాయపరమైన వివాదాలకు తావులేకుండా పకడ్బందీ నోటిఫికేషన్ ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. విశ్వవిద్యాలయాల్లో నియామకాల అంశం కూడా కోర్టులో ఉంది. దీనిపై ఏజీతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. విశ్వవిద్యాలయాల్లో 4,330 శాంక్షన్ పోస్టులు ఉంటే కేవలం 1,048 పోస్టులు భర్తీ చేశారు. 3,282 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేస్తాం. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ లో ఏపీ 9వ స్థానంలో ఉంది. 3 వ స్థానానికి తీసుకురావాలనేది లక్ష్యం. క్యూఎస్ ర్యాంకింగ్ లో టాప్-100లో ఒక ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.

# దేవాలయాల ఆదాయం సద్వినియోగం, భక్తులకు మెరుగైన సేవలు

దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గురువారం జరిగిన దేవాదాయ శాఖకు సంబంధించి బడ్జెట్ పద్దులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ : రాష్ట్రంలోని దేవాదాయ శాఖ కు సంబందించిన అన్ని ఆలయాల అభివృాఎద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆలయాల అభివృాఎద్ధి, భక్తులకు సౌకర్యాల కల్పన, అర్చకులకు పారితోషికాలు, దేవాదాయ ధర్మాదాయ హిందూ మత సంస్థల నిర్వహణకు అర్చక ఇతర ఉద్యోగుల వేతన చెల్లింపులకు బడ్జెట్ కోరడమైనది. ధార్మిక కార్యక్రమాల నిర్వహణ, దేవాదాయ శాఖకు సంబంధించిన భూములు అన్యక్రాంతం అవ్వకుండా అలాగే పరిపాలన నిర్వహణ కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను మంత్రి సభలో ప్రస్తావించారు. అలాగే పలు నియోజకవర్గాల శాసనసభ్యులు తమ ప్రాంతాల్లోని ఆలయాల అభివృాఎద్ధి, ఆలయ భూముల పరిరక్షణ, సీజీఎఫ్ ఫండ్స్ కు సంబందించిన నా అంశాలు, అలాగే వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రామతీర్థం వంటి అంశాలు పై దేవాదాయ శాఖ ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రశ్నలు ఉంచగా, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, దేవాలయ ఆదాయ సద్వినియోగం, భక్తులకు మరింత మెరుగైన సేవలందించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అలాగే, ఆలయాల పరిపాలనలో పారదర్శకత, ఆధునీకరణ, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయడం కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న పలు పథకాలను మంత్రి వివరించారు. అలాగే కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినటువంటి హామీలను దాదాపు 98 శాతం పూర్తి చేసినట్లు మంత్రి అసెంబ్లీలో తెలిపారు.

# విద్యతోనే మహిళల అభివృద్ధి



● రాష్ట్ర సచివాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న మంత్రులు
● మహిళల అభివృద్ధే అన్న ఎన్టీఆర్, చంద్రబాబు లక్ష్యం : బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ● ప్రతి తల్లీ పోలీసే : హెూం మంత్రి అనిత ● మహిళలే మహారాణులు : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

అమరావతి : విద్యతోనే మహిళల అభివృాఎద్ధి సాధ్యమవుతుందని, ఆడ బిడ్డల చదువును ప్రోత్సాహించాలని రాష్ట్ర మంత్రులు ఎస్.సవిత, వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, నిమ్మల రామానాయుడు పిలువునిచ్చారు. ఏపీ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు హాజరై ప్రసంగించారు. మహిళలకు, ఉద్యోగినులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, మహిళల అభివృాఎద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ఎంతో కృాఎషి చేస్తున్నారన్నారు. ఆడపడుచులకు ఆస్తి లో సమాన హక్కు కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. అన్ని రంగాల్లో మహిళలు అభివృాఎద్ధి చెందేలా ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాల సభ్యులకు ఎటువంటి హామీ లేకుండా రూ.10 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నారన్నారు.

ఆడ పిల్లల విద్యను ప్రోత్సహిద్దాం : బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

విద్యతోనే మహిళల అభివృాఎద్ధి సాధ్యమవుతుందని, ఆడ బిడ్డల విద్యను ప్రోత్సహిద్దామని మంత్రి సవిత పిలువునిచ్చారు. సావిత్రిబాయా పూలే ఆశయ సాధనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు మహిళల ఆర్థికాభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కుతో పాటు రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ ప్రాధాన్యమిచ్చారన్నారు. మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబునాయుడు అని, వారిని అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చేసేలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మగ బిడ్డలను క్రమ శిక్షణతో పెంచాలని, నైతిక విలువలు పెంపొందించేల్లా రామాయణ, మహా భారతం బోధించాలని సూచించారు. ఆడ బిడ్డలు ధైర్యంగా ఇంటి నుంచి బయటకెళ్లేలా కృాఎషి చేద్దామని మంత్రి సవిత పిలువునిచ్చారు.

ప్రతి తల్లీ పోలీసే... : హోం మంత్రి అనిత

కుటుంబాన్ని నడిపే క్రమంలో ప్రతి తల్లీ పోలీసులా వ్యవహరించాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సూచించారు. ప్రస్తుతమున్న పరిస్థితుల నేపథ్యంలో మగ పిల్లలపై ప్రత్యేక దృాఎష్టి సారించాలన్నారు. ఇంటిలో స్త్రీలను గౌరవించినట్లే బయట స్త్రీలతోనూ సభ్యతతో మెలిగేలా చూడాలన్నారు. తల్లిదండ్రుల కష్టం పిల్లలకు తెలిసినట్లు పెంచితేనే, వారికి జీవితం పట్ల బాధ్యత ఏర్పడుతుందన్నారు. మగ పిల్లలను నైతిక విలువలతో పెంచుతూనే, ఆడ బిడ్డలకు స్వేచ్ఛగా, నిర్ణయాలు తీసుకునేలా తీర్చిదిద్దాలన్నారు.

మహిళలే మహారాణులు : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

ఆడపడుచులకు గౌరవ మర్యాదలు పెంచుతూ, మహిళల విద్యకు ప్రాధాన్యమిచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కొనియాడారు. ఈనాడు మహిళలు ఐఎఎస్ లుగానూ, ఐపీఎస్ లుగానూ, ఇతర ఉన్నతాధికారులుగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారంటే ఆనాడు అన్న ఎన్టీఆర్ మహిళా విద్యకు ప్రాధాన్యమివ్వడం వల్లేనన్నారు. ఏజెన్సీల్లో హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను స్థాపించారన్నారు. ఆడబిడ్డలను ఆంక్షలతో కాకుండా మగ పిల్లలతో సమానంగా పెంచాలని మంత్రి పిలువునిచ్చారు. మహిళలే మహారాణులని కొనియాడారు. ఉద్యోగం చేసే చోట వేధింపులు, అవమానాలు ఎదురైతే తక్షణమే తమకు ఫిర్యాదు చేస్తే, న్యాయం చేస్తామని మంత్రి సంధ్యారాణి అభయమిచ్చారు. కార్యక్రమం అనంతరం మహిళా ఉద్యోగులతో కలిసి మంత్రులు సవిత, అనిత, గుమ్మడి సంధ్యారాణి సెల్ఫీ తీసుకున్నారు. వారంలో ఒక రోజు ఇంటిలోనూ, విధుల్లోనూ చేనేత వస్త్రాలు ధరించాలని, చేనేతలకు అండగా నిలవాలంటూ మహిళా ఉద్యోగులను మంత్రి సవిత పిలువునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళ ఉద్యోగినుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. వైదురీదేవి, ఉపాధ్యక్షులు ఎం. లక్ష్మణకుమారి, సెక్రటరీ సుస్మిత, ఇతర సభ్యులు రాజేశ్వరి, నాగ లలితా దేవి, సునీత, శారదతో పాటు వివిధ శాఖలకు ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోసానికి హైకోర్టు ఝలక్

తొందరపాటు చర్యలు వద్దని పోలీసులకు ఆదేశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సినీ నటుడు పోసాని కృాఎష్ణ మురళికి ఆదోని కేసులో ఎదురుదెబ్బ తగులగా.. మరో రెండు కేసుల్లో స్వల్ప ఊరట లభించింది. తనపై పెట్టిన కేసులను కొట్టివేయలంటూ పోసాని కృాఎష్ణ మురళి దాఖలు చేసిన పిటిషన్‌పై (గురువారం) హైకోర్టులో విచారణ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వారి కుటుంబ సభ్యులపై అసభ్యకర వ్యాఖ్యలు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యవహారంలో రాష్ట్ర వ్యాప్తంగా పోసానిపై కేసులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో తనపైన రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన ఐదు కేసులను కొట్టివేయాలంటూ పోసాని కృాఎష్ణ మురళి క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు విచారణ జరిపింది. ఆదోని పోలీసులు నమోదు చేసిన కేసులో ఇప్పటికే పీటీ వారెంట్ అమలు అయినందున పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఇక విశాఖలోని పద్మనాభం పోలీస్ స్టేషన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా సూళ్ళూరు పేట, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం, అనంతవురం పోలీసులు నమోదు చేసిన కేసులలో పీటీ వారెంట్ అమలు కాలేదని అడిషనల్ అడ్వకేట్ జనరల్ నివేదించారు. ఈ నాలుగు కేసులకు సంబంధించి పిటిషనర్ విషయంలో తొందరపాటు చర్యలు వద్దని సూచించింది. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3)కి అనుగుణంగా నడుచుకోవాలని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. కాగా.. చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కల్యాణ్‌లను దూషించారంటూ పోసాని కృాఎష్ణ మురళిపై టీడీపీ, జనసేన పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పోసానిపై దాదావు 16 కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గత నెలలో (ఫిబ్రవరి 28న) హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పోసానిని అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. రాజంపేట సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసానిని పీటీ వారెంట్‌తో నరసరావుపేట కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపారు. ఆపై ఆదోని మూడో పట్టణ పోలీసులు పీటీ వారెంట్‌పై పోసానిని గుంటూరు జైలు నుంచి తీసుకొచ్చి ఆదోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ ఇన్‌చార్జి మేజిస్ట్రేట్ అపర్ణ ఎదుట హాజరుపరిచారు. న్యాయాధికారి ఆయనకు 14 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. తనను ఆదోని జైలులో కాకుండా కర్నూలు జిల్లా జైలులో ఉంచాలని పోసాని కోరగా.. ఆయన విజ్ఞప్తి మేరకు కర్నూలు జిల్లా జైలుకు పంపుతూ మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీచేశారు.

## తెలంగాణ బీసీ సంఘం ఆధ్వర్యంలో

# లక్షల మందితో బీసీ గర్జనలు



● ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల్లో గర్జన సభలు ● హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ
● విద్యార్థి, యువజన, మహిళా, ఉద్యోగ సంఘాల కమిటీలు బలోపేతం ● గ్రూప్-1, గ్రూప్-2, డీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చేంతవరకు విడతల వారిగా పోరాటం ● తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భరత్ కుమార్ నియామకం ● బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్రంలోని పలు జిల్లాలలో లక్ష మందితో బీసీ గర్జన సభలు నిర్వహిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృాఎష్ణయ్య ప్రకటించారు. గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక నియామకం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృాఎష్ణయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షతగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృాఎష్ణయ్య మాట్లాడుతూ దాదావు నెల రోజులుగా తెలంగాణలోని ప్రధాన ప్రాంతాలైన ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాదు ప్రాంతాలలో దాదావు 100 పైగా కుల సంఘాలతో సమావేశమై సుదీర్ఘంగా చర్చించిన తర్వాత తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడి రేసులో 20 మంది పైగా అభ్యర్థులు ఉండగా వారిలో నుండి సమర్థుడు అంకితభావంతో ఉద్యమాన్ని నడిపించే నేర్పరి గవ్వల భరత్ కుమార్ ను తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక చేసి నియామకం చేస్తున్నట్లు ప్రకటించారు. భరత్ గతంలో నేషనల్ యూత్ ప్రెసిడెంట్ గా నియామకం చేయగా అత్యంత సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించడం జరిగింది. దేశస్థాయిలో 15 రాష్ట్రాలలో పైగా కమిటీలు వేసి ఓబీసీల హక్కుల కోసం సమర్థవంతంగా పోరాటం చేసిన అనుభవం భరత్ కి ఉందనే నేను బలంగా నమ్ముతున్నానన్నారు. ఢిల్లీ వేదికగా జంతర్ మంతర్ వద్ద ధర్నాలు మేధావుల సమావేశాలు రాష్ట్రస్థాయిలో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసిన అనుభవం భరత్ ఉందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న తరుణంలో తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా భరత్ ఎన్నిక నియామకం చాలా కీలకంగా భావిస్తున్నాను అని అన్నారు. రాష్ట్రస్థాయిలో కులగనన, 42 శాతం రిజర్వేషన్లు, జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు బీసీలకు సీఎం సీటు ఇవ్వటానికి పోటీ పడుతున్న ఈ తరుణంలో బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృాఎతం చేయాలని పిలువునిచ్చారు. తెలంగాణ బీసీ సంఘం పటిష్టమైన నిర్మాణ దిశగా అడుగులు వేయాలని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమైన కమిటీలు విద్యార్థి సంఘం, యువజన సంఘం, మహిళా సంఘం, ఉద్యోగుల సంఘం కమిటీలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసుకోవాలని కోరారు. తెలంగాణ బీసీ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ లలో లక్ష మందితో బీసీల హక్కుల కోసంబీసీ గర్జనలు నిర్వహించబోతున్నామని ప్రకటించారు. బీసీ హక్కుల కోసం నిరంతరం పోరాడుతూనే విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలపై దృాఎష్టి పెట్టాలని కోరుతున్నాను. హాస్టల్ సంఖ్య, గురుకులాల సంఖ్య. పెంచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, నిరుద్యోగుల పక్షాన నిలబడి గ్రూప్ వన్, గ్రూప్ 2, డీఎస్సీ, ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చేవరకు దశలవారీగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి నిరుద్యోగుల కోసం న్యాయపోరాటం చేయాలని సూచించారు. బీసీలకు రాజకీయ స్వతంత్రం బిసి బిల్లుతోనే సాధ్యం కాబట్టి పార్లమెంట్లో బీసీ బిల్లు కోసం ఉద్యమ కార్యచరణను గల్లీ నుండి ఢిల్లీ వరకు పటిష్టం చేసుకోవాలని కోరుతున్నాను త్వరలో నియోజకవర్గాల వునరు విభజన జరుగుతున్న నేపథ్యంలో బీసీలకు జనాభారంగా వాటా దక్కాలంటే దేశవ్యాప్తంగా కులగన జరగాలి కేంద్ర స్థాయిలో కుల గణన జరిగితే మాత్రమే దానికి చట్టబద్ధత వస్తుంది కాబట్టి దేశ ప్రధాని దేశ ప్రధాని నరేంద్ర మోడీని కదిలించే విధంగా ఉద్యమ పందా ఉండాలని తెలియజేస్తున్నాను నూటికి నూరు శాతం ఓబీసీలకు న్యాయం మోడీతోనే సాధ్యమనిప్రజలు బలంగా నమ్ముతున్నారని ఆ నమ్మకాన్ని మనం సాధించాలని సాధించే దిశగా ఉద్యమ కార్యచరణ ఉన్నది రూపొందించుకోవాలని కోరుతున్నాను పార్లమెంట్ చరిత్రలో మహిళా బిల్లు పెట్టడం చారిత్రాత్మకం హర్షించదగ్గ విషయం కానీ మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు సబ్ కోట లేకపోవడం దురదృాఎష్టకరం మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు సబ్ కోట సాధించే దిశగా ఉద్యమం ముందుకు సాగాలని కోరారు. అదేవిధంగా ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసే దిశగా, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ ఏర్పాటు చేసే దిశగా, ఎస్సీ ఎస్టీ సోదరులకు భద్రత ఆక్ట్ కల్పించిన విధంగా ఓబీసీలకు కూడా భద్రత యాక్ట్ కల్పించే దిశగా మన పోరాటం సాగాలని పిలువునిస్తున్నాను తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా గవ్వల భరత్ కు తెలంగాణలో ఉన్న 100కు పైగా బీసీ కుల సంఘాల సంవూర్ణ మద్దతు భారత్ కు ఉందని తెలియజేస్తూ రాబోయే రోజులలో బీసీ ఉద్యమాన్ని తెలంగాణ ఉద్యమ తరహాలో పతాక స్థాయిలో నడిపించాలని కోరుతున్నాను సంకల్ప బలంతో బిసి హక్కుల పోరాటానికి సిద్ధమవుతున్న తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం సంవూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేస్తూ భరత్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ మాట్లాడుతూ ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి విచ్చేసిన ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు ముందుగా నా ధన్యవాదాలు తెలిపారు. గువ్వల భరత్ కుమార్ అనే నాకు తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఇంతటి సువర్ణ అవకాశాన్ని కల్పించినందుకు బీసీల ఉద్యమ సూర్యుడు ఆర్ కృాఎష్ణయ్య గారికి పాదాభివందనం చేస్తున్నాను ఇక్కడికి విచ్చేసినటువంటి గౌరవ అతిథులకు తెలంగాణ బీసీ సంఘం తరవున ప్రత్యేక కృాఎతజ్ఞత అభినందనలు తెలిపారు. భారతదేశ చరిత్రలోనే ఉద్యమాలకు వురిటి గడ్డ నా తెలంగాణ సంస్కృాఎతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం నా తెలంగాణ అటువంటి తెలంగాణలో 50% పైగా ఉన్న బీసీ జనాభా కు రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృాఎతంగా భావిస్తున్నానన్నారు. గతంలో ఆర్ కృాఎష్ణ అన్న నా మీద నమ్మకంతో నేషనల్ యూత్ ప్రెసిడెంట్ గా నియామకం చేయగా సంవత్సరం నర కాలంలోనే జాతీయ స్థాయిలో ఓబీసీ జెండాను రెపరెపలాటించాను దానిలో భాగంగా దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో పైగా పటిష్టమైన కమిటీలు ఏర్పాటు చేసినాను ఓబీసీ న్యాయాత్ర పేరుతో పార్లమెంటు అసెంబ్లీ సీట్లు కేటాయింపులో బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని ఏకైక అజెండాతో పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి దాదావు 8 రాష్ట్రాల్లో పైగా ర్యాలీలు సమావేశాలు ఏర్పాటు చేసి ఓబీసీ న్యాయ యాత్రను విజయవంతం చేశానని తెలిపారు. ఢిల్లీ వేదికగా జంతర్ మంతర్ దగ్గర ధర్నాలు రూపంలో ఏపీ భవన్ లో అనేకసార్లు మేధావులు సమావేశాలు నిర్వహించి ఆర్ కృాఎష్ణ అన్న ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీకి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి సమస్యలపై పోరాడుతూ నిరుద్యోగులకు అండగా నిలబడుతూ బీసీల రాజకీయ హక్కుల కోసం అనేక అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడిగా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తెలంగాణ బీసీ సంఘాన్ని బలోపేతం చేస్తూ ముఖ్యంగా సంఘ నిర్మాణంలో నాలుగైదు కులాలకే ప్రాధాన్యత ఇవ్వకుండా యావత్ తెలంగాణ బీసీ సమాజంలో 139 పైగా ఉన్నటువంటి బీసీ కులాల అన్నింటికీ తెలంగాణ బీసీ సంఘంలో భాగస్వామ్యం కల్పిస్తానని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా హామీ ఇస్తున్నాను ప్రస్తుతం తెలంగాణలో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న బీసీ ఉద్యమానికి వెన్నుముకగా ఉంటానని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు కుల గణన అంశం మరియు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంశాలకు సంబంధించి పూర్తి స్థాయిలో బీసీలకు న్యాయం జరిగేంత వరకు అవిశ్రాంతంగా పోరాడుతానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బలిదానాలు చేసిన అమరవీరులు 3వంతులు పైగా మన బీసీ సోదరులైన విషయం గుర్తుపెట్టుకోవాలి బంగారు తెలంగాణ అనేది బీసీల అభివృాఎద్ధి తోనే సాధ్యంఅనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. గత 40 సంవత్సరాలుగా ఆర్ కృాఎష్ణ అన్న చేస్తున్న ఉద్యమాల ఫలితంగా నేడు దేశ స్థాయిలో ఓ బి సి అనే పదానికి ఇంతటి బ్రాండ్ ఇమేజ్ వచ్చిందని విషయాన్ని మనం తెలుసుకోవాలిఒకప్పుడు బీసీలలో ఎందుకు వుట్టామా అనే రోజులనుంచి నేడు బీసీలలో ఎందుకు వుట్టలేదా అని అగ్రవర్ణాలు కూడా ఈర్ష్యడుతున్నారంటే బీసీలకు అంతటి ఆత్మ గౌరవాన్ని తెచ్చిన వ్యక్తి ఆర్ కృాఎష్ణయ్య ని గర్వంగా చెబుతున్నానన్నారు. నాకు ఇంతటి గౌరవాన్ని ఇచ్చిన ఆర్ కృాఎష్ణయ్యకి ఇక్కడికి విచ్చేసిన గౌరవ అతిథులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ముఖ్యంగా మీడియా మిత్రులు సహాయ సహకారాలు రాబోయే రోజుల్లో తెలంగాణ బీసీ సంఘానికి కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన గవ్వల భరత్ కుమార్ కు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న బీసీల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను రాబోయే రోజుల్లో బీసీ హక్కుల కోసం ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలు కలిసి ఉద్యమ కార్యచరణను రూపొందించుకొని ఆర్ కృాఎష్ణయ్య గారి ఆధ్వర్యంలో బీసీ హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తానని తెలియజేస్తున్నాను తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా 20 మంది రేసులో ఉన్నప్పటికీ భారత్ కి ఈ సువర్ణ అవకాశం దక్కటం గొప్ప విషయం అని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పదవికి 100% అర్హుడు గవ్వల భరత్ అని అన్నారు. పార్లమెంట్ లో బీసీ బిల్లు సాధించే దిశగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృాఎష్ణయ్య గారి ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంఘం తెలంగాణ బీసీ సంఘం కలిసి పనిచేయబోతున్నాయని తెలిపారు.భరత్‌కు నా హృాఎదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గుజ్జ కృాఎష్ణ, రాజేందర్ భూపేష్ సాగర్, రాజ్ కుమార్, నీలం వెంకటేష్, సతీష్, సుధాకర్, బలరాం ముఖ్యమైన కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో

# గట్టిగా గళం వినిపించాలి

● వైసీపీ ఎంపీలకు జగన్ సూచన
● 17 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల 10న తిరిగి ప్రారంభమయ్యే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలపై వైసీపీ ఎంపీలకు అధినేత వైఎస్ జగన్ ఇవాళ దిశానిర్దేశం చేశారు. ఉభయ సభల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రస్తావించాల్సిన అంశాలపై పార్టీ ఎంపీలకు జగన్ పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, రాష్ట్ర సమస్యలపై పార్లమెంటు ఉభయ సభల్లో పార్టీ ఎంపీలు గట్టిగా గళం వినిపించాలని సమావేశంలో జగన్ ఆదేశించారు. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు కాగా, ఆ ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తు ఎంతో కీలకమని వైయస్ జగన్ స్పష్టం చేశారు. అలాంటి ప్రాజెక్టు ఎత్తు తగ్గింవు అన్నది రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతం అని, కేంద్ర క్యాబినెట్‌లో ఇద్దరు టీడీపీ మంత్రులు ఉన్నా, వారు పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింవుపై కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించక పోవడం దారుణమని ఆయన అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా టీడీపీ ఎంపీలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని వైసీపీ ఎంపీలు తెలిపారు.

ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్లేందుకు తాము వెనకాడ్డం లేదని, టీడీపీ ఎంపీలతో కలిసి ప్రధాని సహా కేంద్రంలో సంబంధిత మంత్రులను కలవాలని కూడా ప్రతిపాదించామని, కానీ టీడీపీ ఎంపీలు ముందుకు రాలేదని వైయస్సార్‌సీపీ ఎంపీలు వెల్లడించారు.పోలవరం ఎత్తు విషయంలో రాష్ట్రం తరవున పార్లమెంటులో గట్టి పోరాటం చేయాలని, ఈ విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని పార్టీ ఎంపీలను జగన్ ఆదేశించారు. అలాగే ఆంధ్రుల హక్కుగా, ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా కాపాడుకోవాలని, ఆ సంస్థ ప్రైవేటీకరణ జరగకుండా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలకు వ్యతిరేకంగా పార్టీ ఎంపీలు పోరాడాలని జగన్ నిర్దేశించారు.మరోవైవు నియోజకవర్గాల వునర్విభజనపై రకరకాలుగా చర్చ జరుగుతోందని, దీని వల్ల ఉత్తరాదిలో పెరిగనట్లుగా దక్షిణాదిన సీట్లు పెరగవన్న ప్రచారం సాగుతోందని సమావేశంలో ఎంపీలు వెల్లడించారు. దీనిపై స్పందించిన జగన్, దీనిపై కేంద్రం నుంచి స్పష్టత కోరాలని సూచించారు. అటు 'వన్ నేషన్. వన్ ఎలక్షన్'పై ఈ సమావేశాల్లో చర్చకు వచ్చే అవకాశం ఉందని గుర్తు చేసిన ఎంపీలు.. ఒకేసారి కేంద్రం, రాష్ట్రంలో జరిగే ఎన్నికలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన జగన్.. కేంద్రం, రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు జరిగితే, ఈవీఎంలు కాకుండా బ్యాలెట్ విధానంలో ఎన్నికల కోసం డిమాండ్ చేయాలని సూచించారు. అభివృాఎద్ధి చెందిన దేశాల్లో ఇప్పుడు బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారని, మొదట్లో ఈవీఎంలతో పోలింగ్ నిర్వహించిన దేశాలు కూడా, ఆ తర్వాత బ్యాలెట్ విధానానికి మళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో తాము పూర్తి చేసిన 17 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కోసం చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను పార్లమెంట్ లో ప్రస్తావించాలని కూడా జగన్ సూచించారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, అన్ని రకాలుగా నిధులు, భూములు సేకరించి కాలేజీలను నిర్మించామని, కానీ ఈరోజు వాటిని ప్రైవేటుపరం చేస్తూ మంచి ఉద్దేశాలను నీరు గారుస్తున్నారని, అందుకే ఈ అంశాన్ని పార్లమెంటులో గట్టిగా ప్రస్తావించాలని ఆదేశించారు. అలాగే జగన్ భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, సీఎం చంద్రబాబు అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా తప్పు బట్టిన ఎంపీలు.. మాజీ ముఖ్యమంత్రిగా, జడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న నేతకు తగిన భద్రత కల్పించడం లేదని ఆక్షేపించారు. జగన్ గుంటూరు మిర్చి యార్డు సందర్శన సమయంలో, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయకపోవడాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ విషయాన్ని అంత తేలిగ్గా విడిచి పెట్టబోమన్న వారు, ప్రజా నాయకుడిగా ఉన్న జగన్ ప్రజల్లోకి వెళ్లకుండా నిరోధించడానికి, ఆయనకు భద్రతా సమస్యలు సృాఎష్టించడానికి ఇలాంటి చర్యలకు దిగుతున్నారని దుయ్యబట్టారు. అందుకే ఈ విషయాన్ని కూడా పార్లమెంటులో గట్టిగా లేవనెత్తుతామని వైయస్సార్‌సీపీ ఎంపీలు వెల్లడించారు.

# పాస్ పోర్టు నిబంధనలు మారాయ్




## వ్యక్తిగత సమాచారం ఇకపై వెల్లడించరు
## పుట్టిన ఏడాది ఆధారంగానూ పాస్ పోర్టు జారీ

**1980 పాస్ పోర్టు నిబంధనల్లో కేంద్రం పలు కీలక మార్పులు తీసుకువచ్చింది. 2023 అక్టోబర్ 1 తరువాత పుట్టిన వారందరూ పాస్పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు తప్పనిసరిగా బర్త్ సర్టిఫికెట్ సమర్పించాలని ఉత్తర్వులు జారీ చేసింది. జనన మరణాల ధృవీకరణకు రిజిస్ట్రార్, మున్సిపల్ కార్పొరేషన్ లేదా సంబంధిత అధికారి జారీ చేసిన సర్టిఫికెట్ సమర్పించవచ్చని వెల్లడించింది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

*కేంద్ర ప్రభుత్వం పాస్పోర్ట్ లో కీలక మార్పులు చేసింది. ఈ ముఖ్యమైన మార్పుల గురించి కొత్తగా పాస్పోర్ట్ కోసం దరఖాస్తు చేయాలనుకునేవారు లేదా తమ పాస్పోర్ట్ను అప్డేట్ చేసుకోవాలనుకునేవారు తప్పకుండా తెలుసుకోవాలి. పాస్పోర్ట్ కోసం దరఖాస్తు చేసే ముందు గుర్తుంచుకోవలసిన ఐదు కీలక మార్పులు ఇవే..*

**1. జనన ధృవీకరణ పత్రం**

అక్టోబర్ 1, 2023 తేదీన లేదా ఆ తర్వాత జన్మించిన వ్యక్తులు.. తమ జనన తేదీని ధృవీకరించడానికి మునిసిపల్ కార్పొరేషన్ లేదా జనన మరియు మరణాల రిజిస్ట్రార్ ద్వారా జారీ చేయబడిన జనన ధృవీకరణ పత్రాన్ని మాత్రమే సమర్పించాలి. ఇది జనన మరియు మరణాల నమోదు చట్టం.. 1969 కింద జారీ చేయబడినదిగా ఉండాలి. ఇతర ధృవీకరణ పత్రాలను ఇకపై అంగీకరించరు. అక్టోబర్ 1, 2023 కంటే ముందు జన్మించిన వారు.. జనన ధృవీకరణ పత్రం లేదా.. ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్, స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఎలక్షన్ ఐడీ కార్డ్, లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ లేదా ప్రభుత్వ ఉద్యోగులకు సర్వీస్ రికార్డ్ / పే పెన్షన్ ఆర్డర్ వంటి డాక్యుమెంట్స్ను కూడా జనన ధృవీకరణ పత్రంగా సమర్పించవచ్చు.

**2023 అక్టోబర్ 1 కంటే ముందు పుట్టినవారికి.**

2023 అక్టోబర్ 1 కంటే ముందు జన్మించిన వారికి పుట్టిన తేదీకి సంబంధించి అనుమతించే రుజువులు మరింత సరళంగా ఉంటాయి. అందుకోసం ఈ కింది డాక్యుమెంట్లను పుట్టిన తేదీ రుజువుగా ఆమోదించబడ్డాయి.




**2023 అక్టోబర్ 1 తరువాత పుట్టినవారైతే ఒక్కటే ఆధారం**

కొత్త నిబంధనలు ప్రధానంగా 2023 అక్టోబర్ 1 లేదా ఆ తరువాత జన్మించిన పిల్లల తల్లిదండ్రులను ప్రభావితం చేస్తాయి. వారు పాస్పోర్ట్ దరఖాస్తులకు పుట్టిన తేదీకి ఏకైక రుజువుగా జనన ధ్రువీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుంది. ఈ మార్పు డాక్యు మెంటేషన్ ప్రక్రియను ప్రామాణీకరించడం, పుట్టిన తేదీ రికార్డులలో వ్యత్యాసాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. అయి తే, 2023 అక్టోబర్ 1 కంటే ముందు జన్మించినవారిపై మాత్రం ఎటువంటి ప్రభావం ఉండదు. పాస్పోర్ట్ కోసం వారు ఎప్పటిలాగే వివిధ రకాల పుట్టిన తేదీ రుజువులను సమర్పించవచ్చు.

**2. నివాస చిరునామా**

ఇప్పటివరకు పాస్పోర్ట్లో పౌరుని చిరునామాను చివరి పేజీలో ముద్రించేవారు. ఇకపై ఈ విధానం లేదు. బదులుగా.. పాస్పోర్ట్లో ఒక బార్కోడ్ ఉంచబడుతుంది. ఇమ్మిగ్రేషన్ అధికారులు ఈ బార్కోడ్ను స్కాన్ చేసి, వ్యక్తి యొక్క చిరునామా సమాచారాన్ని పొందగలరు. ఇది చిరునామా సమాచారాన్ని మరింత సురక్షితంగా, సులభంగా నిర్వహించడానికి సహాయపడుతుంది.

**3. కలర్ కోడింగ్ సిస్టమ్**

వివిధ రకాల పాస్పోర్ట్లను సులభంగా గుర్తించడానికి కలర్ కోడింగ్ వ్యవస్థను ప్రవేశపెడుతున్నారు. ప్రభుత్వ అధికారులకు తెలుపు రంగు పాస్పోర్టు, దౌత్యవేత్తలకు ఎరుపు రంగు పాస్పోర్టు జారీ చేయబడతాయి. సాధారణ పౌరులకు నీలం రంగు పాస్పోర్టు కొనసాగుతాయి. ఈ కలర్ కోడింగ్ వ్యవస్థ ద్వారా ఇమ్మిగ్రేషన్ అధికారులు వివిధ రకాల పాస్పోర్ట్లను త్వరగా గుర్తించగలరు.

**4. తల్లిదండ్రుల పేర్ల తొలగింపు**

ఇప్పటివరకు పాస్పోర్ట్లో దరఖాస్తుదారుని తల్లిదండ్రుల పేర్లను చివరి పేజీలో ముద్రించేవారు. ఇకపై ఆ వివరాలు ముద్రించరు. వ్యక్తిగత సమాచారాన్ని అనవసరంగా బహిర్గతం చేయకుండా ఈ మార్పు నిరోధిస్తుంది. ముఖ్యంగా విడిపోయిన కుటుంబాలు లేదా సింగిల్







పేరెంట్స్ ఉన్న వ్యక్తులకు ఇది ఉపయోగపడుతుంది.

**5. పాస్పోర్ట్ సేవా కేంద్రాల విస్తరణ**

పాస్పోర్ట్ దరఖాస్తులు మరియు వెరిఫికేషన్ ప్రక్రియలను సులభతరం చేయడానికి పాస్పోర్ట్ సేవా కేంద్రాలను విస్తరించనున్నారు. ప్రస్తుతం 442 కేంద్రాలు ఉన్నాయి. వచ్చే ఐదు సంవత్సరాలలో ఈ సంఖ్యను 600 కి పెంచే లక్ష్యంతో కొత్త కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మార్పులు పాస్పోర్ట్ దరఖాస్తుదారులకు మరింత సురక్షితమైన, సమ–ర్థవంతమైన మరియు అంతరాయం లేని అనుభవాన్ని అందిస్తాయి.
పాస్పోర్ట్ దరఖాస్తు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు, పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని సురక్షితం చేసేందుకు విదేశాంగ మంత్రిత్వశాఖ ఈ మార్పులు తీసుకొచ్చింది. ఈ మార్పులన్నీ చేస్తాయి మరియు నిర్వహిస్తాయి.

# రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల ప్రాముఖ్యత

ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, ఈ ఏడాది సౌదీ అరేబియాలో మార్చి 28వ తేదీన శనివారం సాయంత్రం నెలవంక దర్శనమిచ్చాడు. ఆ మరుసటి రోజు భారతదేశంలో మార్చి 1వ తేదీ నుంచి అక్కడ చంద్రుడు దర్శనమివ్వనున్నాడు. అందుకే సౌదీ తర్వాతి రోజు నుంచి మన దేశంలో ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మన దేశంలో 02వ తేదీ నుంచి ఆదివారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ మాసంలో ప్రపంచంలోని ముస్లింలందరూ ఉపవాస దీక్షను కొనసాగిస్తారు. ఇస్లాం మతం ఆచారాల ప్రకారం, ఉపవాస దీక్షను విరమించడానికి, ఉపవాస దీక్ష ప్రారంభించే ముందు సెహ్రీ, ఇఫ్తార్ నిర్వహిస్తారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం, రంజాన్ తొమ్మిదో నెలలో.. అది కూడా నెలవంక దర్శనం తర్వాతే ప్రారంభమవుతుంది. ముస్లిం మత విశ్వాసాల ప్రకారం రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను పాటించాలి. వీటిని మూడు అష్రాలుగా విభజించారు. తొలి పది రోజుల ఉపవాస కాలాన్ని రహ్మత్ అని, ఈ సమయం దయకు సంబంధించినదిగా, రెండోసారి వచ్చే 10 రోజుల కాలాన్ని బర్కత్ అని, ఇది ఆశీస్సులతో కూడినదిగా, చివరి 10 రోజుల్లో వచ్చే ఉపవాస కాలాన్ని మగ్ఫిరత్ అని, అంటే క్షమాపణకు సంబంధించనదిగా పెద్దలు చెబుతారు. ఈ సందర్భంగా రంజాన్ మాసంలో వచ్చే సెహ్రీ, ఇఫ్తార్ వివరాలను, రంజాన్ ఉపవాస ప్రాముఖ్యత గురించి తెలుసుకుందాం...



**సెహ్రీతో ఉపవాసం ప్రారంభం..**

రంజాన్ మాసం ప్రారంభం అయ్యిందంటే చాలు ముస్లింలందరూ ఉపవాస దీక్షలను ప్రారంభిస్తారు. అరబిక్ నిఘంటువులో ఉపవాసాన్ని సౌమ్ అని అంటారు. ఫార్సీలో ఉపవాసాన్ని రోజా అని అంటారు. ఈ ఏడాది పవిత్ర మాసం మార్చి 02వ తేదీ ఆదివారం నుంచి ప్రారంభమమైంది. సూర్యోదయానికి ముందు సెహ్రీ నిర్వహిస్తారు.

**సెహ్రీకి ముందే ఆహారం..**

ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, సూర్యోదయానికి ముందు అంటే ఉదయం ఫజ్ర్ ఆజాన్తో ప్రారంభమవుతుంది. ఈ సమయంలో సెహ్రీ ప్రారంభమవుతుంది. అంటే రంజాన్ మాసంలో సూర్యోదయానికి ముందే ఆహారం తీసుకుంటారు. దీన్నే సెహ్రీ అంటారు. ఈ సెహ్రీ సమయం ముందుగా నిర్ణయించబడుతుంది.

**ఇఫ్తార్ ప్రాముఖ్యత..**

రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేపట్టే వారందరూ పగటిపూట ఏమీ తినకుండా, తాగకుండా సాయంత్రం నమాజ్ చేసి ఖర్జూర పండ్లతో పాటు ఇతర పండ్లను తిని ఉపవాసాన్ని విరమిస్తారు. సాయంత్రం సూర్యుడు అస్తమించిన సమయాన్ని మగ్రిబ్ అంటారు. దీన్నే ఇఫ్తార్ అంటారు. ఈ సమయంలో ఉపవాసాన్ని విరమించి ఆహారం తీసుకుంటారు. అంటే సెహ్రీకి ముందు ఇఫ్తార్ తర్వాత ఏదైనా తింటారు.. తాగుతారు.

- హైదరాబాద్ నగరంలో ఉదయం 5:20 గంటలకు సెహ్రీ ప్రారంభమవుతుంది.



సాయంత్రం 6:24 గంటలకు ఇఫ్తార్ ఉంటుంది.

**ఉపవాస దీక్ష నియమాలు..**

రంజాన్ మాసంలో నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు కొనసాగిస్తారు. ఉపవాసం ఉన్న వారు కనీసం నోట్లో లాలాజలాన్ని కూడా మింగరు. కనీసం నీరు కూడా తాగరు. మార్చి 02వ తేదీన ప్రారంభమైన రంజాన్ మాసం వచ్చే నెల అంటే 31న మార్చి 2025న ముగుస్తుంది. అయితే నెలవంక కనిపించాకే పండుగ తేదీని నిర్ణయిస్తారు. ఆ మరుసటి రోజే ఈద్–ఉల్–ఫితర్ పండుగను జరుపుకుంటారు.

- ఉపవాసం ఉండే వారు ప్రతిరోజూ కచ్చితంగా ఐదుసార్లు ప్రార్థన చేయాలి.
- పవిత్ర రంజాన్ మాసంలో జకాత్ అంటే దానం చేయడం అని అర్థం.
- జకాత్లో భాగంగా తమ ఏడాది సంపాదనలో కనీసం రెండున్నర శాతం నిరుపేదలకు దానం చేయాలి. ఇలా చేయడం వల్ల శుభఫలితాలొస్తాయని నమ్ముతారు.
- ఈ మాసంలో చెడు ఆలోచనలకు దూరంగా ఉండి అల్లాహ్పై విశ్వాసం ఉంచి, స్వచ్ఛమైన మనసుతో ఉపవాస దీక్షను కొనసాగించాలి.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
7 మార్చి 2025




# 25 పరుగులతో సంతోషమా?: సునీల్ గావస్కర్

భారత సారథి రోహిత్ శర్మ ఫామ్‌పై వస్తున్న విమర్శలను ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కొట్టి పడేశాడు. జట్టు కెప్టెన్‌గా రోహిత్ దూకుడుగా ఆడుతుంటే డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం భిన్నంగా ఉంటోందని గంభీర్ వ్యాఖ్యానించాడు. అయితే, ఈ వ్యాఖ్యలపై క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తప్పుబట్టాడు. కేవలం 25 పరుగులతో కాదు.. 25 ఓవర్ల వరకూ క్రీజ్‌లో ఉండేందుకు ప్రయత్నించాలని సూచించాడు. "గత రెండేళ్లుగా రోహిత్ ఆడే తీరు ఇలానే ఉంటుంది. గత వన్డే ప్రపంచ కప్ నుంచి ప్రారంభమైంది. ఇప్పటికీ అదే ఫార్ములాను ఫాలో అవుతున్నాడు. కొన్నిసార్లు విజయవంతమైనప్పటికీ.. అతడి టాలెంట్కు తగ్గ ఇన్నింగ్స్‌లు మాత్రం రావడం లేదు. ఇతరుల తో పోలిస్తే అద్భుతమైన షాట్లు కొట్టగలిగే నైపుణ్యం అతడి సొంతం. ఇదంతా నేను అభిమానుల కోణంలో మాట్లాడా. అయితే, జట్టుపరంగా నేనేమీ మాట్లాడలేదు. ఒకవేళ అతడు కనీసం 25 ఓవర్లు క్రీజ్‌లో ఉంటే భారత్ కనీసం 180 నుంచి 200 పరుగులు చేస్తుంది. అప్పటికి కేవలం రెండు వికెట్లను మాత్రమే కోల్పోయి ఉందనుకుందాం.. ఆ తర్వాత వచ్చే బ్యాటర్లు దూకుడుగా ఆడే అవకాశం ఉంటుంది. అప్పుడు 350 పరుగులను చేరడం చాలా సులువవుతుంది. ఇప్పుడు రోహిత్ను దూకుడుగా ఆడవద్దని చెప్పడం లేదు. కానీ, సగం ఓవర్ల వరకైనా అతడు క్రీజ్‌లో ఉండేందుకు ప్రయత్నించాలి. అప్పుడు భారత్ విజయం పై తప్పకుండా ప్రభావం చూపిస్తాడు. ఓ బ్యాటర్‌గా నువ్వు 25-30 పరుగుల తో సంతోషంగా ఉండగలవా? ఉండలేవని అనుకుంటున్నా. అందుకే, నేనొక మాట చెబుతున్నా. ఎక్కువగా ఉండాలంటే ఎప్పుడు ఏడెనిమిది ఓవర్లలోనే ఔట్ కాకూడదు." అని తెలిపాడు.

# సన్ రైజర్స్‌కు షాక్.. గాయంతో బౌలర్ దూరం



2025 ఐపీఎల్ ప్రారంభానికి ముందే సన్రైజర్స్ హైదరాబాద్కు గాయల బెడద మొదలైంది. కాలి గాయం కారణంగా ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ బ్రైడాన్ కార్స్ రానున్న ఐపీఎల్ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. దీంతో మేనేజ్మెంట్ అతడి రిప్లేస్మెంట్ ప్రకటించింది. అతడి స్థానాన్ని 27 ఏళ్ల సౌతాఫ్రికా ప్లేయర్ వియాన్ ముల్డార్ భర్తీ చేయనున్నట్లు తాజాగా సోషల్ మీడియా లో అనౌన్స్ చేసింది. సౌతాఫ్రికా ఆల్రౌండర్ ముల్డార్ ను సన్రైజర్స్ రూ.75 లక్షలకు సొంతం చేసుకుంది. అతడు 18 టెస్టులు, 25వన్డే, 11 టీ20 ల్లో సౌతాఫ్రికా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. అన్ని ఫార్మాట్ల లో కలిపి 59 వికెట్లు పడగొట్టాడు. కాగా, రీసెంట్ గా కివీస్తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్లోనూ ముల్డార్ బరిలోకి దిగాడు. బౌలింగ్లో 48 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టిన ముల్డార్, బ్యాటింగ్ లో 8 పరుగులు చేశాడు. కాగా, గతేడాది జరిగిన మెగా వేలంలో ఇంగ్లాండ్ కు చెందిన కార్స్ ను సన్రైజర్స్ రూ.కోటికి కొనుగోలు చేసింది. అయితే అతడు ఛాంపియన్స్ ట్రోఫీ లో ఆస్ట్రేలియా తో మ్యాచ్ లో గాయపడ్డాడు. గాయం తీవ్రత పెద్దది కావడం వల్ల అతడు రానున్న ఐపీఎల్ టోర్నీ కి దూరం కావాల్సి వచ్చింది. 2025 ఐపీఎల్ లో హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం లో మొత్తం 9 మ్యాచ్లు జరగనున్నాయి. అందులో 7 లీగ్ మ్యాచ్లు కాగా, 2 క్వాలిఫైయర్ గేమ్స్. అయితే ఈసారి ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. సీటింగ్, పెయింటింగ్, వాటర్, టాయిలెట్స్తోపాటు స్టేడియం రెనోవేషన్ పనులు ప్రారంభించారు. ఈ విషయాన్ని హెచ్సీఏ ప్రెసిడెండ్ జగన్ మోహన్ రావు ఈటీవీ భారత్ కు రీసెంట్ గా ఇచ్చిన ఇంటర్వ్యూ లో చెప్పారు.

# రేపటి నుంచే హైదరాబాద్ మ్యాచ్‌ల టికెట్లు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ షెడ్యూల్ ని బిసిసిఐ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ 18వ సీజన్ లోని మొదటి మ్యాచ్ మార్చ్ 22న కలకత్తా నైట్ రైడర్స్ – రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య కలకత్తాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగబోతోంది. ఇక ఈ ఐపీఎల్ లోని మొత్తం మ్యాచులు 13 నగరాల్లో 10 జట్ల మధ్య 74 మ్యాచులు జరుగుతాయి. వీటిలో ప్లే ఆఫ్ మ్యాచ్‌లు కూడా ఉన్నాయి. లీగ్ మ్యాచ్ లు మార్చి 22 నుండి మే 18 వరకు జరుగుతాయి. ఇక ఐపీఎల్ 2025 టైటిల్ వేటను సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు మార్చి 23న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌తో ప్రారంభించనుంది. ఈ మ్యాచ్ హైదరాబాద్ వేదిక గా మధ్యాహ్నం 3:30 గంటలకు ప్రారంభం అవుతుంది. గత సంవత్సరం అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ కీ చేరిన హైదరాబాద్ జట్టు.. చివరి మెట్టుపై బోల్తా పడింది. కానీ ఈసారి అలాంటి తప్పు చేయకూడదనే పట్టుదలతో ఉంది ఆరెంజ్ ఆర్మీ. ఈసారి హైదరాబాద్ వేదికగా 7 లీగ్ దశ మ్యాచ్ లతోపాటు.. క్వాలిఫైయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్లు జరుగుతాయి. ఒకవేళ ఈ 18 సీజన్ లో ఆరెంజ్ ఆర్మీ ప్లే ఆఫ్స్ చేరితే.. ఏడు కంటే ఎక్కువ మ్యాచ్లను హోమ్ గ్రౌండ్ ఉప్పల్ వేదికగా ఆడనుంది. ఇక హైదరాబాద్ వేదికగా జరిగే మ్యాచ్‌ల తేదీల వివరాలను చూస్తే.. మార్చి 23న రాజస్థాన్ రాయల్స్‌తో, మార్చ్ 27న లక్నో సూపర్ జెయింట్స్‌తో, ఏప్రిల్ 6న గుజరాత్ టైటాన్స్ తో, ఏప్రిల్ 12న పంజాబ్ కింగ్స్‌తో, ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్‌తో, మే 5న ఢిల్లీ క్యాపిటల్స్ తో, మే 10న కలకత్తా నైట్ రైడర్స్ తో.. ఉప్పల్ వేదికగా తలపడుతుంది హైదరాబాద్ జట్టు. అయితే ఈ సీజన్‌లో హైదరాబాద్ తన తొలి మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ తో మార్చ్ 23న ఆడబోతోంది. అలాగే మార్చి 27న లక్నోతో తలపడబోతోంది. ఈ నేపథ్యంలో ఈ రెండు మ్యాచ్ లకి సంబంధించిన టికెట్లను రిలీజ్ చేయబోతున్నారు. ఈ మేరకు సన్రైజర్స్ హైదరాబాద్ తన ఎక్స్ ట్విట్టర్‌ఊ ఓ ఆఫర్ నీ ప్రకటించింది. ఈ మ్యాచ్ లకు సంబంధించి రెండు టికెట్ల ను కొనుగోలు చేస్తే ఒక ఒక సన్రైజర్స్ హైదరాబాద్ జెర్సీని ఉచితంగా పొందవచ్చని పేర్కొంది. ఈ టికెట్లు మార్చ్ 7 గురువారం రోజున ఉదయం 11 గంటలకు రిలీజ్ కానున్నాయి. మరోవైపు ఉప్పల్ స్టేడియంలో పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే ప్రాక్టీస్ క్యాంప్ ప్రారంభం కావడంతో స్టేడియం భద్రతను కట్టుదిట్టం చేశారు. స్టేడియం లో ప్రేక్షకులతో పాటు స్పోర్ట్స్ జర్నలిస్టుల కు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్షనపల్లి జగన్ మోహన్ రావు.

# అందరి ఆశలు.. కోహ్లీ పైనే




## • ఫైనల్లో విరాట్ మెరుస్తాడా
## • ఐసీసీ టోర్నీల్లో కోహ్లీ రికార్డు ఎలా ఉంది

చాంపియన్స్ ట్రోఫీ 2025 ఆఖరి అంకానికి చేరుకుంది. ఇండియా, న్యూజీలాండ్ జట్లు ఆదివారం దుబాయ్ వేదికగా ఫైనల్‌లో తలపడనున్నాయి. ఈ రెండు జట్లు కూడా ఫైనల్ బెర్త్ సాధించడానికి అర్హత కలిగినవే. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమిష్టిగా రాణిస్తూ తుది పోరుకు చేరుకున్నాయి. బౌలింగ్‌లో భారత జట్టు ఊహించిన దాని కంటే ఎక్కువగానే రాణిస్తోంది. బుమ్రా లేకపోయినా.. భారత్ ఆడిన నాలుగు మ్యాచ్లలో కూడా ప్రత్యర్థి జట్లను ఆలౌట్ చేసింది. మహ్మద్ షమి, వరుణ్ చక్రవర్తి జట్టుకు కీలక సమయాల్లో బ్రేక్ త్రూలను అందిస్తున్నారు. ఇక బ్యాటింగ్ విషయానికి వస్తే టాపార్డర్‌లో రోహిత్ వరుసగా విఫలమవుతుండటం ఆందోళనకరంగా ఉంది. మిడిల్ ఆర్డర్లో శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ నిలకడగా రాణిస్తున్నారు. అయితే ఫైనల్లో భారత జట్టు భారాన్ని ఎక్కువగా మోసే బాధ్యత విరాట్ కోహ్లీ పైనే ఉంది. భారత అభిమాను లే కాకుండా.. కివీస్ అభిమానులు కూడా కోహ్లీపై ఒక కన్నేసి ఉంచారు. కోహ్లీ రాణిస్తేనే భారత జట్టు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తుందని విశ్లేషకులు కూడా అంచనా వేస్తున్నారు. విరాట్ కోహ్లీ మరో సారి ఐసీసీ టోర్నమెంట్ ఫైనల్ ఆడబోతున్నారు. మోడ్రన్ డే మాసర్ట్‌గా పేరున్న కోహ్లీ ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో ఘనతలు సాధించాడు. వన్డే వరల్డ్ కప్, టీ20 వరల్డ్ కప్, చాంపియన్స్ ట్రోఫీ అతని ఖాతాలో ఉన్నాయి. అయితే రెండో సారి చాంపియన్స్ ట్రోఫీ సాధించాలని కోహ్లీ కూడా ఊవ్వీళ్లూరుతున్నాడు. సెమీస్‌లో ఆస్ట్రేలియాపై అద్భుతమైన ఛేజ్ చేసిన కోహ్లీ.. న్యూజీలాండ్ మ్యాచ్‌కు సన్నద్ధం అవుతున్నాడు. ఇటీవల న్యూజీలాండ్ సిరీస్‌తో జరిగిన సిరీస్‌లో భారత జట్టు పేలవ ప్రదర్శన చేసింది. ఇక 2000లో ఐసీసీ నాకౌట్ ట్రోఫీ లో భారత్ ను ఓడించిన న్యూజీలాండ్ జట్టు పై ప్రతీకారం తీర్చుకోవాలని కూడా అభిమానులు కోరుకుంటున్నారు. ఈ లక్ష్యం నెరవేరాలంటే భారమంతా విరాట్ కోహ్లీపై నే ఉంది. ఐసీసీ ఫైనల్స్‌లో కోహ్లీకి మంచి ట్రాక్ రికార్డే ఉంది. దీంతో ఈ సారి కూడా ఆ రికార్డును కొనసాగిస్తాడని అభిమానులు భావిస్తున్నారు. మేజర్ టోర్నీలు, ఫైనల్స్ వంటి మ్యాచ్ల లో కోహ్లీకి ఉన్న రికార్డు మరి ఏ ఇతర క్రికెటర్కు లేదు. అనేక సందర్భాల్లో జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు మూల స్తంభంలా నిలబడి పోరాడాడు. ముఖ్యంగా ఛేజింగ్‌లో కోహ్లీ రికార్డులు అనన్య సామాన్యమైనవి. ఐసీసీ ఫైనల్స్‌లో కోహ్లీ ఇప్పటి వరకు 41.0 సగటుతో 410 పరుగులు చేశాడు. కోహ్లీ మొత్తంగా 9 ఐసీసీ ఫైనల్స్ ఆడగా.. మొదటి రెండు సార్లు భారత జట్టు విజయాలు నమోదు చేసింది. కోహ్లీ తొలి సారి 2011లో ఐసీసీ వన్డే వరల్డ్ కప్ ఫైనల్ ఆడాడు. ఇక ఆ తర్వాత 2013 చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ కూడా ఆడాడు. ఈ రెండు ఫైనల్స్లో భారత జట్టు విజయం సాధించి.. చాంపియన్లుగా నిలిచింది. 2014 టీ20 వరల్డ్ కప్‌లో శ్రీలంక పై 77 పరుగులు చేశాడు. కానీ ఆ మ్యాచ్ లో భారత్ ఓడిపోయింది. 2021, 2023 టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్స్‌లో కోహ్లీ ఆడాడు. రెండు సార్లు భారత్ గెలవలేకపోయింది. 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై 54 పరుగులు చేశాడు. కానీ అప్పుడు కూడా భారత్‌కు లక్కు లేకుండా పోయింది. ఇక 2024 టీ20 వరల్డ్ కప్లో బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. సౌత్ ఆఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో 76 పరుగులు చేశాడు. ఆ మ్యాచ్ లో కోహ్లీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా గెలుచుకున్నాడు. ఐసీసీ ఫైనల్స్ రికార్డులు పరిశీలిస్తే.. కోహ్లీ రాణిస్తే ఆ మ్యాచ్ తప్పకుండా భారత్ గెలుస్తుంది. కాబట్టి ఈ సారి కూడా కోహ్లీ ఒక హీరోయిక్ ఇన్నింగ్స్ ఆడాలని భారత జట్టు అభిమానులంతా ఎదురు చూస్తున్నారు.

# రూల్ పై నిషేధాన్ని ఎత్తివేయండి..
# ఐసీసీకి కీలక రిక్వెస్ట్

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కి భారత స్టార్ పేసర్ మహ్మద్ షమీ కీలక విజ్ఞప్తి చేశాడు. బంతిపై ఉమ్ము రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని కోరాడు. కరోనా కారణంగా 2022లో బంతి కి ఉమ్ము రాయడంపై ఐసీసీ నిషేధం విధించింది. వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండటానికి అప్పుడు ఈ నిర్ణయం తీసుకుంది. రివర్స్ స్వింగ్ రాబట్టానికి పేసర్లు బంతికి ఒకవైపు లాలాజలం అప్లై చేస్తారు. అయితే, నిషేధం విధించిన తర్వాత ఆటగాళ్లు చెమటను ఉపయోగిస్తున్నారు. దుబాయ్‌లో ఓ మీడియా సంస్థతో షమీ మాట్లాడుతూ.. సెలైవా వాడకాన్ని తిరిగి అనుమతించాలని కోరాడు. 'మేము బంతిని రివర్స్ చేయడానికి ప్రయత్నిస్తున్నాం. కానీ, సెలైవా లేకుండా అలా చేయడం చాలా కష్టం. సెలైవాను అనుమతించాలని మేము నిరంతరం కోరుతూనే ఉన్నాం. రివర్స్ స్వింగ్ ద్వారా ఆట మరింత ఆసక్తికరం గా మారుతుంది.' అని షమీ తెలిపాడు.




# రోహిత్ గణాంకాలతో పనిలేదు



టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ అగ్రెసివ్ బ్యాటింగ్ పై వస్తున్న విమర్శలను హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తిప్పి కొట్టాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ దూకుడు గా ఆడుతూ వికెట్ పారేసుకుంటున్న నేపథ్యంలో అతడి ఫ్యూచర్ కెరీర్ పై మీడియా ప్రశ్నించింది. దీనికి గంభీర్ సమాధానమిచ్చాడు. రోహిత్ దూకుడైన బ్యాటింగ్ జట్టులో భరోసా నింపుతుందని పేర్కొన్నాడు. ఒక కోచ్ గా తాము జట్టు పై అతడి ఇంపాక్ట్ మాత్రమే చూస్తామని అన్నాడు. 'ఓ కెప్టెన్ దూకుడుగా ఆడినట్లైతే, ఆ జట్టుకు భరోసా కలుగుతుంది. ఆలాగే టాపార్డర్ లో రోహిత్ తన అగ్రెసివ్ బ్యాటింగ్ తో, డ్రెస్సింగ్ రూమ్కు పాజిటివ్ సందేశం పంపుతాడు. అతడి బ్యాటింగ్ అప్రోచ్ మాకు భరోసా కలిగిస్తుంది. ఒక జర్నలిస్ట్ గా, విశ్లేషకులు గా మీరు ప్లేయర్ గణాంకాలు, యావరేజ్ చూస్తారు. కానీ, ఓ కోచ్గా గణాంకాలు, యావరేజ్ తో మాకు పనిలేదు. మేము కేవలం జట్టు పై అతడి ప్రభావాన్నే చూస్తాం. కెప్టెన్ గా జట్టును ముందుకు నడిపిస్తున్నాడా? లేదా అనేదే మాకు ముఖ్యం. ఇదే మీకు, మాకు మధ్య తేడా' అని గంభీర్ అన్నాడు. కాగా, ఒకే వేదిక పై ఆడుతుండడం భారత్ కు కలిసొస్తుందని పలువురు మాజీలు విమర్శించారు. దీనిపైనా గంభీర్ స్పందించాడు. కొందరికి ఇదే పనిగా ఉందని, సమాజంలో వారు ఎదిగేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారని తెలిపాడు. 'దుబాయ్ వేదిక మాకు తటస్థమైన స్టేడియం. టోర్నీలో ఇతర జట్ల మాదిరిగానే మాకూ కొత్తే. చివరి గా ఇక్కడ మేం ఎప్పుడు ఆడామనేది గుర్తు లేదు. టోర్నీలో మొదటి నుంచి మేం ప్లానింగ్ ప్రకారమే ఆడాం. తుది జట్టులోనూ ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లను తీసుకోవాలని అనుకున్నాం. అందుకు తగినట్లుగానే ముందుకుసాగాం.

# స్టీవ్ స్మిత్ షాకింగ్ డెసిషన్




ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డేలకు గుడ్ బై చెబుతున్నట్లు బుధవారం ప్రకటన చేశాడు. వన్డే క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇదే సరైన సమయం అని స్మిత్ పేర్కొన్నాడు. ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియాకు స్మిత్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ టోర్నీలో జట్టును సెమీస్కు చేర్చాడు. సెమీ ఫైనల్ లో భారత్ పై ఓటమి తర్వాత స్మిత్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కాగా, వన్డేలకు గుడ్ బై చెప్పిన స్మిత్, టీ20, టెస్టుల్లో కొనసాగనున్నాడు. 'జాతీయ జట్టు తరఫున ఆడటం ఎప్పుడూ గర్వకారణమే. వన్డేల్లో ప్రతి క్షణాన్ని ఆస్వాదించా. ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయి. రెండు వరల్డ్ కప్లో సభ్యుడిగా ఉన్నా. ఇప్పుడు ఈ నిర్ణయంతో వన్డే ప్రపంచ కప్ 2027 కోసం జట్టును సన్నద్ధం చేసేందుకు ఆసీస్ మేనేజ్మెంట్కు అవకాశం వచ్చినట్లవుతుంది. ఇప్పటికీ టెస్టు క్రికెటే నాకు తొలి ప్రాధాన్యం. ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్ కు చేరుకున్నాం. వెస్టిండీస్, ఇంగ్లాండ్తో టెస్టు సిరీస్లు ఉన్నాయి. టెస్టుల్లో మరికొంత కాలం ఆడగలనని భావిస్తున్నా' అని స్మిత్ వెల్లడించాడు. కాగా, 2010లో వన్డేల్లో అరంగేట్రం చేసిన స్మిత్ 15 ఏళ్లు ఆసీస్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. తన కెరీర్‌లో 170 వన్డే మ్యాచ్‌లు ఆడిన స్మిత్ 43 సగటు తో 5800 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 34 హాఫ్ సెంచరీ లు ఉన్నాయి. 2015, 2023 వన్డే వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్‌లో స్మిత్ సభ్యుడు.

# సీనియర్లపై నిర్ణయం ఆ తర్వాతే!

ఛాంపియన్స్ ట్రోఫీ ముగిశాక భారత వన్డే జట్టు ఎలా ఉండబోతోంది? సీనియర్లు కొనసాగుతారా? ఇంకో రెండున్నరేళ్ల తర్వాత వన్డే ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో కుర్రాళ్ల తో జట్టును నింపేస్తారా? ఫైనల్ కు ముందు టీమ్ ఇండియా కోచ్ గౌతం గంభీర్‌కు ఎదురైన ప్రశ్నలు ఇవి. అయితే అతడు సమాధానం చెప్పేందుకు ఇష్టపడలేదు. ఫైనల్ ముగిసిన తర్వాత భవిష్యత్‌పై ఆలోచిస్తామని చెప్పాడు. "నేను వీలైనంతగా వర్తమానంలో ఉండేందుకు ప్రయత్నిస్తా. ప్రస్తుతం మా దృష్టంతా 9వ తేదీ జరిగే ఫైనల్ గురించే. ఆ తర్వాత దీర్ఘకాల ప్రణాళికపై చర్చిస్తాం" అని చెప్పాడు. రోహిత్ ఇంకెంతకాలం ఆడతాడని అనుకుంటున్నారు? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. "ఇంకా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడాల్సివుంది. ఇప్పుడే ఏం చెప్పగలను. జట్టు కెప్టెన్‌గా అతడు దూకుడుగా ఆడుతుంటే డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం భిన్నంగా ఉంటోంది. భయంలేని క్రికెట్నే మేం ఆడాలనుకుంటున్నాం. మీరు (విశ్లేషకులు) అంకెలు, సగటు లెక్కలోకి తీసుకుంటారు. మేం ఓ ఇన్నింగ్స్ మిగతా జట్టుపై చూపిన ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుంటాం. ముందు కెప్టెన్ ధైర్యంగా ఆడితే.. అంతకంటే కావాల్సింది ఏముంది" అని చెప్పాడు. తాము ఇంకా అసలైన ఆట ఆడలేదని, ఫైనల్లో ఆ ఆట ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తామని గంభీర్ అన్నాడు.

# సైలెంట్ కిల్లర్ కేఎల్ రాహుల్



టీమ్ ఇండియా లో సైలెంట్ కిల్లర్ కేఎల్ రాహుల్‌ను మాజీ క్రికెటర్ సిద్ధూ పొగడ్తలతో ముంచెత్తాడు. జట్టుకు ఏ అవసరం ఉన్నా.. అతడు బాధ్యత తీసుకొనేందుకు సిద్ధంగా ఉంటాడన్నాడు. స్టార్ స్పోర్ట్స్‌లో జరిగిన కార్యక్రమంలో సిద్ధూ మాట్లాడుతూ.. "మీరు కేఎల్ రాహుల్ ను చూడండి.. స్పేర్ టైర్‌ను కూడా అలా వాడి ఉండరు. మీరు అతడితో వికెట్ కీపింగ్ చేయిస్తారు.. ఆరో స్థానంలో బ్యాటింగ్ కి దింపుతారు.. ఒక్కోసారి ఓపెనింగ్‌కి పంపిస్తారు. ఇక బీజీటీ (బోర్డర్ గావస్కర్ ట్రోఫీ) వచ్చిందంటే.. పేసర్లను తట్టుకోవడానికి మూడో స్థానంలో వెళ్లు గురూ అంటారు. మళ్లీ ఓపెనింగ్ చేయి అంటారు. అసలు వన్డే క్రికెట్‌లో ఓపెనింగ్ చాలా తేలిక.. కానీ, టెస్ట్ క్రికెట్ ఇన్నింగ్స్ ప్రారంభించడం ఈ భూమ్మీద అత్యంత కష్టమైన పని. మీకు ఎక్కడ పరిస్థితి సంక్లిష్టంగా ఉంటుందో.. అక్కడే ఆడమని రాహుల్ను కోరతారు.. అతడు అంగీకరిస్తాడు. ఏనాడు కాదనడు. ఇదీ.. నిస్వార్థమైన ఆటతీరు. దేశం కోసం నిస్వార్థంగా త్యాగం చేసేవారు గొప్పవారు. ఇలానే భగత్ సింగ్ చేశారు. అందుకే ఆయనకు అంత పేరొచ్చింది" అని సిద్ధూ తనదైన శైలి లో భావోద్వేగం గా చెప్పాడు. ఛాంపియన్స్ ట్రోఫీ లో కేఎల్ రాహుల్ తన కెరీర్ లో 3,000 పరుగులు పూర్తి చేశాడు. ఆస్ట్రేలియాపై సెమీస్‌లో కేవలం 34 బంతుల్లో 42 పరుగులు సాధించి జట్టుపై ఒత్తిడి తగ్గించి విజయం అందించాడు. కెరీర్‌లో 84 వన్డేలు ఆడిన రాహుల్ 3,009 పరుగులు చేశాడు. 88 స్ట్రైక్ రేట్‌తో.. 48.53 సగటుతో ఆడాడు. మొత్తం ఏడు శతకాలు, 18 అర్ధశతకాలు అతడి పేరిట ఉన్నాయి. ఇక ఐసీసీ టోర్నీల్లో 24 మ్యాచ్లు ఆడి 61 సగటుతో 919 పరుగులు చేశాడు. వీటిల్లో రెండు శతకాలు, నాలుగు అర్ధశతకాలు ఉన్నాయి.

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# మార్చి 27న విక్రమ్ వీర ధీర సూరన్ పార్ట్ 2



చియాన్ విక్రమ్ మోఎస్ట్ ఎవైటెడ్ యాక్షన్-ప్యాక్డ్ మూవీ వీర ధీర సూరన్ పార్ట్ 2. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ వంటి అద్భుతమైన నటులు ఉన్నారు. హెచ్.ఆర్. పిక్చర్స్ రియా శిబు నిర్మించిన 'వీర ధీర సూరన్ పార్ట్ 2' ఒక యాక్షన్ థ్రిల్లర్, ఇది ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఇప్పటికే రీలీజైన ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు, ఈ చిత్రం మార్చి 27, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అఫీషియల్ గా ప్రకటించారు. తెలుగులో ఎన్వీఆర్ సినిమాస్ ద్వారా ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జి.కె. ప్రసన్న ఎడిటింగ్ వర్క్ పర్యవేక్షిస్తున్నారు సి.ఎస్. బాలచందర్ ఆర్ట్ డైరెక్టర్.

# కింగ్‌స్టన్ ఛాలెంజింగ్ ప్రాజెక్ట్



జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించడంతో పాటు నిర్మించిన సినిమా "కింగ్‌స్టన్'. తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్, జీ స్టూడియోస్ సంస్థలపై రూపొందింది. ఇండియాలో ఫస్ట్ సి అడ్వెంచర్ థ్రిల్లర్ ఇది. ఇందులో దివ్యభారతి హీరోయిన్. 'బ్యాచిలర్' తర్వాత జీవీ ప్రకాష్ కుమార్ సరసన ఆవిడ మరోసారి నటించారు. శుక్రవారం సినిమా విడుదల అవుతున్న సందర్భంగా టాలీవుడ్ మీడియాతో ముచ్చటించారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు...

**హాయ్... దివ్యభారతి గారు! ఎలా ఉన్నారు?**

నేను చాలా బావున్నాను అండీ. "కింగ్‌స్టన్ ' పబ్లిసిటీ కోసం హైదరాబాద్ రావడం సంతోషంగా ఉంది. లాస్ట్ ఇయర్ 'మహారాజా'లో మీరు కనిపించింది కాసేపే అయినా మంచి ఇంపాక్ట్ చూపించారు! థాంక్యూ. ఆ సినిమా తెలుగులోనూ మంచి విజయం సాధించింది. తమిళంలో నా పాత్రకు ఎంత మంచి పేరు వచ్చిందో... తెలుగులోనూ అంతే మంచి పేరు వచ్చింది. ఇక్కడ నుంచి ఎన్నో ప్రశంసలు రావడం సంతోషంగా ఉంది.

'బ్యాచిలర్'తో జీవీ ప్రకాష్ కుమార్‌తో మీ పెయిర్‌కి మంచి పేరు వచ్చింది. మళ్ళీ ఈ సినిమాతో కాంబినేషన్ రిపీట్ అవుతోంది.

అవును. 'బ్యాచిలర్' మంచి హిట్. అది తెలుగులో విడుదల చేస్తారని అనుకోలేదు. తెలుగులో రిలీజ్ చేశాక మంచి పేరు వచ్చింది. ఆ సినిమాతో కంపేర్ చేస్తే ఇది చాలా డిఫరెంట్ మూవీ. ఇది ఇండియాస్ ఫస్ట్ సీ అడ్వెంచర్ థ్రిల్లర్ సినిమా. అందులోనూ జీవీ ప్రకాష్ కుమార్ నిర్మాతగా చేస్తున్న తొలి సినిమా "కింగ్‌స్టన్ 'లో నేను నటించడం సంతోషంగా ఉంది. ఫస్ట్ నాకు ఆఫర్ వచ్చినప్పుడు ఆయన ఒక్కరే నిర్మాత. తర్వాత జీ స్టూడియోస్ వచ్చింది. సినిమా కోసం జీవీ ప్రకాష్ కుమార్ చాలా కష్టపడ్డారు.

**"కింగ్‌స్టన్' 'లో యాక్షన్ సీన్లు చేసేటప్పుడు గాయాలు అయ్యాయని జీవీ ప్రకాష్ తెలిపారు. మరి మీకు?**

నాకు ఎటువంటి గాయాలు కాలేదు. మా యాక్షన్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ యాక్షన్ సీన్స్ కోసం కొంత ప్రిపేర్ అయ్యాను.

**సాధారణంగా హీరోయిన్లకు యాక్షన్ సీన్లు చేసే అవకాశం రాదు కదా!**

అవును. చాలా అరుదుగా ఇటువంటి క్యారెక్టర్లు లభిస్తాయి. ఫస్ట్ యాక్షన్ చేయడం కొంత థ్రిల్లింగ్ ఫీలింగ్. ఇందులో నేను రోప్ సీన్స్ చేశా. యాక్షన్ సీన్స్ చేయడం ఎంత కష్టం అనేది తెలిసింది. ఇటువంటి ఛాలెంజింగ్ ప్రాజెక్ట్ మరొకటి నాకు వస్తుందో లేదో తెలియదు. ఆల్రెడీ సినిమా చూశా. హ్యాపీగా ఉన్నాను. ఆడియన్స్ ఎప్పుడు సినిమా చూస్తారా? అని ఎగ్జైటెడ్ గా ఉన్నాను.

**"కింగ్‌స్టన్' 'లో మీ క్యారెక్టర్ గురించి చెబుతారా?**

'బ్యాచిలర్'లో నేను సిటీ గాళ్ రోల్ చేస్తే... "కింగ్‌స్టన్' 'లో ఒక పల్లెటూరి అమ్మాయి రోల్ చేశారు. చేపలు పట్టడం ఆ ఊరి ప్రజల జీవనాధారం. సముద్ర తీరంలోని ఆ ఊరంతా మత్యకారులు ఉంటారు. వాళ్ళు సముద్రంలో చేపలు పట్టడానికి ఎందుకు వెళ్లడం మానేశారు? వాళ్ళకు ఉన్న శాపం ఏమిటి? దాన్ని హీరో హీరోయిన్లు ఏం చేశారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. నాది హీరో గాళ్ ఫ్రెండ్ రోల్.

# 'రా రాజా' అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది



మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది ఇదివరకు వరల్డ్ వైడ్‌గా ఎవ్వరూ సాహసం చేయని ఓ జానర్. ఇలా ఆర్టిస్టుల్ని చూపించకుండా, అసలు ఎవ్వరూ కనిపించకుండా సినిమాను చూపించడం మామూలు విషయం కాదు. కానీ అలాంటి ఓ విభిన్న ప్రయత్నం చేస్తూ తీసిన చిత్రమే 'రా రాజా'. శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ సినిమా మీద అంచనాలు పెంచేసింది. ఈ చిత్రాన్ని మార్చి 7న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో దర్శక, నిర్మాత బి.శివ ప్రసాద్ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆయన చెప్పిన విశేషాలివే..

**దర్శక, నిర్మాతగా మీ ప్రయాణం గురించి చెప్పండి?**

మాతృ సినిమాతో నిర్మాతగా మారాను. అయితే ఆ సినిమా టైంలోనే నాకు ఈ 'రా రాజా' ఆలోచన వచ్చింది. అలా నేనే నిర్మాతగా, దర్శకుడిగా ఈ ప్రాజెక్ట్ ప్రారంభించాను.

**మొహాలు చూపించకుండా సినిమా తీయడం అనే ఆలోచన ఎలా వచ్చింది?**

ప్రస్తుతం ఆడియెన్స్ ఎవ్వరూ కూడా హీరో హీరోయిన్ల పేర్లు, మొహాలు చూసి సినిమాలకు రావడం లేదు. ట్రెండ్ మారింది. కథ నచ్చితే, కంటెంట్ బాగుంటేనే మూవీని చూస్తున్నారు. అలా ఓ కంటెంట్ బేస్డ్, కథా ప్రాధాన్యమున్న చిత్రాన్ని తీయాలని అనుకున్నాను. అందుకే ఈ 'రా రాజా'ని ప్రారంభించాను.

**ఆర్టిస్టులెవ్వరూ కనిపించని ఈ 'రా రాజా' ఎలా ఉండోబోతోంది?**

సినిమాలో నటీనటులు ఎవ్వరూ కనిపించకపోయినా అన్ని రకాల ఎమోషన్స్ ఇందులో ఉంటాయి. అన్ని రకాల ఎమోషన్స్‌ను ఆడియెన్స్ ఫీల్ అవుతారు. లవ్, కామెడీ, హారర్ ఇలా ప్రతీ ఒక్కటీ ఇందులో ఉంటుంది. ఆద్యంతం అలరించేలా, అందరినీ చివరి వరకు ఎంగేజ్ చేసేలా ఉంటుంది.

**'రా రాజా' సినిమా కెమెరా వర్క్ గురించి చెప్పండి?**

రా రాజా సినిమాకి టెక్నికల్ టీం బలం. కెమెరామెన్ రాహుల్ శ్రీ వాత్సవ్ వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. ఆయనతో పని చేయడం చాలా ఈజీ. దర్శకుడికి ఏం కావాలో తెలుసుకుని పని చేస్తుంటారు. ఆయనతో పని చేయడం చాలా ఆనందంగా ఉంది.

# 'మిస్టర్ రెడ్డి'.. టీజర్ లాంచ్

టీఎన్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద గోల్డ్ మ్యాన్ రాజా (టి. నరసింహారావు-టీఎన్ఆర్) నటిస్తూ, నిర్మించిన చిత్రం 'మిస్టర్ రెడ్డి'. ఈ చిత్రానికి వెంకట్ వోలాద్రి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో టీఎన్ఆర్‌తో పాటుగా.. మహాదేవ్, అనుపమ ప్రకాష్, దీప్తి, భాస్కర్, మల్లికార్జున్, శంకర్ మహతి, రాధిక, ఏకే మణి, ఫణి వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లోని డైలాగ్స్, యాక్షన్ సీక్వెన్స్, ఎమోషన్స్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉన్నాయి. చిన్నతనంలో విడిపోయిన ప్రేమ జంట.. పెద్దయ్యాక మళ్లీ ఎదురు పడితే.. మళ్లీ ఆ ప్రేమ కోసం ప్రయత్నిస్తే ఎలా ఉంటుంది? అనే కాన్సెప్ట్‌తో మిస్టర్ రెడ్డి చిత్రాన్ని తెరకెక్కిం చారని టీజర్ చూస్తే అర్థం అవుతోంది. 'మ్యారేజ్ అంటే ఒప్పందం, సెటిల్మెంట్ కాదు.. జీవితాన్ని చివరి వరకు కలిసి పంచుకోవడం' అంటూ చెప్పే డైలాగ్ ఈ మూవీ కాన్సెప్ట్ ఏంటో చెప్పేస్తుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్, పట్నం సునీతా రెడ్డి, నల్లగొండ గద్దర్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.



# పూజా కార్యక్రమాలతో "మూకుతి అమ్మన్ 2"

నయనతార లీడ్ రోల్ లో సుందర్ సి దర్శకత్వంలో తమిళ చిత్ర పరిశ్రమలోని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలలో ఒకటైన వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి బిగ్గెస్ట్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్‌లలో ఒకటైన 'మూకుతి అమ్మన్ 2'ను నిర్మిస్తోంది. అవ్ని సినిమాక్స్ (పి) లిమిటెడ్, రౌడీ పిక్చర్స్



సహా నిర్మాతలుగా వున్నాయి. ఈ చిత్రం (మార్చి 6) రూ1 కోటి విలువైన అద్భుతమైన సెట్ వర్క్‌తో గ్రాండ్ పూజా వేడుకతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో చిత్ర నటీనటులు, సిబ్బందితో పాటు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు సునీల్ నారంగ్, జగదీష్, సి కళ్యాణ్ పాల్గొన్నారు. మూకుతి అమ్మన్ పార్ట్ 1 భారీ విజయాన్ని సాధించింది, తెలుగు డబ్బింగ్ వెర్షన్ అమ్మోరు తల్లికి బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ లభించింది. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ డాక్టర్ ఇషారి కె గణేష్ ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి మూకుతి అమ్మన్ 2ను భారీ స్థాయిలో విజువల్ వండర్ గా నిర్మిస్తున్నారు. ఈ స్టాండ్ ఎలోన్ మూవీ 'కింగ్ ఆఫ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్' - సుందర్ సి మిడాస్-టచ్‌తో ఫ్రాంచైజీని కలిగి ఉంటుంది. ఈ చిత్రంలో ప్రముఖ పాత్రలు పోషిస్తున్నారు.

# 'ఛావా' గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా తెలుగులో స్క్రీనింగ్



ఛత్రపతి శంభాజీ మహారాజ్ ధైర్యసాహసాలను చాటిన సినిమాటిక్ మాస్టర్ పీస్ 'ఛావా' హిందీలో భారీ విజయం సాధించిన తర్వాత రేపు తెలుగులో గ్రాండ్ రిలీజ్ కు సిద్ధంగా ఉంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో దినేష్ విజన్ మాడ్డాక్ ఫిల్మ్స్ నిర్మించిన 'ఛావా'లో ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రను ట్యాలెంటెడ్ హీరో విక్కీ కౌశల్ అద్భుతంగా పోషించారు. ఈ చిత్రం ఇప్పటికే భారీ అంచనాలు నెలకొల్పింది. తెలుగు ట్రైలర్ దాదాపు 5 మిలియన్ల వ్యూస్ సాధించి రిలీజ్ కోసం మరింత ఉత్సాహాన్ని పెంచింది. ఛావా తెలుగు వెర్షన్ 550o స్క్రీన్లలో గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దీని వసూళ్లు రూ. 700 కోట్లకు చేరువలో ఉన్నాయి, ఈ సంవత్సరంలో అత్యధిక వసూళ్లు చేసిన చిత్రాలలో స్థానాన్ని పదిలం చేసుకుంది. వీడియో మెసేజ్ లో విక్కీ కౌశల్ మాట్లాడుతూ..మా సినిమా ఛావా పట్ల మీ అద్భుతమైన సపోర్ట్, ప్రేమకు ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మొదటి వారం నుండి ఈ చిత్రాన్ని తెలుగులోకి డబ్ చేయడానికి మాకు చాలా డిమాండ్ రావడం ప్రారంభమైంది. మార్చి 7న మా ఛావా చిత్రాన్ని తెలుగులో మీ ముందుకు తీసుకురావడానికి మేము గర్విస్తున్నాము. ఛావా మీ హృదయాలను తాకుతుందని, గొప్ప మరాఠా యోధులలో ఒకరైన ఛత్రపతి శంభాజీ మహారాజ్ కీర్తి, అజేయమైన శౌర్యం, త్యాగాన్ని చూసే అవకాశం మీకు లభిస్తుందని నేను ఆశిస్తున్నాను. మీరందరూ బిగ్ స్క్రీన్ పై ఎక్స్ పీరియన్స్ చేయాలని కోరుకుంటున్నాను'అన్నారు.

# 'రాబిన్‌హుడ్' నుంచి కేతిక శర్మ స్పెషల్ సాంగ్



హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం వహించారు. శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో రెండు పాటలు ఇప్పటికే చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈరోజు, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థర్డ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. "ది హాటెస్ట్ సర్ప్రైజ్ ఆఫ్ ది ఇయర్" గా సిజ్లింగ్ దివా కేతికా శర్మ నటించిన స్పెషల్ సాంగ్ మార్చి 10న విడుదల కానుంది. ఈ ట్రాక్ లో కేతికా శర్మ అల్ట్రా గ్లామరస్ గా కనిపించనుంది. ఇది ప్రేక్షకులను, సంగీత ప్రియులను సర్ ప్రైజ్ చేయబోతోంది. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో కేతిక శర్మ గ్లామరస్ లుక్ ఆకట్టుకుంది. బోల్డ్, స్టన్నింగ్ పెర్ఫామెన్స్ లతో ఆకట్టుకునే కేతిక శర్మ ఈ సాంగ్ లో అదరగొట్టబోతోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ బ్యూటీఫుల్ సినిమాటోగ్రఫీని అందించారు.

# జాన్వీ కపూర్ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ పోస్టర్



అందాల తార జాన్వీ కపూర్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి ఆర్.సి. 16లో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఉప్పెన మూవీతో బాక్సాఫీస్ షేక్ చేసిన బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. నేడు (మార్చి 6) జాన్వీ కపూర్ పుట్టినరోజు సందర్భంగా ఆర్.సి. 16 టీం స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. జాన్వీ కపూర్‌కు శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ సెట్ నుండి ఆమె స్టిల్‌ను రిలీజ్ చేశారు. అయితే ఇది బిహైండ్ ది సీన్‌కు సంబంధించిన స్టిల్. ఇది అఫీషియల్ లుక్ కాదు అని టీం క్లారిటీ ఇచ్చింది. మొదటి షెడ్యూల్ సమయంలో మైసూర్‌లో క్లిక్ చేసిన సాధారణ ఫోటో అని స్పష్టం చేశారు. జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్ వచ్చినప్పుడు అందరూ మెస్మరైజ్ అవుతారని టీం అంచనాలు పెంచేసింది. నవంబర్ 2024లో మైసూర్‌లో జరిగిన మొదటి షెడ్యూల్‌లో జాన్వీ కపూర్ పాల్గొన్నారు. హైదరాబాద్‌లో గురువారం ప్రారంభమైన కొత్త షెడ్యూల్‌లోనూ జాన్వీ కపూర్ పాల్గొనబోతోన్నారు. ఈ షెడ్యూల్ 12 రోజుల పాటు కొనసాగుతుంది. హీరో, హీరోయిన్, ఇతర ఆర్టిస్టులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో 'కరుణాడ చక్రవర్తి' శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తుండగా, ప్రముఖ కెమెరామెన్ రత్నవేలు విజువల్స్ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఆర్.సి.16ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

# యు.వి. క్రియేషన్స్‌లో శర్వా

చార్మింగ్ స్టార్ శర్వా తన 36వ మూవీ ఛ%బాష్ట్రుతీఝు%36 లో స్కిల్డ్ మోటార్ సైకిల్ రేసర్ గా కనిపించబోతున్నారు. అభిలాష్ కంకర దర్శకత్వం లో ప్రతిష్టాత్మక యు.వి. క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సినిమా షూటింగ్ ఫైనల్ స్టేజ్ కి చేరుకుంది. త్వరలోనే టైటిల్ ను లాంచ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. శర్వాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ సినిమాలో అతని లుక్ ను రివిల్ చేస్తూ ఒక పోస్టర్ ను విడుదల చేశారు. టోర్న్ జీన్స్, స్టైలిష్ స్పోర్ట్స్ జాకెట్, షేడ్స్ ధరించి యమహా ఆర్.ఎక్స్-100 బైక్ పై కూర్చున్న శర్వా లుక్ అదిరిపోయింది. శర్వా కూల్ అండ్ ఎనర్జిటిక్ వైబ్ తో కనిపించిన ఈ లుక్ ఛరిస్మా టిక్‌గా వుంది. వైవిధ్యమైన పాత్రలతో ఆకట్టుకునే శర్వా, ఈ చిత్రంలో మరో సవాలుతో కూడిన పాత్రను పోషిస్తున్నారు. ఈసారి, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆడ్రినలిన్ రష్‌ని ఇచ్చే స్టంట్స్‌తో అదరగొట్టబోతున్నారు. ఈ చిత్రంలో మాళవిక నాయర్ కథానాయికగా నటించగా, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రలు పోషించారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.